


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com


కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 30 జూలై 2025 17 పేజీలు


# రవాణా శాఖలో సేవల చార్జీల పెంపు

- లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్ రేట్లలో మార్పులు
- ఫిట్నెస్, పర్మిట్ సర్టిఫికెట్లకు కొత్త ధరలు
- వాహన యజమానులపై అదనపు భారం..



**సూర్య ఉమ్మడి కరీంనగర్ ప్రతినిధి**

తెలంగాణ రవాణా శాఖలో సేవలకు సంబంధించి విధించే ఛార్జీలను రాష్ట్ర ప్రభుత్వం గణనీయంగా పెంచింది. ఈ నిర్ణయంతో వాహన యజమానులపై మరింత ఆర్థిక భారం పడనుంది. కొత్తగా అమలులోకి వచ్చిన సర్వీస్ ఛార్జీలు, ఫీజుల పెంపుతో వినియోగదారుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. 2లో

## మానవాళి మనుగడకు వృక్షాలే ఆధారం

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- గోశాలలో మొక్కలు నాటిన ప్రభుత్వ విప్, కలెక్టర్

**సూర్య, వేములవాడ**

వాతావరణ సమతుల్యత, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని, వాటిని సంరక్షించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. వన మహోత్సవాన్ని వేములవాడ శ్రీ రాజ రాజేశ్వరస్వామి ఆలయానికి సంబంధించిన తిప్పాపూర్ గోశాలలో మంగళవారం నిర్వహించగా, ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు ఈ సందర్భంగా గోశాల ఆవరణలో కదంబ, ఇతర మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడారు. రాను రాను అడవుల విస్తీర్ణం తగ్గుతుండడంతో వాతావరణ కాలుష్యం పెరుగుతుందని, ఆక్సిజన్, పర్యావరణ ఇబ్బందులు తలెత్తుతున్నాయని వివరించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ (మిగతా 2లో)



## గురుకులాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

- విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం
- గ్రీన్ మ్యాట్లు వాడకపోవడంపై అగ్రహం

**సూర్య గంగాధర**

గంగాధరలోని మహాత్మ జ్యోతిబాపూలే బిసి సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను, మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం (మిగతా 2లో)



## అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 8లో
- స్థానిక సంస్థల ఎన్నికల కోసం పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం

**సూర్య రాజన్న సిరిసిల్ల**



# రవాణా శాఖలో సేవల ఛార్జీల పెంపు

**సూర్య ఉమ్మడి కరీంనగర్ ప్రతినిధి**

ప్రభుత్వం జారీ చేసిన తాజా ఉత్తర్వుల ప్రకారం డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్, ఫిట్నెస్ సర్టిఫికెట్, పర్మిట్ లాంటి సేవలకు భారీగా ఛార్జీలు పెంచారు. గమనించదగ్గ విషయం ఏమిటంటే, 2017లో చివరిసారిగా సర్వీస్ ఛార్జీలను సవరిస్తే, ఇప్పుడు ఆరేళ్ల తర్వాత మళ్లీ రేట్ల పెంపు జరగడం ఇదే మొదటిసారి కావడం విశేషం.

**ముఖ్యమైన కొత్త ఛార్జీలు ఇలా ఉన్నాయి:**

లైసెన్స్ సర్వీస్ ఛార్జీ: రూ.200
మోటార్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ ఛార్జీ: రూ.300
నాన్-ట్రాన్స్‌పోర్ట్ లైసెన్సులకు: రూ.400
టూ వీలర్ రిజిస్ట్రేషన్: కొనుగోలు ధరపై 0.5% అదనపు ఛార్జీ
నాన్-ట్రాన్స్‌పోర్ట్ వాహనాలపై: 0.1% అదనపు ఛార్జీ
ఆటో రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.250
ఇతర వాహనాల రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.500
ఫిట్నెస్ సర్టిఫికెట్ ఫీజు: త్రీ వీలర్లకు రూ.200, ఇతర వాహనాలకు రూ.300
పర్మిట్ సర్టిఫికెట్ ఛార్జీలు: త్రీ వీలర్లకు రూ.200, మిగతా వాహనాలకు రూ.300

ఈ రేట్ల పెంపుతో ఇప్పటికే ఇంధన ధరలు, ఇన్సూరెన్స్ ఖర్చులు, టోల్ ఫీజులు వంటి ఖర్చులతో భారపడుతున్న వాహన యజమానులకు ఇది మరింత భారం కలిగించనుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా చిన్న వ్యాపారులు, ఆటో డ్రైవర్లు, కూరగాయల వ్యాపారులు వంటి వారిపై దీని ప్రభావం తీవ్రంగా ఉండనుంది. ఈ ఛార్జీల పెంపును తక్షణమే సమీక్షించాలని, సామాన్యులపై భారం తగ్గించే దిశగా చర్యలు తీసుకోవాలని ప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# మానవాళి మనుగడకు వృక్షాలే ఆధారం

(మొదటి పేజీ తరువాయి)

తమ బాధ్యతగా తమ తమ ప్రాంతాల్లోని ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. గ్రామాల్లో.. పట్టణాల్లోని ఖాళీ స్థలాల్లో పండ్ల, పూల మొక్కలు నాటాలని కోరారు. మొక్కలు నాటేటప్పుడు స్తంభాల కింద, గోడల వద్ద పెట్టవద్దని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం.. సీఎం రేవంత్ రెడ్డి వేములవాడ రాజన్న ఆలయం, నియోజకవర్గం, పట్టణ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని, భారీగా నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. వేములవాడ ఆలయం, పట్టణ అభివృద్ధి పై సీఎం ప్రత్యేక దృష్టి పెడుతున్నారని పేర్కొన్నారు. అలాగే తిప్పాపూర్ గోశాల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తున్నారని వివరించారు. రాష్ట్రంలో నాలుగు అధునాతన పద్ధతిలో విశాలమైన గోశాలల నిర్మాణానికి సీఎం అధ్యక్షతన కేబినెట్ ఆమోదించిందని గుర్తు చేశారు. వేములవాడ ఆలయానికి సంబంధించి కూడా ఆధునాతన వసతులతో గోశాల పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని దీనికి సంబంధించి స్థలం కూడా గుర్తించామని వెల్లడించారు. వన మహోత్సవంలో భాగంగా అటవీ శాఖ, ఇతర శాఖల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. పౌరులందరూ



పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడంతో ప్రస్తుతంతో పాటు భవిష్యత్ తరాలకు ఎంతో మేలు చేకూరుతుందని పేర్కొన్నారు. కదంబ మొక్కలకు మొక్కలు దేవత మూర్తులకు ఎంతో ప్రీతిపాత్రమైనవని వివరించారు.

**- ఐ.ఎస్.ఓ సర్టిఫికేషన్ కోసం కృషి: కలెక్టర్**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన తిప్పాపూర్ గోశాలకు ఐఎస్ఓ సర్టిఫికెట్ వచ్చేలా కృషి చేస్తున్నామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెల్లడించారు. తిప్పాపూర్ గోశాల ఆవరణలో సివిల్ వర్క్స్ కొనసాగుతున్నాయని వాటిని విప్ తో కలిసి పరిశీలించామని తెలిపారు. కోడెలకు పచ్చి గడ్డి సరఫరాలో ఇబ్బంది కలగకుండా ప్రత్యేక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మర్రిపల్లిలో 40 ఎకరాలు, నాంపల్లిలో 20 ఎకరాల ప్రభుత్వ భూమిలో పచ్చి గడ్డి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పెంచేందుకు ఇప్పటికే చర్యలు చేపట్టామని వివరించారు. మూడు నెలల్లో పచ్చి గడ్డి అందుబాటులోకి రానుందని వెల్లడించారు. కోడెలకు అవసరమైన పచ్చిగడ్డి ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని కాంట్రాక్టర్లపై ఆధారపడే ఇబ్బంది ఉండదని ఈ విషయంలో స్వయం సమృద్ధి సాధించామని స్పష్టం చేశారు. ఆ మేరకు డబ్బులు ఆదా అవుతాయని వెల్లడించారు. గోశాలలో ఒక్కో సమస్య ప్రణాళిక ప్రకారం పరిష్కరిస్తున్నామని తెలిపారు. మొరాదాబాద్ లోని గోశాలకు ఐఎస్ఓ సర్టిఫికెట్ వచ్చిందని గుర్తు చేశారు. తిప్పాపూర్ గోశాల కూడా ఐఎస్ఓ సర్టిఫికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నామని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వనమహోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఇంచార్జి ఈవో రాధాబాయి మున్సిపల్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి కేసుల నిందుతులపై పటిష్ట నిఘా

## - జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే -ఆరు నెలల వ్యవధిలో 37 కేసులలో 95 మంది అరెస్ట్,

## -3500 గ్రాముల గంజాయి,12 గంజాయి చెట్లు స్వాధీనం

## -కేసుల ఛేదనలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన సిబ్బందికి ప్రసంశా పత్రాలు

**సూర్య రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో గంజాయి అక్రమ రవాణా, వినియోగం కేసులల్లో నిందుతులుగా ఉన్నవారిపై నిఘా కఠినతరం చేయాలని జిల్లా ఎస్పీ పోలీసు సిబ్బందికి సూచించారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గంజాయి కేసుల చేదనలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన పోలీస్ సిబ్బందికి ఎస్పి మహేష్ బి.గితే ప్రోత్సాహకాలు, ప్రసంశ పత్రాలు అందించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో గంజాయి నిర్మూలనకు పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుందని, గంజాయి నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని అన్నారు.గంజాయి కొన్నా, సేవించినా, రవాణా చేసినా,విక్రయించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రాజన్న



సిరిసిల్ల జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి జిల్లాలో స్పెషల్ డ్రైవ్ లు,నార్కోటిక్ జగిలాలతో తనిఖీలు చేపడుతూ అక్రమ గంజాయి రవాణాపై ఉక్కు పాదం మోపాలని ఆదేశించారు.గంజాయి కేసులల్లో నిందుతులుగా ఉన్న వారిపై జిల్లా పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి ఉత్తమ ఫలితాలు రాబడుతున్నారని ప్రశంసించారు.గడిచిన ఆరు నెలల్లో జిల్లాలో 37 కేసులలో 95 మందిని అరెస్ట్ చేసి 3.5 కిలోల గంజాయి,12 గంజాయి చెట్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.గంజాయికి సంబంధించిన సమాచారం సంబంధిత పోలీస్ వారికి అందించి గంజాయి రహిత జిల్లాగా మర్చడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా ఎస్పీ కోరారు.



# గురుకులాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

(మొదటి పేజీ తరువాయి)

ఆకస్మికంగా సందర్శించారు. బీసీ బాలుర వసతి గృహంలో తరగతి గదులను, స్టోర్ రూమును, మంటగదిని పరిశీలించారు. విద్యార్థులు కూర్చుందేందుకు సరఫరా చేసిన గ్రీన్ మ్యాట్లను ఉపయోగించకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా యంత్రాంగం నుండి సరఫరా ఆయన ప్రతి వస్తువును విద్యార్థుల కోసం వినియోగించాలని, లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారువిశ్రాంతి తీసుకుంటున్న పలువురు విద్యార్థులతో మాట్లాడారు. జ్వరం, విరేచనాలు వంటి అనారోగ్యం వస్తే అప్రమత్తంగా ఉండాలని హాస్టల్స్ సిబ్బందికి సూచించారు. నిర్దిష్ట సమయం ప్రకారం వైద్యాధికారితో ప్రతి విద్యార్థికి వైద్య పరీక్షలు చేయించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మెడికల్ రిజిస్టర్ను తనిఖీ చేసి విద్యార్థులకు ఇచ్చిన మందులను పరిశీలించారు. విద్యార్థులకు ఓఆర్ఎస్ ద్రావణం అందజేయాలని అన్నారు. మైనారిటీ గురుకుల పాఠశాలను సందర్శించిన కలెక్టర్ ఇక్కడ వంటగది సరుకుల గదిని తనిఖీ చేశారు. రిజిస్టర్లు పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన కామన్ డైట్ మెనూ ఖచ్చితంగా అమలు చేయాలని నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు ఇవ్వాలని ఆదేశించారు. తరగతి గదులు పరిశీలించిన కలెక్టర్ ఆరవ తరగతి విద్యార్థులను ఇంగ్లీష్ కు సంబంధించిన ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. కలెక్టర్ వెంట బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్ ఉన్నారు.

# ఘనంగా నాగుల పంచమి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



నాగుల పంచమి సందర్భంగా హుజురాబాద్ మున్సిపల్ పరిది, లోని కొత్తపల్లి నాగేంద్ర స్వామి దేవాలయంలో భక్తులు మంగళ వారం ఘనంగా నాగుల పంచమి వేడుకను నిర్వహిం చారు. నాగుల పంచమిని పురస్కరించుకొని దేవాలయంలో భక్తుల దర్శనార్థం ప్రత్యేక ఏర్పాట్లు దేవాలయ కమిటి నిర్వహించింది. భారీ సంఖ్యలో భక్తులు దేవాలయానికి వచ్చి పుట్టలో పాలు పోసి శంకరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**- ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే దంపతులు...**



నాగుల పంచమి సందర్భంగా కొత్తపల్లి నాగేంద్ర స్వామి దేవాలయంలో హుజురాబాద్ శాసన సభ్యులు వాటి కౌశిక్ రెడ్డి ఆయన సతీమణి శాలిని రెడ్డిలు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్టలో పాలు పోసి, శంకరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**- ప్రణవ్ బాబు ప్రత్యేక పూజలు....**

నాగుల పంచమి సందర్భంగా కొత్తపల్లి దేవాలయంలో హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ వొడితల ప్రణవ్ బాబు దేవాలయాన్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలను చల్లంగా చూడాలని శివుడని వేడుకున్నారు.

# ముగ్గురి వ్యక్తుల పై కేసు నమోదు

**సూర్య, వీణవంక**

వీణవంక మండల కేంద్రంలోని శ్రీ కనుక దుర్గా వైన్స్ లో పని చేస్తున్న శంకరపట్నం మండలం మెట్ పల్లి గ్రామానికి చెందిన గుర్రం దేవరాజు, మానకొండూరు మండలం అన్నారం గ్రామానికి చెందిన పూదరి రతన్, అదే విధంగా లింగాపూర్ గ్రామానికి చెందిన పచిమట్ల శ్రీనివాస్ అనే వ్యక్తులు యజమానికి తెలియకుండా ఆరు లక్షల రూపాయలను అక్రమంగా వాడుకొని, నమ్మక ద్రోహము చేసినందున షాపు యజమాని మార్క సంపత్ ఫిర్యాదు మేరకు పై ముగ్గురి పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఆవుల తిరుపతి మంగళవారం తెలిపారు.

# రైతులకు ఉత్తమ సేవలు అందించాలి

### - కలెక్టర్ సందీప్ కుమార్ ఝా - 40 మంది ఇన్‌పుట్ డీలర్లకు సర్టిఫికెట్ల పంపిణీ

**సూర్య రాజన్న సిరిసిల్ల**

ఇన్‌పుట్ డీలర్ల డిప్లొమా కోర్సు పూర్తి చేసుకున్న అభ్యర్థులు రైతులకు ఉత్తమ సేవలు అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. ఇన్‌పుట్ డీలర్ల డిప్లొమా కోర్సు పూర్తి చేసుకున్న అభ్యర్థులకు మంగళవారం కలెక్టర్ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. డిప్లొమా ఇన్ అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ సర్వీస్ ఫర్ ఇన్‌పుట్ డీలర్స్ డీఏఈ ఎస్ఐ కోర్సు జిల్లాలోని 40 మంది అభ్యర్థులు పూర్తి చేసుకోగా, వారికి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సర్టిఫికెట్లు పంపిణీ చేసి, అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీఏఈ ఎస్ఐ కోర్సు లేదా ఇన్‌పుట్ డీలర్ల కోసం డిప్లొమా ఇన్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ సర్వీసెస్,





వ్యవసాయంలో ఇన్‌పుట్ డీలర్ల సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించడానికి ఉద్దేశించిన కోర్స్ అని వెల్లడించారు. ఒక సంవత్సర డిప్లొమా ప్రోగ్రామ్ లో భాగంగా ఎస్ఏఎంఈటీఐ నుంచి శాస్త్రవేత్తలు, అర్హత కలిగిన నిపుణుల ఆధ్వర్యంలో శిక్షణా అందించారు. కోర్సులో భాగంగా అభ్యర్థులకు నేల ఆరోగ్య నిర్వహణ,వ్యవసాయ ఉత్పాదకతలో నేల ఆరోగ్యం దాని ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడం, ఇంటిగ్రేటెడ్ తెగులు నిర్వహణ పద్ధతులను నేర్చుకోవడం, వ్యవసాయ పనిముట్లు, పరికరాలు, యంత్రాలపై పరిచయం, విస్తరణ విధానాలు-పద్ధతులు సమగ్ర అవగాహన కలుగుతుందని కలెక్టర్ అన్నారు. రైతులతో సమర్థవంతంగా సంభాషించడానికి నైపుణ్యాలను అభివృద్ధి చేయడం,విత్తన ఉత్పత్తి, నిర్వహణను అర్థం చేసుకోవడం, నీటిపారుదల పద్ధతులను నేర్చుకోవడంపై అభ్యర్థులకు శిక్షణ అందించారు. ఈ కోర్సు విజయవంతంగా పూర్తి చేసుకున్న అభ్యర్థులకు సర్టిఫికెట్లు అందజేసి, రైతులకు ఉత్తమ సేవలు అందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం తదితరులు పాల్గొన్నారు.

# ముస్తాబాద్ పట్టణంలో పారిశుధ్య పనులు చేపట్టాలి

### - ముస్తాబాద్‌ను మురికిగా మార్చేశారు - బిజెపి మండల అధ్యక్షులు సొల క్రాంతి కుమార్
### - ఈవోకి వినతిపత్రం అందజేత

**సూర్య,ముస్తాబాద్**



ముస్తాబాద్ మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో పారిశుద్ధం పరిశుభ్రతపై దృష్టి పెట్టాలని మంగళవారం రోజున గ్రామపంచాయతీ ఈవో రమేష్‌కు వినతి పత్రం అందజేశారు. భారతీయ జనతా పార్టీ ముస్తాబాద్ మండల శాఖ అధ్యక్షులు సొల్ల క్రాంతికుమార్ మాట్లాడుతూ పట్టణానికి సమారు అరకోటి రూపాయలు వెచ్చించి కానీ వృధాప్రా యంగా వదిలేశారు. మత్స్య శాఖ నుండి 10 లక్షలు చేపల మార్కెట్ నిధులు రాగా గ్రామపం చాయతీకి నిధుల నుండి 10 లక్షలు కూరగాయల మార్కెట్ వెచ్చించగా దానిని వృధాప్రాయంగా వదిలేశారు. గత15 సంవత్సారాల క్రితం అప్పటి అధికార కాంగ్రెస్ పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు, అది ఇప్పటి వరకు అధికారులు పట్టించుకోక అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారిపోయింది అన్నారు. మండలానికే అరుదుగా ఉన్న భక్తుల చేత నిత్యం పూజించబడే శివ కేశవుల ఆలయం వద్ద వాటర్ ట్యాంక్ నిరు పయోగం ఉండడం, నల్లాలు బిగించక పోవడం ఇబ్బందికరంగా భక్తులకు ఇబ్బంది కలుగుతుం దని అన్నారు. వెంకటేశ్వర స్వామి టెంపుల్ వద్ద ఉన్న రెండు వాటర్ ట్యాంకులు నాచుతొ పేరుక పోయింది అని అన్నారు. డబుల్ బెడ్ రూంల వద్ద దాటరాని పరిస్థితి ఉందని ప్రజలు వెళ్లడానికి దారి లేకుండా కుప్పలు కుప్పలుగా చెత్త పేరుక పోయింది. అని తెలిపారు. ముస్తాబాద్ ప్రధాన రహదారిపై రెండ నెలల క్రితం ఎస్సీ కాలనీ వద్ద గుంత తీసి అలానే వదిలేస్తారు అక్కడ దాని మీద చెట్లు మొలుస్తున్నాయి అన్నారు. ఎస్సీ కాలనిలో గల డంపింగ్ యార్డ్ నుంచి వచ్చే దుర్వాసన వల్ల వడ్డెర కాలని వాసులు,ఎస్సీ కాలనీ వాసులు ఉండలేకపోతున్నారని వాపోయరు. ఇట్టి సమస్యలు తొందరగా పరిష్కరించాలని మండల బిజెపి నాయకులు గ్రామపంచాయతీ ఈవో రమేష్‌కి తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ముస్తాబాద్ మండల శాఖ అధ్యక్షులు సొల్ల క్రాంతికుమార్,మండల ప్రధానకార్యదర్శి ఎదునూరి గోపికృష్ణ,జిల్లా అధికార ప్రతినిధి మల్లారపు సంతోష్ రెడ్డి,మెంగని మహేందర్,మీస శంకర్, చిట్టినేని శ్రీనివాస్ రావు,పద్మ, దీటి సత్యం, కాసోడి రమేష్,వరి వెంకటేష్,ఒరగంటి సత్యం, బుర్ర శ్రీనివాస్, పున్నం అనిల్,మద్దికుంట రమేష్,దారవేని రాజు తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్యం అందిస్తూ,ఆరోగ్య అవగాహన కల్పించాలి

### - కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
### - సుందరయ్య నగర్ అర్బన్ పీ.హెచ్.సీలో ఆకస్మిక తనిఖీ

**సూర్య రాజన్న సిరిసిల్ల**

ప్రభుత్వ దవాఖానల్లో వచ్చే రోగులకు ఆరోగ్య సంరక్షణ పై అవగాహన కల్పించాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. సిరిసిల్ల పట్టణంలోని సుందరయ్య నగర్ లో ఉన్న అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దవాఖానలో ఆయా వార్డులు, రికార్డులు, మందులను పరిశీలించారు. అనంతరం ఆసుపత్రికి వచ్చిన




ప్రజలతో కలెక్టర్ మాట్లాడారు. వైద్య సేవలు ఎలా అందుతున్నాయో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి ఆవరణలో గల సీ.సీ. కెమెరా ఊడిపోవడం గమనించి వాటిని సరి చేయాలని ఆదేశించారు. ఆస్పత్రి ఆవరణలో గడ్డి, పిచ్చి మొక్కలు తొలగించి శుభ్రం చేయించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. దవాఖానకు వచ్చే వారికి వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. జ్వరం, ఇతర అనారోగ్య సమస్యలు తలెత్తితే ప్రభుత్వ వైద్య సేవలు పొందాలని సూచించారు.

## బాధిత కుటుంబాలకు ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శ

**సూర్య వేములవాడ**



వేములవాడ పట్టణంలోని సుభాష్ నగర్ కు చెందిన బీఆర్ఎస్ నాయకులు ఎంఏ అంజత్ పాషా సోదరుడు ఎంఏ రహ్మత్ ఇటీవల మరణించగా, భగవంత రావు నగర్‌లో అకస్మాత్తుగా మరణించిన పబ్బ అఖిల కుటుంబాలను బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట ఎస్కే పర్వేజ్, ఉమర్, రఫీ, షాహేద్, బియాబాని, అసద్, పెద్ది రాజు, పరశురామ్, సాయి, విజయ్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## నర్మాల గురుకులంలో 31న స్పాట్ అడ్మిషన్లు

### - కళాశాల ప్రిన్సిపల్ ఎం. సృజన

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం నర్మాల సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో 2025-26 ఇంటర్ ఎంపీసీ, బైపీసీ కొరకు మిగిలిన సీట్లకు స్పాట్ అడ్మిషన్ కోసం ఈ నెల 31న దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎం.సృజన ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థినిలు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ (కుల, ఆదాయం, జనన ధ్రువీకరణ పత్రం ఎస్ఎస్సి మార్కుల జాబితా)తో కళాశాలకు హాజరుకావాలని, మార్కుల మెరిట్ ఆధారంగా అదే రోజు సాయంత్రం విద్యార్థినులను ఎంపిక చేస్తామని ఉదయం 9నుండి మధ్యాహ్నం 1గంట వరకు కళాశాలలో సంప్రదించాలని తెలిపారు.

## ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా ఆరోగ్య వైద్య శాఖ అధికారి డాక్టర్ రజిత

**సూర్య తంగలపల్లి**



తంగళ్ళపల్లి మండలం కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత. సందర్భంగా ఆరోగ్యం మహిళా క్లినిక్‌లోని రికార్డులను పరిశీలించి, మహిళలకు రొమ్ము క్యాన్సర్, నోటి క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్లపై అవగాహన కల్పించాలని వైద్యాధికారులకు సూచించారు. ఈ తనిఖీలో డాక్టర్ ఆఫీజా,డాక్టర్ దీప్తి, ఏఎన్ఎంలు, పీహెచ్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### - జిల్లా ఆస్పత్రుల సమన్వయ అధికారి డా. పెంచలయ్య

**సూర్య గంభీరావుపేట**



సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆసుపత్రికి వచ్చే రోగులకు అన్నివేళలా అందుబాటులో ఉండి వైద్యం చేయాలని జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ పెంచలయ్య సూచించారు. గంభీరావుపేట మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలో డెంగ్యూ జ్వరంతో చేరి వైద్య చికిత్సలు పొందుతున్న సింగారం గ్రామానికి చెందిన యువకుడి నీ పరామర్శించి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఓపీ, ల్యాబ్ పార్మసి అత్యవసర విభాగాలను పరిశీలించారు. వీరి వెంట డా.సింధు, డా.సుష్మ, నాగరాజు,రంజిత్, వైద్య సిబ్బంది ఉన్నారు.

## ప్రశంసా పత్రాలు అందజేత

**సూర్య తంగళ్ళపల్లి**



తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన నరేందర్, ప్రశాంత్ ఇద్దరు కానిస్టేబుల్స్ గంజాయి కేసుల చేదనలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు జిల్లా ఎస్పి మహేష్ బి గీతే చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు ప్రోత్సహకాలు అందుకున్నారు.



నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

జగిత్యాల

బుధవారం 30 జూలై 2025 4


# ఘనంగా నాగుల పంచమి వేడుకలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లాలో నాగపంచమి వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. శ్రావణ మాసంలో ఐదవ రోజు జరుపుకునే రోజు సనాతన సాంప్రదాయం ప్రకారం పాము కూడా పరమాత్మ స్వరూపమే అని నాగుల పంచమికి విశిష్టత ఉన్నది. అందులో భాగంగానే ఉదయ తపూర్వమే లేచి ఇంటిని అలంకరించి మహిళలు తలంటూ స్నానాలు ఆచరించి, ఇంట్లో పూజాది కార్యక్రమాలు పూర్తిచేసుకుని మహిళలంతా కలిసి పుట్టల వద్దకు చేరుకొని నాగ పంచమిన మహిళలు పుట్టల్లో పాలుపోసి మా కుటుంబాలను చల్లగా చూడాలని పామును దేవతగా కొలుస్తూ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని తాతమ్మ గుడి సమీపంలో, కాలేజీ, పోచమ్మ గుడి, గాజుల పోచమ్మ గుడి, మార్కండేయ దేవాలయం, ధర్మశాల ఆవరణలో, పుట్ట వద్ద మహిళలు పెద్ద ఎత్తున చేరుకొని పుట్టలో పాలు పోసి పుట్ట వద్ద పేలాలు, బెల్లం, పుట్నాలు సమర్పించి కొబ్బరికాయలు కొట్టి అత్యంత భక్తి శ్రద్దలతో పూజలు చేశారు. చిన్న పుట్ట కనిపించిన మహిళలు అక్కడికి చేరుకొని పసుపు,కుంకుమ, బుక, గులాలు చల్లి, అగర్బత్తిలు ముట్టించి పాలను పోసి ఎలాంటి సర్ప దోషం లేకుండా చల్లంగా చూడమని నాగుపాముకు పూజలు చేశారు.సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో జోడు పాముల విగ్రహానికి, రాయికల్ మండలం కొత్తపేట నాగాలయం, బుగ్గారం మండలం గోపులాపూర్ లో,పొలాస లలితామాత ఆలయం సమీపంలో, గొల్లపల్లి, పెగడపల్లి, కొడిమ్యాల, ధర్మపురి, కోరుట్ల, మెట్పల్లి, మల్యాల, సారంగాపూర్, బీర్పూర్ తదితర మండలాల్లో మహిళలు నాగుల పంచమి వేడుకలను భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు.నాగులపంచమి సందర్బంగా ఆలయాలకు భక్తులు పోటెత్తారు. భక్తులు ఆలయాల్లో గోత్రనామాధులతో అర్చన చేయించుకుని భక్తితో పూజలు చేశారు. కార్యక్రమాల్లో శ్రీ లలితామాత ఆలయ ఫౌండరి ట్రస్టి చైర్మన్ చెల్లం స్వరూప, ఉటూరి కళ్యాణి,పెద్ది అశ్విని,ఎన్నం మంజుల, రాజ్యలక్ష్మి, చెట్ల జానకి, క్యారంగుల అరుణ,జిలపెల్లి శారద, మాదేశీ శిరీష,పద్మారెడ్డి,పెండెం రజిత,జ్యోతి, వనిత, వెంకటవ్వ, చింత రోజా, రోహిత, మాధురి, సుధ, స్వప్న, గాండ్ల మధురిమా,మచ్చ కవిత,బోరగళ్ల లావణ్య, దాసరి స్వాతి, భాగ్య, దీప,శైలజ, జల,లతాగుప్తా, లావణ్య,నాగజ్యోతి,గోపిరాణి, సాత్విక, విజయ, అరుణారెడ్డి, సామళ్ళ కవిత, మనీషా, మాధవి, శోభా,వనజ,అర్చన తదితరులు పాలుపోసి భక్తితో మొక్కులు చెల్లించుకున్నారు.

# విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన విద్యను నేర్పించాలి

**- కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

**సూర్య బీర్పూర్**



పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యతా ప్రమాణలతో కూడిన విద్యను నేర్పించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం బీర్పూర్ మండలంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలను మొత్తం సందర్శించి విద్యార్థుల స్థితిగతులను, వారికి కల్పిస్తున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా విద్యా ప్రమాణాలు, మౌళిక సదుపాయాల తీరును కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. క్లాస్ రూమ్లో ఎంతమంది విద్యార్థులు ఉన్నారు అని కలెక్టర్ ఆరా తీశారు. అదే విధంగా ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తున్నారా లేదా అని కలెక్టర్ హాజరు పట్టికను పరిశీలించారు. పాఠశాలలోని ప్రతీ విద్యార్థిపై ప్రత్యేక దృష్టి సారించాలని, సర్కారు బడుల్లో క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని, భావి తరాలకు అవసరమైన విద్యా బోధన చేయడం జరుగుతున్నదని తెలిపారు. వెనుక బడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ద వహించి వంద శాతం ప్రగతి సాధించే విధంగా విద్యా బోధనకు కృషి చేయాలని అన్నారు. విద్యార్థులతో ముఖాముఖి సంభాషణ జరిపి వారికి పాఠాలు చదివించి వారి బోధన స్థితిగతులను పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు, తరగతుల నిర్వహణ, పారిశుద్ధ్య సౌకర్యాలు వంటి అంశాలను పరిశీలించారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా అనే విషయాన్ని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని, భోజన తయారీ విషయంలో నాణ్యతా ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పాఠశాల తరగతి గదులలో పరిసరాల పరిశుభ్రతను పాటించాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. వర్షాకాలం అయినందున దోమలు వృద్ధి చెందే అవకాశం ఉన్నందున పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలు తొలగించి, శానిటేషన్ చేయించాలని సూచించారు. ముఖ్యంగా పాఠశాల ఉపాధ్యాయులు సమయపాలన తప్పకుండా పాటించాలని చెప్పడం జరిగింది.కలెక్టర్ వెంట జిల్లా విద్యాధికారి రాము, డిపిఓ మదన్ మోహన్, హౌసింగ్ డిఈ భాస్కర్, ఎమ్మార్వో సుజాత, ఎంపిడిఓ తదితరులు పాల్గొన్నారు.

# భార్యా పిల్లలను వదిలేసి ట్రాన్స్ జెండర్‌తో సహజీవనం

**- ఇంట్లో ఉండగా పట్టుకున్న బాధితురాలి కుటుంబ సభ్యులు**

**- పోలీసులకు అప్పగింత**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ఇద్దరు పిల్లలు, భార్యతో కలిసి ఆనందంగా ఉండాల్సిన ఓ వ్యక్తి ట్రాన్స్‌జెండర్‌తో సహజీవనం సాగిస్తున్నాడు. భార్యా, పిల్లలను కాదని ట్రాన్స్ జెండర్‌తో ఉంటున్నాడు. ఇంట్లో సహజీవనం సాగిస్తున్న సదరు వ్యక్తిని పట్టుకుని బాధితులు పోలీసులకు అప్పగించారు. ఈ ఘటన జగిత్యాలలో మంగళవారం చోటు చేసుకుంది. జగిత్యాల పట్టణానికి చెందిన బింగి రాజశేఖర్‌కు సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామానికి చెందిన లాస్యతో 2014లో వివాహమైంది. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. ఇటీవలి కాలంలో రాజశేఖర్ హైదరాబాద్‌కు చెందిన దీపూ అనే ట్రాన్స్ జెండర్ దీపుతో సన్నిహిత సంబంధం ఏర్పరచుకుని భార్య లాస్యను వదిలి దీపుతో హైదరాబాదలో ఉంటూ సహజీవనం చేస్తున్నాడు. ఈ విషయం తెలిసిన భార్య లాస్య మానసికంగా తట్టుకోలేక ఈ మధ్యనే ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఆమెను కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించగా ప్రస్తుతం చికిత్స పొందుతోంది. లాస్య ఆసుపత్రిలో ఉన్నప్పటికీ రాజశేఖర్ హాస్పిటల్‌కు రాకపోవడంతో ఆందోళనకు గురైన అత్తమామలు అతడి కోసం వెతకడం ప్రారంభించారు. అయితే జగిత్యాలలో అతని ఇంట్లోనే ట్రాన్స్ జెండర్ దీపుతో కలిసి ఉన్న రాజశేఖర్‌ను లాస్య కుటుంబ సభ్యులు పట్టుకున్నారు. రూమ్‌కు తాళం వేసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని రాజశేఖర్, దీపులను స్టేషన్‌కు తరలించి విచారణ ప్రారంభించారు.



## భక్తులతో కిటకిటలాడిన నాగులమ్మ దేవాలయాలు

**సూర్య కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణంలోని అతి పురాతనమైన శ్రీ మహాదేవ స్వామి ఆలయం,ఐలాపూర్ రోడ్ లోని పెద్దమ్మ తల్లి ఆలయంలో నాగుల చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పుట్టలో పాలు పోసి నాగదేవతకు మొక్కి తీర్థప్రసాదలు స్వీకరించారు.అనంతరం కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు నాగులమ్మని దర్శించుకొని తన నియోజకవర్గం ప్రజలందరు చల్లగా, ఆయురారోగ్యాలతో ఉండాలని నాగులమ్మని వేడుకుని,తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.పెద్దమ్మతల్లి,గంగంపేట ఆలయాల అధ్యక్షులు తుపాకుల భాజన్న,పిట్టల నరేష్,ఆలయ కార్యవర్గ సభ్యులు, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయంలో ఉత్తర నక్షత్ర వేడుకలు

**- అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకాలు**

**- ఆలయంలో ప్రదక్షిణలు చేసిన భక్తులు**

**సూర్య మెట్‌పల్లి**



పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో మంగళవారం స్వామి జన్మనక్షత్రం ఉత్తర నక్షత్రం సందర్భంగా స్వామి వారి అలయంలో ఉదయం నుండి భక్తులు 18,51,108వ ప్రదక్షిణలు చేశారు. అనతరం అర్చకులు అశోక్ శర్మ,శుక్ల సాగర్ శర్మల అధ్వర్యంలో అయ్యప్ప స్వామి వారికి పంచామృత అభిషేకం, అష్టోత్తర పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు దొమ్మటి ప్రవీణ్, ఉపాధ్యక్షులు అంకతి భరత్ కుమార్,కోశాధికారి బందారి మారుతి, కార్యదర్శి చిలమంతుల శివ, చిట్యాల నరేష్, నరేందర్, గంగ శ్రీనివాస్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన ప్రోగ్రాం అధికారి అర్చన

**సూర్య - కథలాపూర్**

మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను మంగళవారం జిల్లా ప్రోగ్రాం అధికారి అర్చన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆమె ల్యాబ్, ఫార్మసీ,ఇన్ పేషెంట్ , స్టోర్ రూం లను పరిశీలించారు. ఆనంతరం ఐపి సేవల రిజిస్టర్ తనిఖీ చేసి ఆసుపత్రిలో అందుతున్న సేవలను రోగులను అడిగి తెలుసుకున్నారు. వర్ష కాలంలో చేపట్టే రోగ నివారణ చర్యలపై అప్రమత్తంగా వ్యవహరించాలని వైద్య సిబ్బందికి సూచించారు.ఈ సంధర్భంగా వైద్యురాలు సింధూజ,హెల్త్ సూపర్ వైజర్ శ్రీధర్,సిబ్బంది ఉన్నారు.

## సిపిఎస్ రద్దు చేసేంతవరకు ఉద్యమిస్తాము

**- పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ**

**సూర్య జగిత్యాల అర్బన్**



గత ఎన్నికల మేనిఫెస్టోలో ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ ను అమలు చేయాలని పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిన్ పెల్లి ఆనంద్ రావు యాల్ల అమర్నాథ్ రెడ్డి అన్నారు. స్థానిక ప్రభుత్వ న్యూ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బండం బాపురెడ్డి ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవానికి ముఖ్యఅతిథిలుగా హాజరై వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 1 వరకు సిపిఎస్ రద్దు చేయని పక్షంలో 10000 మంది ఉపాధ్యాయులతో హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద ధర్నా చేస్తాం అని వారన్నారు. బాపురెడ్డి క్రమశిక్షణ గల వ్యక్తి అని మూడు దశాబ్దాలపైగా ఉపాధ్యాయ వృత్తిలో పనిచేసి ఎంతో మంది విద్యార్థులను ఉత్తములుగా తయారు చేసిన ఘనత బాపురెడ్డిదే అని అన్నారు. అనంతరం బాపురెడ్డిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎనుగంటి వేణు గోపాల్, ఉపాధ్యాయులు ప్రభాకర్, పద్మారాణి, ఉస్మాన్, శ్రీలత, సుధారాణి, సరిత, యమున, తిరుపతి, రాజుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

### తేనెటీగల పెంపకం

# ఒక లాభదాయక వృత్తి మాత్రమే కాదు .. పర్యావరణ హితం కూడా..

**- సింగరేణి సీఎండీ నేనావత్ బలరాం నాయక్**

**- 100 మంది సింగరేణి ప్రాంత మహిళలకు తేనెటీగల పెంపకం కిట్లను పంపిణీ**

**- కార్యక్రమంలో అతిధులుగా పాల్గొన్న కొత్తగూడెం జిల్లా కలెక్టర్, సింగరేణి డైరెక్టర్ (పా), డైరెక్టర్లు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

తేనెటీగల పెంపకం ఒక లాభసాటి వృత్తి మాత్రమే కాక పర్యావరణకు మేలు చేసే ఒక మంచి కార్యక్రమమని, 100 మంది సింగరేణి ప్రాంత మహిళలకు ఈ వృత్తిలో ఉచిత శిక్షణ ఇచ్చి, కిట్లను కూడా పంపిణీ చేయడం సంతోషంగా ఉందని సింగరేణి సంస్థ చైర్మన్, ఎండీ నేనావత్ బలరాం నాయక్ పేర్కొన్నారు. కొత్తగూడెం హెడ్ ఆఫీస్‌లో మంగళవారం జరిగిన తేనెటీగల పెంపకం కిట్ల పంపిణీ సభా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సామాజిక బాధ్యత కార్యక్రమాల్లో భాగంగా సింగరేణి సంస్థ కోట్లాది రూపాయల వ్యయంతో అనేక నిర్మాణాలను సమీప గ్రామాల్లో చేపడుతుందని, అలాగే స్థానికుల ఉపాధి అవకాశాలు పెంచడం కోసం ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు ఎన్నో ఉచితంగా అందిస్తోందన్నారు. తేనెటీగల వంటి కీటకాలు మొక్కలపై తిరుగుతూ పరాగ సంపర్కానికి ప్రోది చేస్తాయని, తద్వారా వివిధ రకాల పంటలు బాగా పండుతాయన్నారు. కనుక ఇది పర్యావరణకు, పంటలకు మేలు చేసే వృత్తి అని పేర్కొన్నారు. పంటలకు సమీపంలో వీటి పెంపకం చేపడితే మరింత లాభదాయకంగా



ఉంటుందన్నారు. ఖర్చుకు వెనుకాడకుండా 100 మంది మహిళలకు ఉచితంగా శిక్షణ అందించాలని, కంపెనీ అందించిన తేనె తొట్టెల కిట్లతో పెద్ద ఎత్తున తేనె ఉత్పత్తి చేయాలని, మార్కెట్‌లో తేనెకు ఉన్న గిరాకీతో లాభాలు సాధించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన డైరెక్టర్ (పా) గౌతమ్ పోట్రు మాట్లాడుతూ సింగరేణి సంస్థ సమీప ప్రాంత అభివృద్ధికి, ప్రజల జీవనోపాధికి తీసుకుంటున్న చర్యలు అద్భుతమని, కంపెనీ అందించే సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అతిథిగా పాల్గొన్న కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ బి పాటిల్ మాట్లాడుతూ తేనెటీగలపై మహిళలకు ప్రత్యేక ఉపాధి అవకాశ శిక్షణ ఇచ్చిన సింగరేణికి అభినందనలు తెలిపారు. తేనెటీగలకు అనువైన తగు పంటలను కూడా చేపట్టాలని, మునగ, వేప, కూరగాయల వంటివి కూడా సాగు చేయడం మరింత మేలు కలిగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ పొందిన మహిళలకు తేనెటీగల పెంపకం బాక్సులను, రక్షణ శిరస్త్రాణాలను, చేతి తొడుగులను ఇంకా ఇతర పరికరాలను అతిధులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ఈఅండ్ఎం) డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) కొప్పుల వెంకటేశ్వర్లు, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజు, గుర్తింపు సంఘం (ఏఐటీయూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి.రమణమూర్తి, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్‌టియూసి) వైస్ ప్రెసిడెంట్ పితాంబర రావు, సిఎంఓఏఐ కార్పొరేట్ ప్రెసిడెంట్ సిహెచ్. వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.



# నక్కల ఓర్రె నిర్మాణం పనులు చేపట్టడం పట్ల రైతుల హర్షం

**- ఎమ్మెల్యే విజయ రమణారావు, మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపిన రైతులు**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



ఇటీవల కురిసిన వర్షాలకు నక్కల ఒర్రె కొట్టుకపోవడంతో పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు వెంటనే స్పందించి మరమ్మతు పనులు చేపట్టాలని ఆదేశించారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం మల్యాల గ్రామ పరిధిలోని మల్యాల నుండి పోచంపల్లికి వెళ్లే రహదారి మధ్యలో గల నక్కల ఒర్రే ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కొట్టుకుపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.ఒర్రే కొట్టుకుపోయిన విషయాన్ని పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు దృష్టికి రైతులు తీసుకువెళ్లగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే విజయ రమణారావు,మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గజనవేన సదయ్యలను త్వరితగతిన నక్కల ఒర్రె మరమ్మతు పనులు చేపట్టాలని ఆదేశించడంతో మంగళవారం సారయ్య గౌడ్ నక్కల ఒర్రెను పరిశీలించి జెసిబి సహాయంతో పనులు ప్రారంభించారు. రోడ్డుకి ఇరువైపులా చెట్లు తొలగించి నక్కల ఒర్రె వద్ద పైప్ లైన్ వేసి మొరం పోసి చదును చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు నక్కల ఓర్రె ఉధృతంగా ప్రవహించడంతో మల్యాల నుంచి పోచంపల్లికి వెళ్లే రహదారి ఒర్రె కొట్టుకపోవడంతో ఈ ప్రాంత రైతులు తీవ్రంగా ఇబ్బంది పడ్డామని, మా ఇబ్బందిని చూడలేక పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్ స్పందించి ఒర్రె వద్ద జెసిబి సహాయంతో చెట్లను తొలగించి పైప్ లైన్ ఏర్పాటు చేయడం పట్ల పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుకు మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాదాసి సతీష్, కొనుకటి శ్రీకాంత్, మల్యాల నాయకులు, గ్రామస్తులు సందీప్ సంజీవరెడ్డి, కాసర్ల సాగర్ రెడ్డి, రేండ్ల నరేష్, మూడెత్తుల రాజయ్య, వేల్పుల సంపత్, రాపర్తి రమేష్, మూడెత్తుల సదయ్య, రాపర్తి మల్లయ్య, శీలం ప్రభాకర్ రెడ్డి, పడాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీలో ఇంటర్మీడియట్ కోర్సులకు స్పాట్ అడ్మిషన్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జూలై 30, 31 తేదీలలో కేజీబీవీలో ఇంటర్మీడియట్ కోర్సులకు స్పాట్ అడ్మిషన్ ఇవ్వడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి మంగళవారం తెలిపారు.జిల్లాలో ఉన్న 8 కస్తుర్బా గాంధీ బాలిక విద్యాలయాల్లో ఇంటర్మీడియట్ వివిధ కోర్సులకు, అంతర్గాంలో 10 బై.పి.సీ, జూలపల్లిలో 15 బై.పి.సి, మంథని ముత్తారంలో 16 సీఈసీ, 19 ఎం.పి.హెచ్.డబ్ల్యు, ఓదెలలో 18 ఎం.పి.సి, 27 బై.పి.సి, పాలకుర్తిలో 19 ఎం. ఎల్.టి, 19 బై.పి.సి, రామగిరిలో 10 ఎం.పి.సి, కంప్యూటర్ సైన్స్ 25, శ్రీరాంపూర్‌లో 20 సి.ఈ.సి, 2 ఎం.పి.హెచ్.డబ్ల్యు, సుల్తానాబాద్‌లో 21 ఎం.పి.హెచ్.డబ్ల్యు సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు నేరుగా జూలై 30, 31న స్పాట్ అడ్మిషన్ పొందవచ్చని పేర్కొన్నారు.

## భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి వేడుకలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఆయా గ్రామాల్లో శ్రావణమాసం నాగుల పంచమి వేడుకలను మండల ప్రజలు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఉపవాస దీక్షలతో నాగదేవత ఆలయాలకు వెళ్లి పుట్టల వద్ద పాలు పోసి ప్రత్యేక పూజలు చేశారు. నాగదేవతకు నూతన వస్త్రాలు పూలు పండ్లు పాయసము కోడిగుడ్లను నైవేద్యంగా సమర్పించుకున్నారు. అర్చక పూజారులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. తమ పిల్లా పాపలను చల్లగా చూడాలని నాగదేవతను వేడుకున్నారు.

## కలెక్టర్ సందర్శన వేళలో మార్పు...

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

సమీకృత జిల్లా కలెక్టరేట్లో వివిధ సమస్యలపై ప్రజలు కలెక్టర్‌ను నేరుగా కలిసే సందర్శన వేళల్లో స్వల్ప మార్పు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మంగళవారం తెలిపారు. బుధవారం నుంచి శుక్రవారం వరకు కార్యాలయ పని దినాలలో సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు తాను అందుబాటులో ఉంటానని, వివిధ సమస్యలు, పనులు ఉన్న సందర్శకులు, ఫిర్యాదుదారులు, ప్రజలు ఆ సమయంలో నేరుగా తనను కలవోచ్చని కలెక్టర్ తెలిపారు. మిగిలిన రోజులలో అత్యవసర పరిస్థితుల్లో పనుల కోసం అదనపు కలెక్టర్, సంబంధిత జిల్లా అధికారులను సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలు పర్యవేక్షణలో భాగంగా క్షేత్రస్థాయి తనిఖీలు అధికంగా నిర్వహిస్తున్నందున ఈ స్వల్ప మార్పు తీసుకుని వచ్చినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

## పోలీస్ స్టేషన్‌కు ప్రింటర్ బహుకరణ

**సూర్య ఎలిగేడు**



ఎలిగేడు మండల కేంద్రంలో నూతనంగా పోలీస్ స్టేషన్ ఏర్పాటు కాగా మంగళవారం శ్రీ రాఘవేంద్ర ఫర్టిలైజర్స్ ప్రోప్రైటర్ కేశెట్టి రాఘవేంద్ర ప్రింటర్‌ను సబ్ ఇన్స్పెక్టర్ తనుగుల సత్యనారాయణకు అందజేశారు. పోలీస్ స్టేషన్ అవసరాల నిమిత్తం ప్రింటర్ అందజేయడం అభినందనీయమని ఎస్సై సత్యనారాయణ తెలిపారు.ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర ఫర్టిలైజర్ ప్రోప్రైటర్ కేశెట్టి రాఘవేంద్ర, ఆర్య వైశ్య మండల ప్రధాన కార్యదర్శి తాటిపల్లి సతీష్ బాబు, ఫర్టిలైజర్ సిబ్బంది వెంకట్ రెడ్డి, శ్రావణ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలోని పలు కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. ముస్త్యాల గ్రామంలోని మందల పాపిరెడ్డి, కాసర్ల నర్సయ్యలు ఇటీవల మరణించగ వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. చందనాపూర్ గ్రామంలో ఇటీవల కాలుకు శస్త్రచికిత్స జరిగి వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న రామగిరి మండల మాజీ కో-ఆప్షన్ మెంబర్ ఇబ్రహీంను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

## బస్సులో పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ను ప్రయాణికునికి అందజేసిన ఆర్టీసీ సిబ్బంది

**సూర్య మంథని**



భూపాలపల్లి నుండి గోదావరిఖనికి వెళ్లే ఆర్టీసీ బస్సులో సెల్ ఫోన్ ను పోగొట్టుకున్న వ్యక్తికి మంథని ఆర్టీసీ బస్టాండులో సిబ్బంది అందజేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుంచి గోదావరిఖని వెళ్తున్న టీఎస్ 25టి 4171 బస్సులో సిద్దిపేటకు చెందిన చిట్టి శ్రీకాంత్ సెల్ ఫోన్ మర్చిపోయి దిగిపోయాడు. అనంతరం ఆయన ఫోను బస్సులో మర్చిపోయిన విషయాన్ని మంథని ఆర్టీసీ బస్టాండ్ లో తెలియజేశాడు. వెంటనే స్పందించిన మంథని ఆర్టీసీ సిబ్బంది బస్టాండ్ కంట్రోలర్ కే.రవీందర్, సెక్యూరిటీ అధికారి బి. శ్రీనివాసరెడ్డిలు పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకుని ప్రయాణికునికి అందజేశారు. పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ను ప్రయాణికునికి అందజేసిన ఆర్టీసీ బస్టాండ్ సిబ్బందిని డిపో మేనేజర్ తోపాటు పలువురు అభినందించారు.

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

**- కాంగ్రెస్ పార్టీలో గ్రూపులు లేవు - ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి జైలుకెళ్లడం ఖాయం**

**- కాంగ్రెస్ ఇంచార్జి వి. ప్రణవ్ బాబు**

**సూర్య, హుజురాబాద్**



ప్రజా ప్రభుత్వం నడుపుతున్న రేవంత్ రెడ్డి పరిపాలనలో ప్రజలకు అన్ని రకాల సంక్షేమ పథకాలు అందాయని, వాటి ద్వారా స్థానిక సంస్థలకు జరిగే ఎన్నికల్లో అన్ని స్థానాల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, సైనికులు గడపగడపకు తిరిగి ప్రచారం నిర్వహిస్తారని, లబ్ధిదారులందరికి కలిసి మద్దతు ఇవ్వాలని కోరుతారని అన్నారు. అలా కాంగ్రెస్ కార్యకర్తల ప్రచార బలంతో హుజురాబాద్ నియోజకవర్గం లోని హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలు, కమలాపూర్, హుజురాబాద్, జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక మండలాల జడ్పిటిసిలు, ఎంపిటిసిలు ఎంపిపిలు 117 గ్రామాల సర్పంచులన్నిటిని కాంగ్రెస్ కార్యకర్తలే గెలుచుకుంటారని అన్నారు.

**- కాంగ్రెస్ పార్టీలో గ్రూపులు లేవు...**

హుజురాబాద్ నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి గ్రూపులు లేవని, అందరూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసే వారేనని ప్రణవ్ బాబు అన్నారు. పార్టీలో పాతవారు, కొత్తవారు అనే భేదం లేదని, అందరితో కలుపుకొని గెలిచే వారికి టిక్కెట్లు ఇస్తూ పార్టీని ముందుకు నడిపిస్తామని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో ప్రోటోకాల్ ప్రకారం అన్ని నడుస్తాయని అన్నారు. బల్మూరి వెంకట్ వర్గం అంటూ ఏది ఉండదని, అవన్ని కొంతమంది గిట్టని ఇతర పార్టీల వారు చేస్తున్న ప్రచారం అని అన్నారు. అందరూ కలిసికట్టుగా పనిచేసే కాంగ్రెస్ విజయానికి కృషి చేస్తామన్నారు. కేసీఆర్, కేటీఆర్ మెప్పు పొందడానికే కౌశిక్ రెడ్డి చిల్లర రాజకీయాలు చేస్తున్నాడని, అభివృద్ధిని గాలికి వదిలేసి చిల్లర రాజకీయాల మీద దృష్టి పెడుతున్నారని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుండి విద్య, వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, గడి చిన 18 నెలల్లో నియోజకవర్గంలోని ఐదు పాఠ శాలలకు కోటి 13 లక్షల నిధులు వెచ్చించామని, నీటి సమస్యకు కోటి రూపాయలు వెచ్చించామని అన్నారు. ఉప ఎన్నికల సమయంలో అడ్డగోలుగా ప్రొసీడింగులు ఇచ్చి తరువాత రెండేళ్లు విప్‌గా, ఎమ్మెల్సీగా ఉండి కౌశిక్ రెడ్డి ఏం చేయలేక ఇప్పుడు అది కావాలి... ఇది కావాలి అనడం విడ్డూరంగా ఉందని, నియోజకవర్గంలో కుల సంఘాలు, మహిళా భవనాలతో పాటు, ఆంజనేయస్వామి దేవాలయ ప్రహరీ, 20 లక్షలతో కమ్యూనిటీ హాలు ఏర్పాటుకు పనులు త్వరలో చేపడుతున్నామని అన్నారు. ఎంజెపి గురుకుల పాఠశాలలకు ఆయా మండలాలలో సొంత భవనాలు ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకుంటున్నామని అన్నారు. కళ్ళు ఉండి కూడా చూడలేని స్థితిలో బిఆర్ఎస్ నాయకులు ఉన్నారని, ఉచిత బస్సు ద్వారా కోటి 30 లక్షల టిక్కెట్లు మహిళలకు ఇవ్వగా 52 కోట్ల రూపాయలను ఆదా చేసుకున్నారని, రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ కూడా చేశామని, తొమ్మిది రోజులలో 9000 కోట్లు రైతు భరోసా ఇచ్చిన ఘనత కూడా కాంగ్రెస్ పార్టీది అని, రైతులకు బోనస్ పూర్తి స్థాయిలో అందజేశామని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ సూత్రదారులు బిఆర్ఎస్ పార్టీ నాయకులే అని, ఫస్ట్ లుక్‌కే ఉలిక్కిపడితే టీజర్‌కి కౌశిక్ రెడ్డి పరిస్థితి ఏంటో అని అన్నారు. ముఖ్యమంత్రి ప్రైవేట్ హ్యాకర్లతో ఫోన్లు హ్యాకింగ్ చేయించామనడం సిగ్గుచేటని ప్రణవ్ మండిపడ్డారు. నిరాధార ఆరోపణలు చేసి అల్ప సంతోషం పొందే కౌశిక్ రెడ్డికి, ముఖ్యమంత్రి పై ఇలాంటి చిల్లర మాటలు మాట్లాడితే బహిరంగంగానే గుణపాఠం చెప్తామని, కౌశిక్ రెడ్డి తన పెద్ద బాస్, చిన్న బాస్‌ల మెప్పు పొందడానికి ఇదంతా చేస్తున్నాడని,ముఖ్యమంత్రిని తిట్టేస్థాయి కాదని, వెంట్రుకతో సమానమని, బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే రేవంత్ రెడ్డిని ఏం చేయలేకపోయారని, రేవంత్ రెడ్డి దమ్మేంటో మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనే చూపించారని,అంతగా తెలుసుకోవాలి అనుకుంటే కేసిఆర్, కేటీఆర్ అడిగితే చెప్తారని అన్నారు. కౌశిక్ రెడ్డి రీల్స్‌లో మాత్రమే ఉంటారని రియాల్టీలోకి ఉండరని అన్నారు.

**- కౌశిక్ రెడ్డి జైలుకెళ్లడం ఖాయం...**

కేసిఆర్, కేటీఆర్, హరీష్ రావుల మెప్పు పొందడానికి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చేస్తున్న చిలిపి చిల్లర ప్రయత్నాలతో ఆయన జైలుకెళ్లడం ఖాయమని ప్రణవ్ బాబు అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధి కోసం మాట్లాడాల్సిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తన స్థాయిని మరిచి ప్రతిరోజు ఏదో ఒక ఆధారం లేని పిచ్చిపిచ్చి ఆరోపణలు చేస్తూ కాలం గడుపుతున్నారని అన్నారు. ఆయన నోటి దురుసు వాళ్ళనే ఆయనపై కేసులు అవుతున్నాయని, ఇలా ఎప్పుడూ నోరు జారి కేసులై, జైలు కెళ్తాడని అన్నారు. ప్రజల కోసం పనిచేసే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మంచి పేరు తెచ్చుకోవాలి తప్ప పేపర్ టైగర్ కావలసిన అవసరం లేదని, ప్రజలు ఎందుకు ఎన్నుకున్నామో అని బాధపడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా తప్పు తెలుసుకొని కౌశిక్ రెడ్డి హుందాగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మూత పడిన పాఠశాల పున: ప్రారంభం

**సూర్య - కథలాపూర్**



మూత పడిన పాఠశాలను పున: ప్రారంభించినట్లు మంగళ వారం మండల విద్యాధికారి లోకిని శ్రీనివాస్ తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని చింతకుంట ఒడ్డేర కాలనీలో పాఠశాలను నడిపించడానికి అనుకూలంగా లేకపోవడంతో కొన్ని సంవత్సరాలుగా మూతపడింది. అక్కడి కాలనీ వాసులతో సమావేశం ఏర్పాటు చేసి ప్రస్తుత ఎంపిపిఎస్ చింతకుంట పాఠశాలలో ఒక గదిని ఒడ్డేర కాలని పాఠాశాలకు అనుమతి ఇచ్చినట్లు తెలిపారు. పాఠశాలలో ఆరుగురు విద్యార్థులను చేర్పించారు. ఈ సందర్భంగా విద్యాధికారిని కాలని వాసులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సుధాకర్, రవి, ఉపాద్యాయులు ఉన్నారు.

## కాంగ్రెస్ సమావేశంకు హాజరైన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య, వేములవాడ**



హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో మంగలవారం కాంగ్రెస్ సమావేశం నిర్వహించారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ నిర్వహించిన సమావేశంకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. వేములవాడ నియోజకవర్గ అభివృద్ధిపై పలు అంశాలను ప్రస్తావించారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

**- 20 మందికి జరిమానా**

**సూర్య, ఎల్లారెడ్డిపేట**

మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని ఎల్లారెడ్డిపేట ఎస్ఐ కె. రాహుల్ రెడ్డి తెలిపారు. మండలంలో మద్యం తాగి వాహనాలు నడిపిన 16 మంది ద్విచక్ర వాహనదారులు, ఒక ఆటో, ముగ్గురు కారు నడిపిన వ్యక్తులు మొత్తం 20మందిని మంగళవారం కోర్టులో హాజరుపరిచారు. వారికి సిరిసిల్ల మేజిస్ట్రేట్ జయశ్రీ జరిమానా విధించారని ఎస్ఐ తెలిపారు.

## ఘనంగా నాగుల పంచమి వేడుకలు

**సూర్య రుద్రంగి**



మండలంలో మహిళలు, చిన్నారులు మంగళవారం భక్తి శ్రద్ధలతో నాగుల పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాగుల పంచమిని పురస్కరించుకొని ఆలయాల ప్రాంగణంలో గల నాగ దేవత పుట్టలో పాలు పోసేందుకు మహిళలు, చిన్నారులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అనంతరం పుట్టలో పాలు పోసి నాగులమ్మకు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. మాజీ ఎంపీపీ గంగం స్వరూపరాణి, మాజీ సర్పంచ్ తర్రె ప్రభలత, ప్రజాప్రతినిధులు, మహిళలు, మండల కేంద్రంలోని గండి వేంకటేశ్వర స్వామి ఆలయంలో గల పుట్టలో పాలు పోసి నాగులమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. నాగుల పంచమి సందర్భంగా ఆలయాల్లో సందడి నెలకొంది.

## శ్రీ పాదుకాపీఠంలో శ్రావణ మాస శోభ

**సూర్య, వీణవంక**



మంగళవారం నాగ పంచమి సందర్భంగా శ్రీ పాదుకాపీఠం నందు మానసా దేవి సహిత నవ నాగ దేవతా మూర్తులకు విశేషంగా పాలాభిషేకం, పసుపు జలాభిషేకం నిర్వహించడం జరిగింది. తొమ్మిది రోజులు మానసాదేవి దీక్ష తీసుకున్న దీక్షాపరులతో సర్ప శాంతి హోమం, దీక్షా విరమణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.అదే విధంగా శ్రావణ మాసం అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రమైన ఉత్తరా నక్షత్రాన్ని పురస్కరించుకొని అయ్యప్ప స్వామి వారికి 108 కలశాలతో అష్టోత్తర శత కలశాభిషేకం, పడిపూజ అయ్యప్ప భక్తుల భజనల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశేషంగా మహిళా భక్తులు పాల్గొని మానసాదేవి అమ్మ వారికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమాలన్ని శ్రీ పాదుకాపీఠం వ్యవస్థాపకులు బ్రహ్మ శ్రీ ఫణీంధర్ రావు శర్మ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

## డప్పు రాధకు సఫల్ భారతీయ కళా రత్న అవార్డు


**సూర్య, తిమ్మాపూర్**



ప్రముఖ డప్పు కళాకారిణి డప్పు రాధకు హనుమకొండలో జరిగిన కార్యక్రమంలో సఫల్ భారతీయ కళా రత్న అవార్డు అందజేశారు. ఈ పురస్కారాన్ని వల్లంపల్లి నాగేశ్వరరావు చేతుల మీదుగా ఆమెకు ప్రదానం చేశారు. కళా రంగాల్లో అశేష సేవలందించినందుకు సఫల్ భారతీయ ఫౌండేషన్ ఫౌండర్లు పారుపల్లి శ్యాంసుందర్, శారదలకు ఆమె ధన్యవాదాలు తెలిపారు.కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెం గ్రామానికి చెందిన రాధ చిన్ననాటి నుంచే కళలపై ఆసక్తి చూపుతూ నాటకాలు, కోలాటాలు, భజనలతో ప్రజలను ప్రభావితం చేశారు. తెలంగాణ ఉద్యమంలో డప్పుతో భాగస్వామ్యమై ప్రజల్లో చైతన్యం కలిగించారు. అనేక మంది మహిళలకు కోలాటం, డప్పు శిక్షణ ఇచ్చి పలువురిని కళా రంగంలోకి తీసుకొచ్చారు. ఈ సేవలకు గుర్తింపుగా కళారత్న అవార్డు లభించింది.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలో ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వానికి, హుజురాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ దగ్గర దరఖాస్తు చేసుకోగా వారికి రాష్ట్ర ప్రభుత్వం నుండి మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో 20 గ్రామాలకు గాను 35 మంది లబ్దిదారులకు 12 లక్షల 19 వేలు ఐదు వందల రూపాయలు మంజూరి కావడంతో మంగళవారం ఇంచార్జి ప్రణవ్ చేతుల మీదుగా హుజురాబాద్‌లో చెక్కులు రూపంలో బాధితులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు సాహెబ్ హుస్సేన్, మాజీ సర్పంచులు గంగాడి తిరుపతి రెడ్డి, పుల్లూరి కుమార్, మ్యాక వీరయ్య, మాజీ మార్కెట్ డైరెక్టర్ నల్ల కొండల్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సోహెల్, నాయకులు పంజాల సతీష్, జైపాల్ రెడ్డి, ఏలే మధుసూదన్, జగన్ రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్‌లు కామిడి శ్రీపతి రెడ్డి, రషీద్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్‌ను తనిఖీ చేసిన అధికారి

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణ శివారులోని ఎస్సీ బాలుర హాస్టల్‌ను మంగళవారం ప్రత్యేక అధికారిని భాగ్యలక్ష్మి సందర్శించి పరిశీలించారు.సాధారణ తనిఖీల్లో భాగంగా ఆమె హాస్టల్లో సందర్శించి పిల్లలకు అందిస్తున్న భోజనం,ఇతర సౌకర్యాలను పరిశీలించి, పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె హాస్టల్ వార్డెన్ కొలిపాక సుమన్‌ను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు.

## 'ఖని'లో ఘనంగా సింగరేణి బిగ్ బాస్ బలరాం పుట్టినరోజు వేడుకలు

**సూర్య-గోదావరిఖని**



సింగరేణి కాలరీస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం పుట్టినరోజు సందర్భాన్ని పురస్కరించుకొని మంగళవారం ఇక్కడ 200 మొక్కలు నాటారు. అటవీ, పర్యావరణ సలహాదారులు ఎంసి.పార్గిన్, ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్, డీజిఎం ఫారెస్ట్రీ బానోత్ కర్ణ సమక్షంలో దాదాపు 200 మంది కార్మికులతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పలువురు కార్మికులకు పండ్ల మొక్కల పంపిణీ చేశారు.

# విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## - గురుకులాల అవస్థలపై స్పందించని ప్రభుత్వం - ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**సూర్య, హుజురాబాద్**



తెలంగాణ అభివృద్ధికి ఎంతో తోడ్పాటును ఇచ్చే విద్యా రంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని హుజురాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణ శివారులోని బోర్నపల్లి పరిధిలో ఉన్న ఎంజెపి సైదాపూర్ గురుకుల పాఠశాలను ఆయన సందర్శించి పరిశీలించారు. గురుకుల పాఠశాలలోని గదులను, వంటశాలను, భోజన శాలను ఆయన పరిశీలించి ఎలుకలు కొరికిన పిల్లలతో మాట్లాడారు. ప్రిన్సిపల్ రాణి, ఉపాధ్యాయులతో మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాలకు చెందిన నిరుపేద విద్యార్థులకు ఉన్నత విద్యను కార్పొరేట్ స్థాయిలో అందించాలనే లక్ష్యంతో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర రావు గురుకుల పాఠశాలను స్థాపించారని అన్నారు. ఒక్కొక్క విద్యార్థిపై లక్ష లాది రూపాయల వ్యయాన్ని ఖర్చు చేస్తూ తెలంగాణలో నిరుపేదలకు విద్యా రంగాన్ని అందరికి అందుబాటులోకి తెచ్చారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేసిఆర్ రూపొందించిన పథకాలను ఒక్కొక్కటిగా నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. ప్రస్తుతం తెలంగాణలో గురుకుల పాఠశాలలో ఏదో ఒకచోట అపస్రుతులు జరుగుతున్నాయని అన్నారు. ఫుడ్ పాయిజన్ జరిగి పిల్లలు ఆసుపత్రిలో పాలు అవుతున్నారని, వేధింపులు తాళలేక ఆత్మహత్యలు పాల్పడుతున్నారని, ఎలుకలు పిల్లలను కరుస్తున్నాయని అన్నారు. ఇలా ఎన్ని సంఘటనలు జరిగినా ప్రభుత్వం దృష్టికి ప్రతిపక్షాలు తీసుకొని వెళ్ళిన ప్రభుత్వ మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు ఉందని అన్నారు. ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్కువ శాఖలు తన వద్దే ఉంచుకున్నాడని, విద్యాశాఖ కూడా ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేకపోవడం వల్ల ఆ శాఖ నిర్లక్ష్యానికి గురవుతుందని అన్నారు. సమస్యలు వచ్చినప్పుడు స్పందించడం ముఖ్యమంత్రి చేయడం లేదని అన్నారు. విద్యా శాఖ తన ఆధీనంలో ఉన్నప్పటికి కూడా సమస్యలను పరిష్కరించడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించడం లేదని అన్నారు. విద్యార్థులు ఫుడ్ పాయిజన్ తో ఆసుపత్రుల పాలైన వారిలో చలనం లేదని, ఇంత దారుణమైన పరిస్థితి ఏ రాష్ట్రంలో లేదని అన్నారు. హుజురాబాద్ గురుకుల హాస్టల్ లో ఎలుకలు 11 మంది పిల్లలను కరిచినప్పటికి ఎలాంటి చర్యలు లేవని అన్నారు. విద్యారంగం బాగుపడాలంటే విద్యాశాఖకు ఒక మంత్రి ఉంటే బాగుంటుందని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిద్ర మేల్కొని పిల్లల భవిష్యత్తు దృష్ట్యా తగిన చర్యలు తీసుకోవాలని, బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. హుజురాబాద్ లోని మరో హాస్టల్లో ఒక విద్యార్థి మద్యం సేవించడం, సిగరెట్ తాగడం లాంటి సంఘటనలు జరిగిన విషయం దారుణం అని అన్నారు.

**- మీ పిల్లలనే ఎలుకలు కరిస్తే ఇలానే ఉంటారా?**

**ప్రిన్సిపల్పై ఎమ్మెల్యే ఆగ్రహం**

మీ పిల్లలని ఎలుకలు కరిస్తే ఇలాగే వ్యవహరిస్తారా? స్పందన ఇలాగే ఉంటుందా? అని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఎంజెపి ప్రిన్సిపాల్ రాణిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన హుజురాబాద్ పట్టణ శివారులోని ఎంజెపి బాలుర హాస్టల్లో 11 మంది పిల్లలను ఎలుకలు కరిచిన నేపథ్యం లో హాస్టల్లో సందర్శించి పిల్లలతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. అనంతరం ప్రిన్సిపల్ రాణి, ఉద్యోగులతో ఆయన మాట్లాడారు. హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకో కపోతే ఎలా అని అన్నారు. నేను వస్తున్నాను అని తెలిసి ఈ రోజే శుభ్రం చేసినట్లు ఈ పరిసరాలు ఉన్నాయని, మన ఇల్లు ఇలాగే ఉంచుకుంటామా అని అన్నారు. 11 మంది పిల్లలను ఎలుకలు కరిసాయి అంటే మీ నిర్లక్ష్యం ఇక్కడ బయట పడుతుందని అన్నారు. మన దగ్గర చదివే పిల్లలు మన పిల్లల లాంటి వారిని భావించడం మీకు రాదా అని అన్నారు. గురుకుల పాఠశాలను మీరు సరిగ్గా నడపడం లేదని దీన్నిబట్టే అర్థమవుతుందని, ఇప్పటికైనా పిల్లల భవిష్యత్తుతో ప్రాణాలతో ఆడుకోవద్దని అన్నారు. గురువులు దేవుళ్ళతో సమానం అని, పిల్లలను బాగా చూసుకోవాలని ఆయన సూచించారు. నిర్లక్ష్యానికి బాధ్యులైన వారిని వెంటనే సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మరొకసారి ఇలాంటి సంఘటన జరిగితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఇకముందు హాస్టల్ నిర్వహణ బాగున్నాయా లేవా అని ఆకస్మాత్తు పర్యటనలు చేసి వారితో కలిసి భోజనం చేస్తానని ఆయన అన్నారు. గురుకుల ఉన్నతాధికారులు హాస్టలను పర్యవేక్షణ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కొలిపాక శ్రీనివాస్,గండె శ్రీనివాస్, రాజేశ్వర రావు, సత్యనారాయణ రావు,రామ స్వామి, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



# బీజేపీ సామాజిక న్యాయానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తుంది

## - మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి


**సూర్య, కరీంనగర్**



బీజేపీ పార్టీ సామాజిక న్యాయానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తుందని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి బీజేపీపై తీవ్ర విమర్శలు చేసినారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి, సూడ్ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ, బీజేపీ పాలనలో ఉన్న గుజరాత్, మహారాష్ట్రల్లో ముస్లింలకు రిజర్వేషన్ కల్పిస్తుండగా, అదే విధంగా తెలంగాణలోని వెనుకబడిన ముస్లింలకు రిజర్వేషన్ ఇస్తే ఎందుకు వ్యతిరేకత అని ప్రశ్నించారు. రాజ్యాంగం ప్రకారం జనాభా ఆధారంగా బలహీన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించాల్సి ఉంటుందని తెలిపారు. 56 శాతం సామాజిక వెనుకబాటితనానికి గురైనవారి కోసం 42 శాతం రిజర్వేషన్ల బిల్లును రాష్ట్ర శాసనసభ, మండలిలో ఆమోదించి రాష్ట్రపతికి పంపించిందని తెలిపారు. అయితే మూడు నెలలు గడుసినప్పటికీ రాష్ట్రపతి నుంచి ఎలాంటి స్పందన లేకపోవడాన్ని ఆయన విమర్శించారు.రాజకీయ లబ్ధికోసం బీజేపీ అనవసరంగా మత ప్రస్తావన తీసుకురావడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. 42% రిజర్వేషన్లలో ముస్లింలు 10% ఉండటాన్ని బీజేపీ తప్పుదోవ పట్టించేలా మాట్లాడుతుందని ఆరోపించారు. 9వ షెడ్యూల్లో చేర్చాలన్న బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదని, బీజేపీ చొరవ చూపకపోవడంతో ఆర్డినెన్స్ మార్గం తప్పనిసరయిందన్నారు. బలహీన వర్గాలకు న్యాయం కల్పించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని చెప్పారు. "రిజర్వేషన్లపై రాజకీయం చేయకుండా, బలహీన వర్గాలకు న్యాయం జరిగేలా అందరూ కృషి చేయాలి" అని జీవన్ రెడ్డి అన్నారు.

# జాతీయ కరాటే పోటీలో అద్విత విద్యార్థి విశ్వక్ సేన్‌కు గ్రాండ్ ఛాంపియన్ పురస్కారం

**సూర్య, కరీంనగర్**



అద్విత ఇంటర్నేషనల్ స్కూల్‌కు చెందిన విద్యార్థి వై విశ్వక్ సేన్, (తొమ్మిదవ తరగతి) జాతీయ స్థాయి కరాటే పోటీలో అత్యుత్తమ విజయం సాధించినందుకు గర్వంగా ప్రకటించుకుంటోంది. తెలంగాణ రాష్ట్రం మెదక్‌లో జరిగిన ప్రతిష్టాత్మక జాతీయ కరాటే ఛాంపియన్‌షిప్‌లో వైట్ టు బ్లాక్ బెల్ట్ కేటగిరీ – కాటా విభాగంలో గ్రాండ్ ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను అతను గెలుచుకున్నాడు.దేశమంతటినించి వచ్చిన అత్యుత్తమ మార్షల్ ఆర్టిస్టుల మధ్య ఈ పోటీ జరగగా, విశ్వక్ విజయం అతని క్రమశిక్షణ, పట్టుదల, కరాటే పట్ల ఉన్న ఆసక్తికి నిదర్శనంగా నిలిచింది. ఖచ్చితత, బలం, శైలి చాటే అతని కాటా ప్రదర్శన న్యాయనిర్ణేతలు, ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది. విద్యలోనే కాదు, ఇతర సహపాఠ్య కార్యక్రమాలలోనూ విశ్వక్ తన నిబద్ధతను నిరూపిస్తూ వచ్చాడు. అతని విజయం కుటుంబానికి, పాఠశాలకే కాకుండా, మొత్తం కరీంనగర్ నగరానికి గర్వకారణమైంది. అద్విత ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ అనుదీప్ సోగాని, ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు విశ్వక్‌ను అభినందించడంతో పాటు, అతని కోచ్‌లు మరియు తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి విద్యార్థి సమగ్ర అభివృద్ధిని ప్రోత్సహించే ఈ పాఠశాల, విద్యారంగానికే కాకుండా ఇతర రంగాలలోనూ విద్యార్థుల విజయాలను ఆహ్వానిస్తూ ఉంటుంది.జాతీయ స్థాయిలో విశ్వక్ సాధించిన ఈ ఘనత, నిబద్ధత, మార్గనిర్దేశకత్వం, అనుకూల వాతావరణం విద్యార్థులను ఎటువంటి శిఖరాలు అధిరోహించగలవో తెలిపే ఉదాహరణగా నిలిచింది.

# ఘనంగా నాగుల పంచమి వేడుకలు

**సూర్య, కరీంనగర్**



నాగుల పంచమి పురస్కరించుకొని శ్రీ శివ నాగేంద్ర స్వామి ఆలయం (పుట్ట) శ్రీ యజ్ఞవరా స్వామి దేవాలయం దగ్గర బొమ్మకల్ రోడ్డు పెద్ద ఎత్తున అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొని పుట్టకు పాలు పోసి, పూలు పండ్లు సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు.ఇట్టి కార్యక్రమంలో నిర్వాహకులు తోట మోహన్, నాగేంద్ర స్వామి విగ్రహ దాత గౌరవ అధ్యక్షులు చింతల లావణ్య-కిషన్ పటేల్, గంజి స్వరాజ్ బాబు దంపతులు,నాగేంద్ర స్వామి దేవాలయ అధ్యక్షులు తోట స్వప్న,బీజేపీ నాయకులు తోట సాగర్, యజ్ఞవరాహాల స్వామి ఆటో యూనియన్ అధ్యక్ష కార్యవర్గ నిర్వాహకులు పాల్గొన్నారు.

# ఇసుక రీచ్‌ల కేటాయింపు

**సూర్య, కరీంనగర్**



వినియోగదారుల అవసరాల నిమిత్తం జిల్లాలోని 7 ఇసుక రీచ్‌ల నుంచి ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఇసుక రవాణాకు అనుమతులను మంజూరు చేసినట్లు కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ ఛాంబర్‌లో డిస్ట్రిక్ లెవెల్ సాండ్ కమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదారుల అవసరాల నిమిత్తం ఊటూరు-2, ఊటూరు-1, చల్లూర్, మల్లారెడ్డిపల్లి, కోర్కల్, కొండపాక పోతిరెడ్డిపల్లి రీచ్‌లను కేటాయించినట్లు పేర్కొన్నారు.చేగుర్తి ఇసుక రీచ్‌ను ప్రభుత్వ అవసరాలు, ఇందిరమ్మ నిర్మాణానికి అనుమతిస్తున్నట్లు తెలిపారు. జగిత్యాల జిల్లా మల్యాల, పెగడపల్లి మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ అవసరాలకు రామడుగు మండలం మోతెలోని ఇసుక రీచ్ నుండి 15000 మెట్రిక్ టన్నుల ఇసుక తీసుకునేందుకు అనుమతించారు.ఈ సమావేశంలో ఆర్డీవో మహేశ్వర్, మైనింగ్ శాఖ ఏడి రాఘవ రెడ్డి, ఈఈలు బలరామయ్య, రవీంద్ర కిషన్, జిల్లా ఇరిగేషన్ అధికారి జగన్, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, జియాలాజిస్ట్ ప్రసన్న కరణం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పల్లె పల్లెకు బీజేపీని తీసుకెళ్లాలి

**- గంగాడి కృష్ణారెడ్డి**

**సూర్య, గన్నేరువరం**



త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బీజేపీ ప్రతి గ్రామానికి చేరాలని, గడపగడపకు పార్టీ అభిప్రాయాలను తెలియజేయాలని జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం గన్నేరువరం మండలంలో జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పల్లె పల్లెకు బీజేపీ కార్యక్రమం ఆగస్టులో ప్రారంభమవుతుందని తెలిపారు.ఇక కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు ప్రజల్లో మద్దతు లేకపోయిందని, రాష్ట్రంలో భవిష్యత్తు బీజేపీదేనని ధీమా వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని విమర్శించిన ఆయన, కాంగ్రెస్ పార్టీ అరకొరా పాలన చేస్తున్నదని దుయ్యబట్టారు. గ్రామాభివృద్ధికి మోదీ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు మైపాల్ రెడ్డి, రాజు, వెంకట్ రెడ్డి, భాస్కరాచారి, అజయ్ వర్మ, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో నాగులపంచమి వేడుకలు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలోని పలు గ్రామాల్లో నాగుల పంచమి వేడు కలను మంగళవారం భక్తిశ్రద్ధలతో మహిళలు నిర్వహించారు.ఉదయం మహిళలు పుట్ట వద్దకు చేరుకొని పుట్ట వద్ద పూలు, పండ్లు, నైవేద్యం సమర్పించి పుట్టలో పాలు పోసి వారి భక్తిని చాటుకున్నారు. ప్రతి సంవత్సరం నాగుల పంచమి వేడుకలను ఇలానే జరుపుకుంటామని మహిళలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# నిరంతర ప్రక్రియగా నూతన రేషన్ కార్డుల జారీ

## - జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

## - చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్



**సూర్య బోయినపల్లి.**
నిరంతర ప్రక్రియగా నూతన రేషన్ కార్డుల జారీ కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి బోయినపల్లి మండల కేంద్రంలో రైతు వేదిక లో లబ్దిదారులకు నూతన రేషన్ కార్డులు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, నేడు బోయిన్ పల్లి మండలంలో 1070 పేద కుటుంబాలకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని, అదే సమయంలో ప్రస్తుతం ఉన్న 1971 రేషన్ కార్డు లలో కొత్త సభ్యులను జమ చేస్తున్నామని నూతనంగా దాదాపు 6,000 మంది ప్రజలకు రేషన్ అందనున్నదని కలెక్టర్ తెలిపారు. ప్రజల జీవనంలో రేషన్ కార్డు చాలా కీలకమైన డాక్యుమెంట్ మని కరెంట్ కనెక్షన్ , ఇందిరమ్మ ఇండ్లు, ప్రభుత్వ పథకాల అమలు వంటి అనేక కార్యక్రమాలకు రేషన్ కార్డు ఉపయోగ పడుతుందని కలెక్టర్ తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, ఎవరైనా అర్హులు దరఖాస్తు చేసుకుంటే వెంటనే పరిశీలించి రేషన్ కార్డు మంజూరు చేస్తామని అన్నారు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, రేషన్ కార్డు పేద ప్రజల జీవితంలో చాలా కీలకమైన పాత్ర పోషిస్తుందని అన్నారు. గత పది సంవత్సరాలుగా ఒక పేద కుటుంబానికి రేషన్ కార్డు, ఇండ్లు ఇవ్వలేదని అన్నారు. ప్రస్తుతం ప్రజా ప్రభుత్వంలో దరఖాస్తు చేసుకున్న ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డు మంజూరు చేస్తున్నామని అన్నారు. నూతన రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలో బోయిన్ పల్లి మండలంలో అత్యధికంగా ఇండ్లు మంజూరు చేసామని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో రేషన్ కార్డుతో 9 రకాల వస్తువులు ఇచ్చామని, గత పాలకుల హయాంలో ఆ సామాగ్రిని రద్దు చేశారని అన్నారు. ముఖ్యమంత్రి, జిల్లా కలెక్టర్ ఎటువంటి బియ్యం తింటారు పేద ప్రజలకు కూడా అటువంటి సన్న బియ్యం రేషన్ కార్డు ద్వారా సరఫరా చేయడం ఉగాది నుంచి ప్రారంభించామని, దీనితో రేషన్ కార్డ్ ప్రాముఖ్యత గణనీయంగా పెరిగిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల వ్యవధిలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం పథకాలను ప్రారంభించామని అన్నారు . పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని, 25 లక్షల రైతులకు 2 లక్షల వరకు పంట రుణ మాఫీ, సన్న వడ్లకు క్వింటాళ్ల 500 బోనస్, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రెసిడెన్షియల్ పాఠశాలలో 40% డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీల పెంపు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం వంటి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల చేపట్టామని అన్నారు. అనంతరం సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రజిత, బోయిన్ పల్లి తహసిల్దార్ నారాయణ రెడ్డి, ఎం. పి. డి. ఓ జయశీలా, సెస్ డైరెక్టర్ సుధాకర్, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ సంబంధిత అధికారులు, స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# కుక్కల దాడి.. 200 నాటుకోళ్లు మృతి..

## - రూ. 1లక్ష 50వేల మేర నష్టం

## - ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడి వేడుకోలు

**సూర్య గంభీరావుపేట**
గంభీరావుపేట మండలం నర్మాలలో దారుణం జరిగింది. గ్రామానికి చెందిన ఓ నాటు కోళ్ల పెంపకం దారుడికి చెందిన నాటు కోళ్ల పై కుక్కలు దాడి చేశాయి. ఈ దాడిలో 200 పైగా నాటు కోళ్ల మృత్యువాత పడ్డాయి. రైతు లబోదిబో మంటున్నాడు.నర్మాల గ్రామానికి చెందిన పిట్ల నర్సింలు పొలం దగ్గర ఓ షెడ్డులో నాటు కోళ్ల పెంపకాన్ని చేపట్టాడు. షెడ్డులో దాదాపు 300 పైగా నాటు కోళ్లు ఉన్నాయి. మంగళవారం ఉదయం షెడ్డులోకి కుక్కలు ప్రవేశించి దాదాపు 200కు పైన నాటుకోళ్లను దొరికినవి దొరికినట్లుగా కొరికి చంపాయి. మరికొన్ని కోళ్లు బయటకి తప్పించుకోగా వాటిని కూడా వెంటాడు వేటాడి చంపేశాయి. దీంతో కోళ్ల కాలెబరాలు పలుచోట్ల చిందరవందరగా పడిపోయాయి. పిట్ల నర్సింలు కు సుమారు రూ. 1లక్ష 50వేల నష్టం వాటిల్లినట్లు తెలిపాడు. కోళ్ల పెంపకం పైనే ఆధారపడ్డ తనను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నాడు.

# పాఠశాల నిర్మాణ పనులు వీలైనంత త్వరగా పూర్తి చేయాలి

## - ఆసుపత్రిలో వైద్యులు సకాలంలో విధులకు హాజరు కావాలి

## - మంథని మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్

**సూర్య మంథని రూరల్**



మంథని మండలంలోనీ గోపాల్పూర్,గద్దలపల్లి గ్రామాలను జిల్లాకలెక్టర్ కోయ శ్రీహర్ష మంగళవారం విస్తృతంగా పర్యటించారు .గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు.ఆసుపత్రిలో వార్డులను తనిఖీ చేసి రోగుల కొరకు నూతనంగా నిర్మించిన షెడ్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ..ఆసుపత్రిలో సిబ్బంది,వైద్యులు సకాలంలో విధులకు హాజరు కావాలని, ప్రతిరోజు తప్పనిసరిగా హాజరు వివరాలను బయోమెట్రిక్ విధానం ద్వారా నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు.మెరుగైన వైద్య సేవలు గర్భిణీ మహిళలకు అందించాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.ఏ.ఎం.సి ప్రొఫైల్ సక్రమంగా నిర్వహించాలని,ఎన్ .సి .డి స్క్రీనింగ్, ఎక్స్ రే .టి.బి. ముక్త్ భారత్,ఆరోగ్య మహిళ తదితర వాటిపై ఆరా తీశారు.ఓ.పి సేవలు పెంచాలని కలెక్టర్ ఆదేశించారు.గోపాల్ పూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల నిర్మాణ పనులు వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎం.పీ .డీ.వో. శశికళ,మంథని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్, ఏ.ఈ.పి.ఆర్. అనుదీప్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ భద్రతపై సీఎండి వరుణ్ రెడ్డి సమీక్ష

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ సర్కిల్ SE కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ రెడ్డి మాట్లాడుతూ, ఉద్యోగులు తప్పనిసరిగా భద్రతా పరికరాలు వాడాలని, అతిక్రమిస్తే పెనాల్టీ విధించాలన్నారు. ట్రాన్స్ఫార్మర్లు, లైట్లు, ఎల్టీ లైన్లను శీఘ్రంగా సరిచేయాలని, ప్రమాదకర లొకేషన్లు గుర్తించి పరిష్కరించాలని సూచించారు. రైతులకు నిరంతరంగా నాణ్యమైన విద్యుత్ అందించాలన్నారు. బకాయిలు వసూలు చేయాలని, ఉద్యోగులు అంకితభావంతో పనిచేయాలన్నారు. సమావేశంలో SE మేక రమేష్ బాబు, డిఈలు, SAO, ఎడిల్స్ పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## - భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

## - సిరిసిల్ల నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో వరుసగా సమావేశాలు

## - స్థానిక సంస్థల ఎన్నికల కోసం పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం

**సూర్య రాజన్న సిరిసిల్ల.**
రాష్ట్రంలో పాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తుందని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆరోపించారు. మంగళవారం సిరిసిల్ల నియోజకవర్గంలోని తంగళ్లపల్లి, ఇల్లంతకుంట, బోయినపల్లి మండలాల్లోని భారత రాష్ట్ర సమితి పార్టీ శ్రేణులతో వరుసగా సమావేశాలు నిర్వహించిన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను తీవ్రంగా ఎండగట్టారు. అధికారంలోకి రాకముందు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ విస్మరించి, అవినీతి అరాచకాలకు తెరలేపిందని ఆయన ఆరోపించారు.ఓట్లను ఆకర్షించేందుకు పెద్ద ఎత్తున హామీలు ఇచ్చిన కాంగ్రెస్, ఒక్క హామీని కూడా అమలు చేయని ప్రభుత్వంగా, నిట్ట నిలువునా అందర్నీ ముంచిన ప్రభుత్వంగా నిలిచిందన్నారు. రైతులకు, నిరుద్యోగులకు, వృద్ధులకు, మహిళలకు ఇచ్చిన అన్ని హామీలను విస్మరించి, ఉత్తమాటలతో కాలం గడుపుతోందని విమర్శించారు. కేవలం ఓట్ల సమయంలోనే రైతు బంధు ఇస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, వ్యవసాయం బాగుపడాలంటే మళ్లీ కేసీఆర్ రావాలన్నది ఇప్పుడు రైతుల అభిప్రాయమన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర యువతను విద్యార్థులను తీవ్రంగా మోసం చేసిందని, ఆడపిల్లలకు స్కూటీలు, నిరుద్యోగులకు భరోసా ఇవ్వకుండా దగా చేసిందని దుయ్యబట్టారు. మహిళలకు ఉచిత



బస్సు ప్రయాణం పేరు చెప్పి మిగిలిన హామీలన్నింటినీ ఎత్తగొట్టింది అంటూ ఆయన కాంగ్రెస్ ప్రభుత్వం పైన విమర్శల దాడి చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలోని ప్రజలందరిలో కాంగ్రెస్ ప్రభుత్వంపై కోపం పెరిగిపోయిందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్కు గట్టి బుద్ధి చెబుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదని, రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలతో పాటు బీసీలను కూడా మోసం చేసిందన్నారు.బీసీ రిజర్వేషన్ల పేరుతో జరుగుతున్న మోసాన్ని బీసీలకు వివరించాలని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రతి గడపకి తీసుకెళ్లాలి అని పార్టీ కార్యకర్తలకు సూచించారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల్లో అనేక సమస్యలు ఎదురవుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కేటీఆర్ ఆరోపించారు. పల్లెల్లో మౌలిక వసతుల కొరతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. "గ్రామాల్లో ట్రాక్టర్లకు డీజిల్ కొనుగోలు చేయలేని పరిస్థితి ఏర్పడింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పల్లెలు జాతీయ స్థాయి అవార్డులు గెలుచుకున్నాయి. మౌలిక సదుపాయాల కల్పనలో కేసీఆర్ నాయకత్వం ప్రత్యేకంగా నిలిచింది. ఎట్లుండే సిరిసిల్ల, ఎట్లా అభివృద్ధి చెందిందో ప్రతి చూస్తున్నారని కేటీఆర్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్లో జరిగిన సమావేశాల్లో కేటీఆర్ పాల్గొని స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. సమన్వయంతో, ఐక్యంగా పనిచేస్తూ గులాబీ జెండాను ఎగరవేయాలని కార్యకర్తలను ఉత్సాహపరిచారు. సిరిసిల్లలో మనను ఓడించే నాయకుడే లేదని,కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు అభ్యర్థులే కనబడడం లేదన్నారు. బేషజాలు పక్కన పెట్టి ఐక్యంగా పనిచేసి మెజారిటీ స్థానాల్లో గెలిచి, అధికారాన్ని తిరిగి సాధించాలని పిలుపునిచ్చారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో భారీ విజయం సాధిస్తే ప్రస్తుతం ప్రజలను పార్టీ శ్రేణులను ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రభుత్వ అధికారులంతా మీకు సహకరిస్తారని,కష్టకాలంలో అండగా నిలిచిన నాయకత్వం మిమ్మల్ని ఎప్పటికీ మరిచిపోదని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం స్థానిక ఎమ్మెల్యేగా అండగా ఉంటానని కేటీఆర్ భరోసా ఇచ్చారు. అంతకుముందు ఆయన జిల్లా పార్టీ కార్యాలయంలో జ్ఞానపీఠ అవార్డు గ్రహీత డాక్టర్ సి.నారాయణరెడ్డి జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, సుంకె రవిశంకర్, జిల్లా పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య, రాష్ట్ర నాయకులు చీటీ నరసింహారావు, పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి తో పాటు ఆయా మండలాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆర్‌ఓబి నిర్మాణం నిలిచిపోవడంపై బీజేపీ ఆగ్రహం

## - 154 కోట్ల నిధులు ఉన్నా పనులు సాగకపోవడం దురదృష్టకరం
## - మాజీ మేయర్ సునీల్ రావు


**సూర్య, కరీంనగర్**

రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతో తీగలగుట్టపల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జ్ (ఆర్‌ఓబీ) పనులు ముందుకు సాగడం లేదని బీజేపీ నేత, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు ఆరోపించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని కలిసి, భూసేకరణ సమస్యను తక్షణమే పరిష్కరించాలని బీజేపీ శ్రేణులతో కలిసి వినతిపత్రం అందజేశారు."154 కోట్ల నిధులు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసినా, రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణపై ఆసక్తి చూపకపోవడం వల్లే పనులు ఆగిపోయాయి" అని ఆయన పేర్కొన్నారు.మునుపు ప్రతిపాదించిన 150 ఫీట్ల వెడల్పు రోడ్డును ఇప్పుడు 125 ఫీట్లకు కుదించి, సంబంధిత కాన్సరెన్స్ రిపోర్ట్ ఇవ్వకపోవడం వల్ల భూసేకరణ నిలిచిపోయిందని విమర్శించారు.





"నిధులుంటే పనులు జరగాలంటే రాష్ట్ర ప్రభుత్వ సహకారం అవసరం. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం బీజేపీపై బురదజల్లే ప్రయత్నం చేస్తోంది" అని ఆయన మండిపడ్డారు.బీజేపీ ప్రభుత్వం చేపట్టిన సేతుబంధన్ ప్రాజెక్టులో భాగంగా కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ ప్రత్యేకంగా ఈ వంతెనకు నిధులు తీసుకువచ్చారని గుర్తు చేశారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తాత్కాలిక రోడ్డు కోసం 30 లక్షలు ఖర్చు చేసిన విషయాన్ని సైతం తెలిపారు."20 రోజుల్లో భూసేకరణ పూర్తి చేసి పనులు వేగవంతం చేయాలని డిమాండ్ చేస్తున్నాం. లేనిచో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తాం" అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ కార్పొరేటర్లు, నాయకులు గుగ్గిలం రమేష్, కొలగాని శ్రీనివాస్, కాసర్ల ఆనంద్, చొప్పరి జయశ్రీ, గాయత్రి, లడ్డు ముందాడా తదితరులు పాల్గొన్నారు.



## లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ప్రణవ్ బాబు

**సూర్య, హుజురాబాద్**

ఆరోగ్య పరిస్థితి బాగోలేక ఆసు పత్రికి వెళ్లి చికిత్సలు చేయిం చుకున్న లబ్ధిదారులకు ముఖ్య మంత్రి సహాయ నిధి కింద వచ్చిన చెక్కులను మంగళవారం హుజురాబాద్ పట్టణంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు పంపిణీ చేశారు. హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో ఆయన హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, కమలాపూర్, ఇల్లందకుంట మండలాలకు చెందిన 147 మంది లబ్ధిదారులకు 51,15,000 లక్షల రూపాయల విలువ గల సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... చెక్కులు అందుకున్న వారు త్వరగా బ్యాంకులో డిపాజిట్ చేసుకోవాలని, ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఉన్నాయన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పథకాల రూప కల్పన చేస్తుందని అన్నారు. హుజురాబాద్ పట్టణంలో 15 మందికి 5,25,500 రూపాయలు, హుజురాబాద్ మండలంలో 29 మందికి 11,03,000 రూపాయలు, జమ్మికుంట పట్టణంలో 16 మంది 6,88,000 రూపాయలు, జమ్మికుంట మండలంలో 11 మందికి 3,53,500 రూపాయలు, ఇల్లందకుంట మండలంలో ఏడుగురు లబ్ధిదారులకు 48,000 రూపాయలు, వీణవంక మండలంలో 35 మంది లబ్ధిదారులకు 12,19,500 రూపాయలు, కమలాపూర్ మండలంలో 34 మందికి 10,76,500 రూపాయల విలువ గల చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గానికి చెందిన, వివిధ మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## జగిత్యాల మున్సిపల్ కమిషనర్ పై కలెక్టర్ కు ఫిర్యాదు

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల మున్సిపల్ కమిషనర్ పై తాజా మాజీ కౌన్సిలర్ హనుమాండ్ల జయశ్రీ జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ కు మంగళవారం ఫిర్యాదు చేశారు. కమిషనర్ తన చాంబర్ లో అందుబాటులో ఉండకుండా ఏదో ఒక విభాగంలో రెండు గంటలు గడిపి వెళ్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అంతే కాకుండా కనీసం ఫోన్ కూడా లిఫ్ట్ చేయడం లేదన్నారు. డీజిల్ బిల్లుల చెల్లింపులలో జరిగిన అక్రమాలలో ఎటువంటి విచారణ చేయకుండా బిల్లు చెల్లింపు చేయడం వల్ల ప్రజాధనం దాదాపు రూ. 8,00,000 దుర్వినియోగం జరిగినట్లు కమీషనర్ ఒప్పుకున్నారన్నారు. లేబర్ నియామకాలలో, డీజిల్ అక్రమాలు జరిపిన ఉద్యోగి పై ఎటువంటి చర్యలు తీసుకోకపోగా అతనికి ఇప్పుడు ఎస్టాబ్లిష్ మెంట్ సెక్షన్ లో కూర్చోపెట్టారని ఫిర్యాదులో వివరించారు. మరో ఉద్యోగి ప్రజల నుండి వసూలు చేసిన టాక్స్ ను స్వంతానికి వాడుకున్నా కమిషనర్ చర్యలు తీసుకోలేదన్నారు.

## కాపు నాయకులకు సన్మానం

**సూర్య, జమ్మికుంట**



మున్నూరు కాపులు ఐకమత్యంతో పోరాడి తమ హక్కులను సాధించుకోవాలని మున్నూరు కాపు సన్నిత ఉద్యోగస్తుల సంఘం అధ్యక్షులు మర్రి అవినాష్ అన్నారు. మంగళవారం మున్నూరు కాపు సంక్షేమ సంఘము రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నగంటి మల్లయ్య, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు ఏ బూసి శ్రీనివాస్ ల ను మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెం గ్రామ మున్నూరు కాపు సన్నిత ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.రానున్న కాలంలో మున్నూరు కాపులు అందరు ఐక్యం కావాల్సిన అవసరమెంతైన ఉన్నదని రాజకీయంగా,ఆర్థికంగా,అందరం ఎదుగాలని ఉద్యోగులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పొనగంటి మల్లయ్య, ఏ బూసి శ్రీనివాస్ లు మాట్లాడారు. మున్నూరు కాపుల ఐక్యత కొరకు పాటు పడతామన్నారు . మున్నూరు కాపుల ను ఏకతాటి పైకి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తామన్నారు . మున్నూరు కాపులను చైతన్యపరిచి ,రాబోయే ఎన్నికల్లో పార్టీలతో సంబంధం లేకుండా కుల బాంధవులను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మున్నూరు కాపులు రాష్ట్రంలో ఎక్కువ సంఖ్యలో ఉన్నారన్నారు. కుల ప్రాతిపదికను సంఖ్యాపరంగా మున్నూరు కాపులకు అన్ని రాజకీయ పార్టీలు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్లు కేటాయించాలని వారన్నారు. తప్పకుండా మున్నూరుకాపు సోదరులు పేరు చివరన పటేల్ అని పెట్టుకోవాలన్నారు. సన్మానం చేసిన ఉద్యోగ సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమములో సన్నిత సంక్షేమ సంఘము సభ్యులు మర్రి అవినాష్, డిటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఏబూసి శ్రీనివాస్, పొనగంటి సంపత్, ఏ బూసి శ్రీనివాస్ (విద్యోదయ), వెల్పుల రాజేందర్, ఏబూసి సతీష్, ఉడుగుల సంపత్, బోనగిరి సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్

**సూర్య, మల్యాల**



మల్యాల పట్టణంలోని ఫర్టిలైజర్ దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి వి భాస్కర్ మంగళవారం అకస్మి కంగా తనిఖీలు చేశారు ఈ సందర్భంగా దుకాణంలోని లైసెన్స్ బిల్లులను రికార్డులను పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు యూరియా అందుబాటులో ఉంచాలి ప్రతి డీలర్ ప్రదర్శన బోర్డు స్టాక్ రిజిస్టర్ రైతుకు అమ్మకం రిజిస్టర్ ఏర్పాటు చేసి నమోదు చేయాలని సూచించారు మందులు అధిక ధరలకు అమ్మితే చట్ట రీత్య చర్యలు తీసుకుంటామని అన్నారుఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె చంద్ర దీపక్ తదితరులు పాల్గొన్నారు.

## చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ నియోజకవర్గం లోని ఐదు మండలాలకు చెందిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ మంగళవారం హుజురాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి నిర్వహించారు. మంగళవారం హుజురాబాద్ శివారులోని కేసి క్యాంపులో ఆయన క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు ఆయన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలలో భాగంగా వివాహం చేసుకున్న వారికి ఇస్తానన్న తులం బంగారం కూడా వెంటనే ఇవ్వాలని అన్నారు. కేసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పేద కుటుంబాల పెళ్లిళ్ల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం చాలా మంది జీవితాల్లో ఆసరా అయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా కళ్యాణ లక్ష్మి పేరిట లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పినప్పటికీ, ప్రభుత్వము వచ్చిన తర్వాత వేల పెళ్లిళ్లు జరిగాయని, వారందరికి తులం బంగారం ఎప్పుడు ఇస్తారో చెప్పాలని అన్నారు. ఇల్లంతకుంట 34 కళ్యాణ లక్ష్మి చెక్కులు, హుజురాబాద్ టౌన్ 19 చెక్కులు సుమారు 53 లక్షల 6 వేల విలువ గల చెక్కులు, కమలాపూర్ కి 12 లక్షల విలువ గల 49 చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ సీనియర్ నాయకులతో పాటు మాజీ కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

## రాజకీయ లబ్ధి కోసమే బిజెపి ఆరాటం

**సూర్య - కథలాపూర్**



రానున్న ఎన్నికల్లో లబ్ధి పొందడం కోసమే బిజెపి నాయకులు ఆరాట పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజీమ్ లు అన్నారు. మంగళ వారం వారు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఏనాడు విద్యార్థుల సమస్యలపై మాట్లాడని బిజెపి నాయకులు ఇపుడు మాట్లాడడంలో ఆంతర్యమేమిటని అన్నారు. మోడల్ స్కూల్ వరకు రోడ్డు వేసి విద్యార్థుల అవస్థలను తొలగించాలని మా పార్టీ తరుపున, ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో ఎన్నో ధర్నాలు, వినతి పత్రాలు అందజేసిన అప్పటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం గాని, ఇప్పటి హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పట్టించుకోలేదని, ఇపుడు ప్రజా ప్రభుత్వం రాగానే ప్రభుత్వ విప్, మన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కృషి తో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో రోడ్డు నిర్మాణ పనుల కోసం రూ: కోటి 30 లక్షల నిధులను మంజూరు చేశారని గుర్తు చేశారు. గత నెలలోనే ముకికె కాలువ పనులు ప్రారంభించడం జరిగిందని, వర్షాల కారణంగా పనులు ఆగిపోయాయని అన్నారు.త్వరలోనే పనులు ప్రారంభించి పూర్తి చేస్తామని చెప్పారు.ఈ సమావేశంలో నియోజక వర్గ యూత్ ఉపాధ్యక్షుడు కాశవత్తుల వంశీ, ఎ ఎం సి డైరెక్టర్ శంకర్, వెలిచాల సత్య నారాయణ, నీల కంఠం ,రెహాన్,రాజు తదితరులు ఉన్నారు.

## కళాశాల ఉత్సవాలలో పాల్గొనండి

### - ముఖ్యమంత్రిని ఆహ్వానించిన ఎమ్మెల్సీ ఎల్ రమణ, ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**సూర్య, జగిత్యాల**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్ కె ఎన్ ఆర్ ఆర్ట్స్, సైన్స్ డిగ్రీ కళాశాల 60 వసంతాల వేడుకకు రావాల్సిందిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తో పాటు ఎమ్మెల్సీ రమణ కుమారుడు ఎల్ కార్తికేయ తో కలిసి ముఖ్యమంత్రి ని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన కండ్లపల్లి పాఠశాలకు, ఎస్ కే ఎన్ ఆర్ ఆర్ట్స్ కళాశాల బాల, బాలికలకు హాస్టల్లు మంజూరు చేయాలని కోరారు. అంతేకాకుండా జగిత్యాల డిగ్రీ కళాశాల ప్రారంభమై 60 వసంతాలు పూర్తయిన సందర్భంగా, ఈ సంస్థను యూనివర్సిటీగా లేదా స్కిల్ ఇండియా సెంటర్గా అభివృద్ధి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరారు. సానికూలంగా స్పందించి 60 సంవత్సరాల ఉత్సవాలలో పాల్గొంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**- ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలి**

**- జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**



సూర్య బీర్పూర్

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సూచించారు. ఆసుపత్రిలో వైద్య సేవలను గురించి నేరుగా పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. రోజుకు ఎన్ని ఓ.పి.లను చూస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని చుట్టుపక్కల ఖాళీ ప్లేస్ ఆవరణంలో పిచ్చి మొక్కలు ముండ్ల చెట్లు తొలగించి వెంటనే శానిటేషన్ చేపించాలని అధికారులకు సూచించారు. మంగళవారం బీర్పూర్ మండలంలోని పల్లె దావఖానను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వర్షాకాలం సీజనల్ వ్యాధులుపై అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా వ్యాధులు ప్రబలకుండా అవసరమైన మెడిసిన్ అందుబాటులో ఉంచుకోవాలని పేర్కొన్నారు. ఆరోగ్య కేంద్రం ఆవరణలో పేషంట్ల గదులలో శుభ్రంగా ఉండేలా చూడాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఓ.పి సేవలు, రికార్డ్స్ ల్యాబ్ రికార్డ్స్, మెడికల్ ఫార్మసి రిజిస్టర్ పరిశీలించి డాక్టర్లు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని ఆదేశించారు. ఆసుపత్రిలో వైద్య సేవలను గురించి నేరుగా పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట డిప్యూటీ డిఎం అండ్ హెచ్వో డాక్టర్ శ్రీనివాస్, ఎమ్మార్వో, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను**

# వేగవంతం చేసేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలి

**- జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**



సూర్య బీర్పూర్

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మాణాలను వేగవంతంగా చేపట్టేలా వారిని అన్ని విధాలుగా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అధికారులకు సూచించారు. మంగళవారం బీర్పూర్ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద లబ్ధిదారులు చేపట్టిన ఇండ్ల నిర్మాణాలకు కలెక్టర్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇండ్లు మంజూరైన వారందరు వెంటనే నిర్మాణాలు పనులను ప్రారంభించేలా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని, ఇప్పటికే నిర్మాణాలు ప్రారంభించిన వారు నిర్దేశిత గడువు లోపు, నిబంధనలకు అనుగుణంగా నాణ్యతతో నిర్మాణ పనులను పూర్తి చేసుకునేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. వివిధ కారణాల వల్ల ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించలేకపోయిన లబ్ధిదారులను కలిసి, వారికి ఇండ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం అందించే ఆర్థిక తోడ్పాటు గురించి వివరిస్తూ అవగాహన కల్పించాలన్నారు. ఇండ్ల నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులను జిల్లా కలెక్టర్ పలుకరించి, ఇంటి నిర్మాణానికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. నిర్మాణాలను పనులను వేగవంతంగా పూర్తి చేసుకోవాలని, వివిధ దశలను అనుసరిస్తూ వెంట వెంటనే డబ్బులను మీ ఖాతాలో జమ చేయిస్తామని అన్నారు. కలెక్టర్ వెంట హౌసింగ్ డిఈ భాస్కర్, డి.పి.ఓ మదన్ మోహన్, తహసిల్దార్ సుజాత, ఎంపీడీవో, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సేవా భావంతో ఉన్నత పదవులు...

**- సీనియర్ సివిల్ జడ్జ్ నాగేశ్వర్ రావు**

సూర్య మెట్‌పల్లి



సేవాభావంతోనే ఉన్నత పదవులు లభిస్తాయని సీనియర్ సివిల్ జడ్జ్ కె. నాగేశ్వర్ రావు అన్నారు. ఇటీవల జరిగిన తెలంగాణ జడ్జెస్ అసోసియేషన్ ఎన్నికల్లో మెట్‌పల్లి జూనియర్ సివిల్ జడ్జ్ నారం అరుణ్ కుమార్ ఈసి మెంబర్‌గా గెలుపొందిన సందర్భంగా ఆయనకి మంగళవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ, రాష్ట్ర స్థాయి జ్యుడిషియల్ అధికారుల సంఘానికి జగిత్యాల జిల్లా నుండి అరుణ్ కుమార్ ప్రాధాన్యత వహించడం గర్వకారణంగా ఉందన్నారు. మెట్‌పల్లి న్యాయధికారీగా ఉన్న అరుణ్ కుమార్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి అన్నారు. బార్ అసోసియేషన్ సన్మానం తనపై మరింత బాధ్యత పెంచిందని సన్మాన గ్రహీత, జూనియర్ సివిల్ జడ్జ్ నారం అరుణ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రణయ్, కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్, మెట్‌పల్లి బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి గజెల్లి రామ్ దాస్, ట్రెజరర్ పడిగేలా శ్రీనివాస్, ఈసి మెంబర్లు కట్ట నర్సాగౌడ్, మన్నె గంగాధర్, బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాహితీ శిఖరం సినారె

**- కళాశ్రీ అధినేత గుండేటి రాజు**

సూర్య జగిత్యాల ప్రతినిధి



తెలంగాణ సాహితీ శిఖరం, జ్ఞానపీఠ అవార్డు గ్రహీత డాక్టర్ సి. నారాయణ రెడ్డి జయంతి సందర్భంగా మంగళవారం జగిత్యాలలోని దేవిశ్రీ గార్డెన్ లో కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమంన కళాశ్రీ అధినేత గుండేటి రాజు మాట్లాడుతూ సినారే సాహిత్యం ముందు తరాలకు ఆదర్శమని, నాడు సినీ గీతాలతో ప్రేక్షకుల హృదయాలను కొల్ల గొట్టిన మధుర గీతాల రచయిత సినారే అని కొనియాడారు. సినారే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కవులు సి నా రే సాహిత్యం పై కవితాగానం ఆలపించారు. ఈ కార్యక్రమంలో కళాశ్రీ అధినేత గుండేటి రాజు, ప్రధాన అడ్మిన్ అయిత అనిత, లక్కారాజు శ్రీలక్ష్మి, ములస్తం లావణ్య, మద్దెల ప్రభాకర్, ఓదెల గంగాధర్, సవిత కంకటి, రుద్రాంగి రాధ, రుద్రాంగి రమాదేవి, రుద్ర మాణిక్యం, డాక్టర్ శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ త్రీడీ కళకు యూకే పేటెంట్

సూర్య, సెంటినరీ కాలనీ



అంతర్జాతీయ త్రీడీ ఆర్టిస్ట్, మెకాని కల్ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎస్ఎస్ఆర్ కృష్ణ ఆధునిక పద్ధతులను ఉపయోగించి సృష్టించిన 10 త్రీడి డిజైన్స్‌కి అరుదైన గౌరవం దక్కింది. యుకెకి చెందిన అధికారక ఇంటలెక్చువల్ ప్రాపర్టీ పేటెంట్ ఆఫీస్ వారు ఈ 10 త్రీడీ డిజైన్స్ పేటెంట్ హక్కులను కృష్ణ పేరు మీద నమోదు చేశారు. దాదాపు 14 ఏళ్ల నుంచి తాను త్రీడీ కళపై చేస్తున్న కృషికి గుర్తింపుగా తాను వేసిన త్రీడి డిజైన్స్‌కి యూకే పేటెంట్ హక్కులు రావడం గర్వంగా ఉందని కృష్ణ తెలిపారు. భారత దేశంలో పుట్టిన ఎన్నో సాంకేతిక విజ్ఞాన శాస్త్రాలలో త్రీడీ కళ కూడా ఒకటని కృష్ణ అభిప్రాయపడ్డారు. ఈ విజయానికి ముందు నుంచి సలహాలు ఇస్తూ ప్రోత్సహించిన మెకానికల్ ప్రొఫెసర్ శ్రీధర్ రెడ్డికి, కళాశాల ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్‌కి, వైస్ ప్రిన్సిపాల్ ఉదయ్ కుమార్‌కి, తోటి ఉద్యోగులకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## యూరియా సరఫరాలో జాప్యం వీడాలి...

**- మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ నర్సక్క హనుమాన్లు యాదవ్**

సూర్య మెట్‌పల్లి



కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి యూరియా సరఫరా చేయడంలో ప్రదర్శిస్తున్న జాప్యం వీడి సకాలంలో అవసరమైన యూరియా సరఫరా చేయాలని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్రోళ్ల నర్సక్క హనుమాన్లు యాదవ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరమ్ చంద్ ఆదేశాల మేరకు విలేకరులతో మాట్లాడారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రైతులు వ్యవసాయ పనులలో నిమగ్నమయ్యారని రైతులకు యూరియా దొరకక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి యూరియా సరఫరాలో కోత విధించకుండా సకాలంలో సరిపడ యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా సినారె జయంతి వేడుకలు...

సూర్య మెట్‌పల్లి



కవి, గాయకుడు, సాహితీవేత్త డాక్టర్ సింగిరెడ్డి నారాయణ రెడ్డి (సినారె) జయంతి వేడుకలు జాతీయ సాహిత్య పరిషత్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సరస్వతి శిశుమందిర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సినారె చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు జరిపారు. కవుల సినారెతో ఉన్న అనుబంధాన్ని జ్ఞాపకం చేసుకుని కవితల ద్వారా అభిమానాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షులు నంబి రాజేందర్ శర్మ, ప్రధాన కార్యదర్శి మద్రి భాస్కర్, కోశాధికారి అశోక్, గౌరవ అధ్యక్షులు మట్టెల గంగాధర్, ఉపాధ్యక్షులు శివానంద్, చొప్పరి శ్రీనివాస్, తంగళ్ళపల్లి నవీన్, మనోజ్ కుమార్, గోలి సుధాకర్, సరస్వతి శిశు మందిర్ ప్రధాన ఆచార్య సౌమ్య, ఆచార్య రాజ్యలక్ష్మి, శివరాత్రి హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర కోవెల, ఉత్తర ద్వారా నిర్మాణంనికి నిదుల ప్రోసెసింగ్ పత్రాల అందజేసిన జువ్వాడి

సూర్య కోరుట్ల రూరల్



మండలంలోని గుమ్లాపూర్ గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయ ఉత్తర ద్వారా అభివృద్ధి కొరకై మూడు లక్షల ప్రొసీడింగ్ పత్రాన్ని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వడి నర్సింగ్ రావు గుమ్లాపూర్ వెంకటేశ్వర సేవా సమితి సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా జువ్వడి నర్సింగరావు మాట్లాడుతూ, మన రాష్ట్రా ప్రజా ప్రభుత్వం ప్రజల యొక్క అభివృద్ధి, సంక్షేమమే, ధ్యేయంగా ముందుకు సాగుతుందని అన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలోని అన్ని గ్రామాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, కోరుట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, బిసి సెల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వెంకటేష్ గౌడ్, గ్రామ కాంగ్రెస్ నాయకులు, వెంకటేశ్వర సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

## పాముకాటుతో ప్రాణాపాయ స్థితి నుండి బయటపడ్డ యువరైతు

**- సన్మానించిన గ్రామస్థులు**

సూర్య, సెంటినరీ కాలనీ



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన దాసరి మల్లి అనే యువ రైతు గత వారంలో పొలం పనులు చేస్తుండగా పాము కాటు వేసింది. కరీంనగర్ ప్రభుత్వ హాస్పిటల్‌లో చికిత్స పొందారు. ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడ్డారు. గ్రామములోని బొడ్రాయి వద్ద దాసరి మల్లిని మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు ఆధ్వర్యంలో గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.

# కేటీఆర్ కనుసన్నల్లోనే కుట్ర రాజకీయాలు

**సూర్య, తంగళ్లపల్లి**

తంగళ్లపల్లి మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జే ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పది సంవత్సరాలు ప్రతిపక్షంలో ఉండి ప్రజల పక్షాన పోరాటం చేసిన ఘనత మాది. పది ఏళ్ల అధికారంలో ఉండి దోపిడి పాలన కొనసాగించింది మీరు, జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు తోట ఆగయ్య శ్రీరంగనీతులు మాట్లాడుతున్నాడు, దోపిడీదారులకు నాయకుడివి, తెలంగాణ ద్రోహులు ఆంధ్ర వాళ్లకు చెంచాగిరి చేసింది మరిచావా. యూట్యూబ్ ద్వారా ఎదగాలనుకోవడం తప్పు కాదు, వ్యక్తిగత ఆరోపణలు చేయడం హేయం. తాత్కాలిక పద్ధతిలో టీచర్ల బదిలీలు జరిగితే కలెక్టర్‌ను నిందించడం కరెక్ట్ కాదు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎక్కడైనా పని చేయాలి.గత ప్రభుత్వంలో నీకు అనుకూలంగా ఉన్న నేతలు చాలామంది ఉండొచ్చు,గత పాలకుల దోపిడిని ప్రశ్నించకుండా వ్యక్తిగత కక్షలతో కాంగ్రెస్ నేతలను అంతు చూస్తానాని అనడం ఏంటి,ప్రజా సమ



స్యలపై పోరాడకుండా వ్యక్తిగత విషయాలపై మాట్లాడుతూ జిల్లా కలెక్టర్‌పై ఆరోపణ చేయడం ఏంటి,నువ్వు ప్రజా సమస్యలపై స్పందించినప్పుడు నీకు అండగా ఉన్నాం, కానీ ఇప్పుడు ఒక యూట్యూబ్ ఛానల్ పెట్టుకొని ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తే మాత్రం ఊరుకోం. సిరిసిల్ల ఎమ్మార్వో నీపై బిఎన్ఎస్ 163 సెక్షన్ విధిస్తే జర్నలిస్టు గొంతు నొక్కారని ప్రతిక స్వేచ్ఛను విఘాతం కలిగించారని చెబుతున్నావు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే పని నేను ఇక్కడ చేశానని నువ్వు పదేపదే ప్రస్తావిస్తూ హైదరాబాద్ కళాకారుల చేత ప్రెస్ మీట్ పెట్టించి చెప్పిస్తున్నావు. నీకు నువ్వే ఏదేదో ఊహించుకొని ఎలాంటి ఆధారం లేకుండా ఆరోపణలు చేస్తూ జిల్లా కలెక్టర్ విధులకు ఆటంకం కలిగిస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌ను అనవసరంగా బండ బూతులు తిట్టింది నిజం కాదా. నీభార్యను ఎక్కడికో ట్రాన్స్ఫర్ చేస్తే ఎలాంటి ఆధారం లేకుండా కేకే మహేందర్ రెడ్డిని అందులోకి లాగి అనవసరంగా మా నాయకుడిని తిట్టింది నిజం కాదా,అంతు చూస్తానని బెదిరించింది నిజం కాదా, మొన్న ఎమ్మెల్సీ కవితను తిడితే క్యూ న్యూస్ మీద దాడి చేసినట్లు, ఎంపీ బండి సంజయ్‌ను తిడితే చిత్ర గుప్తా ఛానల్ పై దాడి చేసినట్లు,సిరిసిల్ల కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేస్తే సిరిసిల్లలో ఉద్రిక్తమైన వాతావరణం ఏర్పడుతుందని ముందే గ్రహించి అధికారులు నోటీసులు ఇచ్చారు. సోషల్ మీడియాలో అనవసరంగా ఆధారాలు లేకుండా బండ బూతులు తిట్టకుండా,ఇతరులను అంతు చూస్తానని బెదిరించకుండా ఉండడానికి మాత్రమే నీ నోటికి తాళం వేసింది గాని ప్రజా సమస్యలను నిష్పక్షపాతంగా వెలికి తీసుకున్నందుకు కాదు.ఈ సమావేశంలో ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగ్గం గౌడ్, లింగాల భూపతి, కటకం రాజు, శ్రీకాంత్ గౌడ్, బైర్నేని రాము,పొన్నాల పరశురాములు,మునిగల రాజు, ఆరపల్లి బాలు, ఘనాది కిషన్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ సమస్యల పరిష్కారంకు సంఘటితంగా ఉద్యమిస్తాం

**- టీ పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్**

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**

పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి సంఘటితముగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని టీ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా సంఘ కార్యాలయంలో " పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కార్యాచరణ అనే విషయంలో తమ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి మెమోరాండంను సమర్పించామన్నారు.ఈ సందర్భంగా టీ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి పెన్షనర్స్ డైరెక్టరేట్ ను ఏర్పాటు చేయాలన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న



పెన్షనర్లకు ఉద్యోగుల కు ఇచ్చినట్లుగా ప్రోత్సాహక ఇంక్రిమెంట్ ప్రకటించాలన్నారు.ఏప్రిల్ 2024 తర్వాత రిటైర్మెంట్ అయినవారికి పెన్షనరీ ప్రయోజనాలు సత్వరం చెల్లించాలన్నారు. పెండింగ్ డి.ఏ.లు ఇవ్వాలని,మెరుగైన పీఆర్ ప్రకటించాలని,రూ.398 వేతనంతో నియమించబడ్డ స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, నగదు రహిత వైద్య చికిత్స కోసం ఈ.హెచ్.ఎస్.ను వెంటనే అమలు చేయాలి. నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ని కోరామన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, అసోసియేట్ అధ్యక్షుడు పి.సి.హన్మంత రెడ్డి కోరారు. జిల్లా ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు, ఎం.డి.యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల ఆశోక్ రావు, కొయ్యడ సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్,జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి రాజ్ మోహన్,ధర్మపురి అధ్యక్షుడు కంద్లే గంగాధర్,మెట్ పల్లి అధ్యక్షుడు వి.ప్రభాకర్ రావు,మల్యాల అధ్యక్షుడు ఎం.డి.యాకూబ్, రాయికల్ అధ్యక్షుడు వేణుగోపాల్ రావు,జిల్లా, మండల యూనిట్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# నావార్డు అభివృద్ధే లక్ష్యం సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**- కాంగ్రెస్ పట్టణ సహాయ కార్యదర్శి ఎంభేరి సత్యనారాయణ**

**సూర్య, కోరుట్ల రూరల్**

అభివృద్ధి ధ్యేయంగా ప్రజల వెన్నంటూ సమస్యల వార్డు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ప్రతినిత్యం ప్రజల మధ్యలో పరిగెడుతూ తన కంటిచూపుతోనే సమస్యలపై గురిపెడుతూ అధికారులకు సమస్యలను విన్నవిస్తూ, అధికారులకు సమస్యలపై వివరిస్తూ పరిష్కార మార్గంగా విద్యుత్తు, పారిశుధ్యం, మురుగు కాలువలు, రహదారులు, లోతట్టు ప్రాంతాల గురించి వివరిస్తూ అధికారులను స్వయంగా సమస్యల వద్దకు ఆహ్వానించి సమస్యల గురించి వివరించి, పరిష్కారానికి ముగ్గు చూపుతూ వాడు ప్రజలకు అనుకూలమైన మనిషిగా వృద్ధి చెందుతూ ఏ పనికైనా హలో



సత్యన్నా మా వాడు సమస్య ఇది వెంటనే విధిలో సమస్యను పరిష్కరించాలన్న అనగానే ప్రత్యక్షమయ్యే నాయకుడు కాంగ్రెస్ పట్టణ సహా కార్యదర్శి ముప్పైయవ వార్డ్ ఇంచార్జ్ ఎంబేరి సత్యనారాయణ కాల్వ గడ్డ, జాకీర్ రోడ్, కోనేరు, ప్రాంతాలను మున్సిపల్ కమిషనర్ రవీందర్‌తో కలిసి తిలకించి సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లగా సమస్యలను పరిష్కరిస్తానని కమిషనర్ సిబ్బందిని రప్పించి విని వెనువెంటనే సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. వివరణ ప్రజలే నాకు ప్రత్యక్ష దైవం అని నేను ప్రజల మనిషిగా ప్రజల సమస్యలకు సమన్వయకుడిగా ఇలాంటి సమస్యలనైనా పరిష్కరించి, ప్రజలకు చేరువగా ఉంటూ ఏ సమయాన అయిన సమస్య గురించి నాకు విన్నవిస్తే మీ వద్దకు విచ్చేస్తానని వార్డు ప్రజల బలమే నా ధైర్యమని సమస్యల సాధకుడిగా ఉంటూ అభివృద్ధికి తోడ్పాటు చేయడమే నా లక్ష్యం అని ఎంబిరి సత్యనారాయణ తెలిపారు.

## నేడు శివపల్లిలో సివిల్ రైట్స్ డే

**సూర్య, ఎలిగేడు**

ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలో బుధవారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ యాకన్న తెలిపారు. ఈ కార్యక్రమానికి అధికారులు, గ్రామ ప్రజలు, అంబేద్కర్ సంఘం నాయకులు పాల్గోని విజయ వంతం చేయాలని ఆయన కోరారు.

## నాయబ్ తహసీల్దార్‌గా గిరి



**సూర్య, ఎలిగేడు**

ఎలిగేడు నాయబ్ తహసీల్దార్‌గా సిరిపురం గిరి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఎలిగేడులో నాయబ్ తహసీల్దార్‌గా పని చేసి బత్తిని కిరణ్ కుమార్ మంథనికి బదిలీపై వెళ్లారు. ఈ మేరకు ఆయన విధుల్లో చేరారు.ఆయనకు సిబ్బంది స్వాగతం తెలిపారు.

## ఆర్జీ-3 లో పర్యటించిన సింగరేణి ఫారెస్ట్రీ అడ్వైజర్

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగుండం-3 ఏరియాలోని ఓసీపీ-1, 2 ఉపరితల గనులను మంగళవారం సింగరేణి ఫారెస్ట్రీ అడ్వైజర్ ఎం.సి.ఫర్గెయిన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఓసిపి-2 ఉపరితల గని పరిధిలోని ఓ.బి.డంపు పై ఉన్న 65 హెక్టార్ల భూమిని ప్రభుత్వ అటవీ శాఖకు అప్పగించడానికి చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఓసియం-1 ఉపరితల గని ఓ.బి.డంప్‌పై నాటిన మొక్కలను పరిశీలించారు.ఈ సందర్భంగా రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు వారికి వివరాలు తెలియజేశారు.వారితో పాటు డి.ఎఫ్.ఓ.శివయ్య, ప్రాజెక్ట్ ఆఫీసర్లు చిట్టా వెంకటరమణ శర్మ, జంగేటి రాజశేఖర్, ఫారెస్ట్ అధికారి బానోతు కర్ణ నాయక్, ఎస్టేట్స్ విభాగాధిపతి కనవేన ఐలయ్య, సర్వే విభాగాధిపతి డి.జనార్ధన రెడ్డి, ఎఫ్.ఆర్.ఓ. రమేష్, పర్యావరణ అధికారులు కోలాగుర. కిషన్, టి.నాగేశ్వర రావు, జూనియర్ ఫారెస్ట్ అధికారి కోన మేఘనతో పాటు ఇతర అధికారులు ఉన్నారు.

## చైర్మన్ ను సన్మానించిన గుండారం యూత్ సభ్యులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజును వైస్ చైర్మన్ మద్దెల రాజయ్యలను గుండారం యూత్ సభ్యులు బుధవారం ఘనంగా సన్మానించారు. ఇటీవల కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా వైనాల రాజును, వైస్ చైర్మన్‌గా మద్దెల రాజయ్యలను ప్రభుత్వం నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. దీంతో యూత్ సభ్యులు జూలపల్లి గ్రామంలో వైనాల రాజు గృహంలో శాలువాతో సత్కరించి ఆయనతో కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో బాణాల కుమార్, గుర్రాల రాకేష్, కందుల మారుతి, కుంభం అంజి, తంగెనపల్లి నరేష్, జంగిలి పోచాలు పాల్గొన్నారు.

## లక్ష్మి పూర్ గ్రామంలో వనమహోత్సవం,

**- పోస్టాఫీస్ ద్వారా పింఛన్ల కార్యక్రమం**

**- పాల్గొన్న జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రఘు వరణ్**

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రఘువరణ్ వన మహోత్సవం కార్యక్రమంలో మొక్కను నాటడం జరిగింది.ఆసరా పింఛన్ల పంపిణీ పోస్టాఫీస్ ద్వారా నూతనంగా వచ్చిన విధానం ప్రకారం పింఛను దారుల ముఖ గుర్తింపు తో పంపిణీ చేయడం పద్ధతిని అయన పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జిల్లా లో 2,26,000ల పింఛన్‌ల పంపిణీ ప్రతినెల 45 కోట్ల రూపాయల పంపిణీ చేయడం జరుగుతుందని, ఇందులో 2,00,000 ల వరకు బ్యాంక్ ద్వారా, 26000 పింఛన్ లు పోస్టాఫీస్ ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు.యం.పి.డి.ఓ.రమాదేవి, జిల్లా డిపియం నాగేశ్వర్ రావు, మండల ఎపియం వి.గంగాధర్,ఏ.పి.ఓ. గంగాలక్ష్మణ్, పంచాయితీ సీక్రటరీ రాజేష్, సి.సి. మరియా, గంగారాం, మండల సమాఖ్య అధ్యక్షురాలు మారు సత్తవ్వ, వి.ఓ.ఏ.లు రాజ్యలక్ష్మి, భాగ్యలక్ష్మి, లావణ్య పలువురు మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయం పేరుపై డబ్బులు వసూలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తప్పవు

**- తహసిల్దార్ జయంత్ కుమార్**

**సూర్య, తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండలంలో ఇందిరమ్మ ఇళ్లకు,ఇతర నిర్మాణాలకు ఇసుక అవసరం ఉన్నవారికి తహసిల్దార్ కార్యాలయం నుండి ఇసుక ఇప్పిస్తాం,ట్రాక్టర్ యజమానుల నుండి ట్రాక్టర్లను బ్లాక్ లిస్టు నుండి తొలగిస్తామని కొంతమంది తాసిల్దార్ కార్యాలయం పేరు చెప్పి డబ్బులు వసూలు చేస్తున్నారని మా దృష్టికి వచ్చినందున ఏ ఒక్కరు ఎవరికి డబ్బులు ఇచ్చి మోసపోవద్దని,ఇసుక జారీ విషయం ప్రభుత్వ నిబంధనలకు లోబడి జారీ చేయబడునని,ఎవరైనా ఇటువంటి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకోబడునని,మిమ్మల్ని ఎవరైనా డబ్బులు అడిగితే నేరుగా కార్యాలయంకు వచ్చి లేదా ఫోన్ ద్వారా తెలుపగలరని మండల ప్రజలకు తహసిల్దార్ జయంత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## రానున్న స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా

# తగిన కార్యాచరణ ప్రారంభించాలి

### - పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం ఐపీఎస్ - అర్ధ వార్షిక నేర సమీక్ష సమావేశం నిర్వహించిన సీపీ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఇప్పటినుండే తగిన కార్యాచరణ ప్రారంభించాలని సీపీ గౌష్ ఆలం ఆదేశించారు. కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలోని అస్త్ర హాలులో మంగళవారం కమిషనరేట్ స్థాయి అర్ధ వార్షిక నేర సమీక్ష సమావేశాన్ని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలు కీలక సూచనలు చేశారు.ముఖ్యంగా సున్నితమైన గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్‌పై దృష్టి పెట్టాలని, అవసరమైతే అదనపు బలగాలను సమకూర్చుతామని తెలిపారు. పోలీసులు నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని సూచించారు.గ్రామ పోలీస్ అధికారుల వ్యవస్థను బలోపేతం చేయాలని సీపీ ఆదేశించారు.డివిజన్‌ను సెక్టార్లుగా విభజించి, ప్రతి సెక్టార్‌కి ఏఎస్సై లేదా హెడ్ కానిస్టేబుల్‌లను ఇన్‌ఛార్జ్ అధికారులుగా నియమించాలని సూచించారు. సెక్టార్లను తిరిగి ఉప-సెక్టార్లుగా (ఒకే మార్గంలో ఉండే రెండు మూడు గ్రామాలను కలిపి) విభజించి, వాటికి పోలీస్ కానిస్టేబుళ్లను కేటాయించాలని తెలిపారు. దీని ద్వారా క్షేత్ర స్థాయిలో సమస్యలను తెలుసుకోవడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలందించగలమని ఆయన పేర్కొన్నారు.అన్ని రకాల నేరాల హెచ్చుతగ్గులపై సమీక్షించిన సీపీ, గత సంవత్సరంతో పోలిస్తే ఏ నేరాలు పెరిగాయో వాటి కారణాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులపైనా సమీక్షించి, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని, ప్రతి నెలా వారికి సంబంధించిన నూతన సమాచారాన్ని సేకరించి నమోదు చేసుకోవాలని సూచించారు.రోజురోజుకీ పెరుగుతున్న సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజల్లో అవగాహన పెంచాలని సీపీ తెలిపారు. పెండింగ్ వారెంట్‌లను వెంటనే అమలు చేయాలని ఆదేశించారు. తరచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను "బ్లాక్ హెూల్స్"గా గుర్తించి, తక్షణ తాత్కాలిక నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, దుర్వినియోగాన్ని గుర్తించి తగిన కేసులు నమోదు చేసి, వాటిపై ఉక్కుపాదం మోపాలని సీపీ ఆదేశించారు. వీటి నిర్మూలనకు చర్యల్లో భాగంగా స్థానిక పాఠశాలలు, కళాశాలల్లో యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేస్తూ తరచూ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.పోలీసు స్టేషన్లకు, అధికారులకు ప్రభుత్వం కేటాయించిన వాహనాలను సీపీ తనిఖీ చేశారు. వాహనాలను సక్రమంగా వాడుకోవాలని, డ్రైవర్లకు ఎప్పటికప్పుడు సరైన శిక్షణ అందించాలని సూచించారు. పలు కేసుల్లో నేరస్థులకు శిక్షలు పడేలా కృషి చేసినందుకు గాను కరీంనగర్ జిల్లాలోని అన్ని కోర్టుల్లో పనిచేస్తున్న పబ్లిక్ ప్రాసిక్యూటర్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌లను పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా తీసుకునే చర్యల్లో పోలీసు అధికారులకు గల సందేహాలను వారు నివృత్తి చేశారు.ఈ సమావేశంలో కరీంనగర్ అడిషనల్ డీసీపీ వెంకటరమణ (పరిపాలన), అడిషనల్ డీసీపీ (ఏ.ఆర్.) భీం రావు, ఏసీపీలు శ్రీనివాస్, విజయకుమార్, వేణుగోపాల్, శ్రీనివాస్ జి, సతీష్, వెంకటస్వామి, డిప్యూటీ డైరెక్టర్ ఫర్ ప్రాసిక్యూషన్ డి శరత్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ జె శ్రీరాములు, అడిషనల్ పీపీలు ఏ రాములు, గౌరు రాజిరెడ్డి, పి కుమార స్వామి, కె జాన్సీ, ఏపీపీలు గాయత్రి, జి వీరాస్వామి, ఏ రంజిత్ కుమార్‌లతో పాటు కమిషనరేట్‌లోని ఇతర పోలీస్ ఉన్నత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## బిసి రిజర్వేషన్ బిల్లుకు బీజేపీ వ్యతిరేకం

- టి స్కైలాబ్ బాబు

**సూర్య సిరిసిల్ల టౌన్**



బీసీ బిల్లుకు బిజెపి మోకాలడ్డుతుందని బీసీ ప్రధానమంత్రి అని ప్రగల్భాలు పలికే బిజెపి ఎందుకు పార్లమెంట్ లో బీసీ బిల్లు ప్రవేశ పెట్టడం లేదని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టీ స్కైలాబ్ బాబు డిమాండ్ చేశారు.మంగళవారం సిరిసిల్ల బివై నగర్ అమృత్ లాల్ శుక్ల భవన్ లో సిపిఎం రాజన్న జిల్లా స్థాయి విస్తృత సమావేశం సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్లారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టి స్కైలాబ్ బాబు హాజరైనారు. వారు మాట్లాడుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్ సిరిసిల్లకు వస్తున్నారే తప్ప లక్షలాదిమంది కార్మికులకు వైద్యాన్ని అందించగలిగిన ఈఎస్ఐ హాస్పిటల్ నిర్మాణ పనులు ఎప్పుడు చేపడతారో చెప్పలేకపోతున్నారని,విద్వేషాలు రెచ్చగొట్టే ప్రసంగాలే తప్ప జిల్లా ప్రజల సమస్యల పరిష్కారాలపై శ్రద్ధ లేదన్నారు. బిసి బిల్లు విషయంలో బిజెపి బలహీన వర్గాలకు బద్ధ శత్రువుగా వ్యవహరిస్తుందని,బలహీన వర్గాల పట్ల చిత్తశుద్ధి ఉంటే తక్షణమే పార్లమెంటులో బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో రైతాంగానికి యూరియా కొరత ఏర్పడిందని దీనిపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పర విద్వేషలకు వెళ్లకుండా యూరియా కొరత తీర్చాలని అన్నారు.సిరిసిల్లలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరతను సృష్టించి లబ్ధిదారులను ఇబ్బందులు పెడుతున్నారని అధిక ధరలకు ఇసుకను విక్రయిస్తున్నారని విమర్శించారు. జిల్లాలో 16 ముంపు గ్రామాల ప్రజలు కలిసి మౌలిక సమస్యలు పరిష్కారం కాక నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం కార్యకర్తలు క్షేత్రస్థాయిలో సర్వేలు చేపట్టనున్నట్లు ఆయన వివరించారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జవ్వాజి విమల,కోడం రమణ, మల్లారపు అరుణ్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు గన్నేరం నర్సయ్య,ఎర్రవల్లి నాగరాజు, సూరం పద్మ తదితరులు పాల్గొన్నారు.

## మహానంది అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం

- మల్లేశం యాదవ్, సంతోష్ చారి లను సన్మానించిన నర్మాల గ్రామస్తులు

**సూర్య గంభీరావు పేట**



గంభీరావుపేట మండలం నర్మాల పలువురు గ్రామస్థులు మహానంది అవార్డు గ్రహీతలకు మంగళవారం ఘనంగా సన్మానం చేశారు. హైదరాబాదులో తెలుగు వెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన బొంగు మల్లేశం యాదవ్, మండల కేంద్రానికి చెందిన చేపూరి సంతోష్ చారిలు మహానంది అవార్డులు అందుకున్నారు. ఆదివారం నర్మాల గ్రామస్తులు ఇద్దరిని శాలువాలతో ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో నర్మాల మాజి సర్పంచ్ ఏడబోయిన రాజు, గజాబింకర్ యాదిలాల్, ఆకునూరి రాజేందర్, రాజబోయిన ఆంజనేయులు, గొర్రె కిషోర్, ఆకునూరి వెంకటస్వామి, ఏడబోయిన అనిల్, కూరాకుల మంచేందర్, గొర్రె సుదర్శన్, బండి రాజు, అల్వాల రాజు, ఆకునూరి శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## పోలీస్ జాగిలాలకి ఘనంగా వీడ్కోలు పలికిన సిపి

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో దశాబ్ద కాలంపైగా సేవలు అందించిన పోలీస్ జాగిలాలు డానీ (డాబర్మాన్), టైగర్ (జర్మన్ షెపర్డ్) నేడు ఘనంగా ఉద్యోగ విరమణ చేశాయి. ఈ సందర్భంగా కరీంన గర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ ఆధ్వర్యంలో అస్త్ర కన్వెన్షన్‌లో వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు.డానీ (10 సంవత్సరాలు), టైగర్ (11 సంవత్సరాలు) డాగ్ స్క్వాడ్ విభాగానికి విశేష సేవలందించాయి. ముఖ్యం గా దొంగతనాలు,హత్య కేసులలో ట్రాకర్ డాగ్‌లుగా కీలక పాత్ర పోషించి, పోలీసు శాఖకు ఎంతో సహాయపడ్డాయి. 2014లో టైగర్, 2015లో డానీ పోలీసు శాఖలో చేరాయి.ఉద్యోగ విరమణ పొందుతున్న పోలీస్ జాగిలాలను పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా జాగిలం టైగర్‌కు హ్యాండ్లర్‌గా వ్యవహరించిన కానిస్టేబుల్ మహేందర్, అలాగే జాగిలం డానీకి హ్యాండ్లర్‌గా వ్యవహరించిన కానిస్టేబుల్ జి. మురళిలను కూడా శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ, పోలీస్ శాఖలో జాగిల విభాగం చాలా కీలకమైనదని అన్నారు. నేరస్తులను పట్టుకోవడంతో పాటు, పేలుడు పదార్థాలు, ప్రస్తుతం మత్తు పదార్థాలను గుర్తించడంలో పోలీస్ జాగిలాలు ప్రధాన భూమిక పోషిస్తున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు వెంకటరమణ,భీంరావు,ఆర్.ఐ. రజినీ కాంత్, ఇతర పోలీస్ కమిషనరేట్ అధికారులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి వేడుకలు

- నైవెద్యాలు అమ్మవార్లకి సమర్పించుకున్న భక్తులు

**సూర్య,ముస్తాబాద్**



నాగుల పంచమిని పురస్కరించుకొని పట్టణంలోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.ప్రజలు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు.పట్టణంలోని పెద్దమ్మ ఆలయం, అయ్యప్ప,పోచమ్మ ఆలయాలకు మంగళవారం భక్తులు పోటెత్తారు.అధిక సంఖ్యలో భక్తులు తరలి రావడంతో ఆలయ పరిసరాలు కోలాహలంగా మారాయి.నైవేద్యాలు అమ్మవార్లకుకి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

## ఘనంగా నాగుల చవితి...

- మండల కేంద్రంలోని గంగమ్మ ఆలయం వద్ద పుట్టలో పాలు పోస్తున్న భక్తులు

**సూర్య గంభీరావుపేట**





నాగుల చవితి సందర్భంగా మంగళవారం మండల వ్యాప్తంగా నాగుల చవితి వేడుకలను మహిళలు ఘనంగా జరుపుకున్నారు.నాగుల చవితి రోజు పుట్టలో పాలు పోస్తే అష్టైశ్వర్యాలు చేకూరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. మండల కేంద్రంతో పాటు నర్మాల, దేశాయిపేట లింగన్నపేట కొత్తపల్లి కోళ్ల మధ్య తదితర గ్రామాలలో మహిళలు పుట్టలో పాలు పోసి నాగదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- నర్మాలలో బీజేపీ జెండా ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి

**సూర్య గంభీరావుపేట**



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి అన్నారు. గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలో మండల ప్రధాన కార్యదర్శి తోట్ల మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో బీజేపీ మండల అధ్యక్షుడు కోడె రమేష్ నాయకులతో కలిసి నూతన బీజేపీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు చేసిన సంక్షేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలి అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ అభివృద్ధి కోసం రూ. 12 లక్షల కోట్ల నిధులు మంజూరు చేశారని గుర్తు చేశారు. పదేండ్ల బిఆర్ఎస్,18నెలల కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామ పంచాయితీలలో జరిగిన అభివృద్ధి ఏమీ లేదని ఆరోపించారు. బిజెపికి కార్యకర్తలే బలమని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి అభ్యర్థులు అన్ని స్థానాలలో గెలవాలని, పార్టీ అండ ఎప్పటికి ఉంటుందని అన్నారు. మండలంలో జెడ్పిటిసి ఎంపీటీసీ వార్డు మెంబర్ స్థానాలు బిజెపి కైవసం చేసుకోవాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ రాష్ట్ర మోర్చా అధికార ప్రతినిధి కొక్కు దేవేందర్ యాదవ్, స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా కన్వీనర్ పొన్నాల తిరుపతిరెడ్డి జిల్లా అధికార ప్రతినిధిలు దేవసాని కృష్ణ, గడ్డమీది ప్రసాద్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి విగ్నేష్ మాజీ మండలాధ్యక్షుడు గంట అశోక్, నాయకులు డా.సత్యనారాయణ,నాగరాజు గౌడ్, ఎల్లం రాజు, దేవేందర్ రమేష్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా నాగుల పంచమి వేడుకలు

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండల వ్యాప్తంగా నాగుల పంచమి వేడుకలు భక్తిశ్రద్ధలతో ముగిశాయి. మహిళలు, సాంప్రదాయ దుస్తుల్లో ఆలయాలను సందర్శించి పుట్టల వద్ద పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. నిజామాబాద్ ఎల్లమ్మ దేవాలయంతో పాటు మండలంలోని పలు గ్రామాల దేవాలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. పంచమి సందర్భంగా పూజారులు ప్రత్యేక అభిషేకాలు, ఆరాధనలు నిర్వహించారు.నాగ దేవతల విగ్రహాల వద్ద పూజలు చేశారు.



## ఒకే ఒక్కడు..... 20 వేల మొక్కలు...

# దేశంలో మరెక్కడ నమోదు కాని విశిష్టమైన రికార్డు

-పర్యావరణంపై అభిమానంతో 20 వేల మొక్కలు నాటి అరుదైన మైలురాయిని దాటిన సింగరేణి సీఎండీ నేనావత్ బలరాం నాయక్
- తన పుట్టిన రోజున 225 మొక్కలను స్వయంగా నాటి దేశంలోనే రికార్డు సృష్టించిన చైర్మన్
- విశ్వగురు ఫౌండేషన్ ద్వారా వరల్డ్ రికార్డు నమోదు
- సొంతగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని 2019 జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా కొత్తగూడెంలో ప్రారంభించిన చైర్మన్
-12 ఏరియాల్లో 56 చోట్ల పెద్ద ఎత్తున మొక్కలు నాటిన చైర్మన్
- 35 చోట్ల మినీ వనాలుగా పెరుగుతున్న మొక్కలు
- ఇప్పటికే తన పర్యావరణహిత చర్యలకు పలు అవార్డులు అందుకున్న సింగరేణి చైర్మన్
- కార్మికులు, అధికారులు, యూనియన్ నాయకుల ప్రజాప్రతినిధుల నుంచి ప్రశంసల జల్లు




**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ చైర్మన్ మరియు ఎండీ నేనావత్ బలరాం నాయక్ తాను ఆరేళ్ల క్రితం చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమం కొనసాగింపుగా మంగళవారం నాడు తన పుట్టినరోజు సందర్భంగా మరో 225 మొక్కలు నాటి తానొక్కడే 20 వేల మొక్కలను నాటిన అరుదైన మైలురాయిని అధిగమించి ప్రపంచ రికార్డు సృష్టించారు. కొత్తగూడెం ఏరియాలో జీకే ఓపెన్ కాస్ట్ కు సమీపంలో మంగళవారం ఉదయం ఆయన ఏక బిగిన 225 మొక్కలను స్వయంగా నాటి నీరు పోశారు. పర్యావరణకు మేలు చేసే ఈ అరుదైన సందర్భాన్ని ప్రముఖ అంతర్జాతీయ సంస్థ అయిన విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధులు వీక్షించారు. అనంతరం జరిగిన సభా వేదిక పైన సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్ కు సర్టిఫికెట్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ పత్రాన్ని అందజేశారు. పర్యావరణ హితం కోరి 20 వేల మొక్కలను స్వయంగా నాటి వాటిని మినీ వనాలుగా పెంచడం ప్రపంచంలోనే ఒక అరుదైన రికార్డు గా భావిస్తూ ఈ వరల్డ్ రికార్డ్స్ పత్రాన్ని అందజేస్తున్నట్లు విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ మేనేజింగ్ డైరెక్టర్ సత్య ఓలు రాంబాబు పేర్కొన్నారు. సివిల్ సర్వీసెస్ అధికారుల్లో ఇలాంటి ఘనతను దక్కించుకున్నది సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్ అని కొనియాడారు. ఈ సందర్భంగా చైర్మన్ నేనావత్ బలరాం నాయక్ మాట్లాడుతూ చిన్నతనం నుంచి తనకు మొక్కలు నాటడం పై ఎక్కువ ఆసక్తి ఉండేదని, సింగరేణికి వచ్చాక ఒక రెండు ఎకరాల స్థలంలో మొక్కలు నాటాలని మొదట అనుకున్నప్పటికీ, ఆ తర్వాత సంస్థ చేపట్టిన పర్యావరణ కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకొని సింగరేణి లోని అన్ని ఏరియాల్లోనూ తాను మొక్కలు నాటానని, 35 ప్రదేశాలలో తాను పెద్ద మొత్తంలో నాటిన మొక్కలు మినీ అడవులుగా రూపుదిద్దుకోవడం, అందులో పశుపక్షాదులు చేరడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ క్రమంలో తాను ఈరోజు చేరుకున్న 20 వేల మొక్కల అరుదైన రికార్డును తన తల్లిదండ్రులకు, సింగరేణి కార్మికులకు అంకితం చేస్తున్నట్లు ప్రకటించారు. పర్యావరణం ప్రమాదంలో పడిన నేపథ్యంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, వాటిని పెంచాలని, అది బాధ్యతగా స్వీకరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాక్ ఫర్ వాటర్ సంస్థ హైదరాబాద్ కు చెందిన ప్రముఖ పర్యావరణహిత స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ... సింగరేణి సంస్థ చైర్మన్ నేనావత్ బలరాం నాయక్ పెద్ద ఎత్తున మొక్కలు నాటడం తో పాటు సింగరేణి వ్యాప్తంగా భూగర్భ జలాలకు పెంపుదలకు చేపట్టిన నీటి బిందువు జలసింధువు కార్యక్రమంలో 62 చెరువులు నిర్మించడం కూడా ఒక గొప్ప పర్యావరణహిత చర్యగా ప్రశంసలు కురిపించారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు, ఎల్వీ సూర్యనారాయణ, కొప్పుల వెంకటేశ్వర్లు, గౌతమ్ పోట్రు, జనరల్ మేనేజర్ (కో-ఆర్డినేషన్) ఎస్ డీఎం సుభాని, కొత్తగూడెం జీఎం షాలెం రాజు, జీఎం(ఎన్విరాన్మెంట్) సైదులు, గుర్తింపు సంఘం నాయకులు జక్కుల గట్టయ్య, ప్రాతినిధ్య సంఘం నాయకులు ఎండీ.రజాక్, అధికారుల సంఘం నాయకులు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



## అసాధారణం..అనితర సాధ్యం సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్ వృక్ష మహా యజ్ఞం :-

మహబూబ్ నగర్ జిల్లాలో ఒక మారుమూల తిరుమల గిరి గ్రామంలో జన్మించి, చిన్నతనం నుంచి పేదరికంలో అనేక కష్టాలను ఎదుర్కొని పై స్థాయికి ఎదిగిన సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్ పర్యావరణ పట్ల తనకు గల అభిమానంతో మొక్కలు నాటడాన్ని ఒక ఇష్టమైన కార్యక్రమంగా చేపట్టారు. 2019 జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా 108 మొక్కలను కొత్తగూడెం బంగ్లోస్ ఏరియాలో నాటి తన వృక్ష మహా యజ్ఞాన్ని ప్రారంభించారు. అనంతరం సింగరేణి లోని మొత్తం 12 ఏరియాల్లో 56 ప్రదేశాలలో ఆయన విస్తృతంగా మొక్కలు నాటారు. సంస్థలో ఉన్నతాధికారి గా ఉంటూ, తన విధులలో తలమునకలై ఉన్నప్పటికీ పర్యావరణ పట్ల ప్రేమతో ఆయన మొక్కలు నాటడానికి సమయాన్ని కేటాయిస్తూ ప్రతి పర్యావరణ దినోత్సవం, పండుగలు, ముఖ్యమైన దినాలలో ఆయన మొక్కలు నాటారు. ప్రతి చోటా కనీసం 50 మొక్కలు నుండి గరిష్టంగా 1,250 మొక్కలను తాను ఒక్కడే ఏక దిగిన నాటుతుండేవారు. మొక్కలు నాటే సందర్భంలో ఆయన ఇతరుల సహకారం తీసుకునేవారు కాదు. సాధారణంగా ఉన్నత స్థాయి అధికారులు మూడు నాలుగు మొక్కలు నాటి అనంతరం సందేశాలు ఇచ్చి వెళ్లిపోవడం మనం గమనిస్తాం. కానీ నేనావత్ బలరాం నాయక్ అన్ని మొక్కలు తానే నాటడం ఒక అరుదైన విశేషం. రామగుండం-3 ఏరియాలోని ఓపెన్ కాస్ట్ బర్డన్ డంపు పై 2019 సెప్టెంబర్ 15 న 1,251 మొక్కలను తాను ఒక్కడే నాటి రికార్డు సృష్టించారు. అలాగే శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ గని బర్డన్ డంపు పై 1,237 మొక్కలను నాటి హై రేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ వారి ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. శ్రీరాంపూర్ గీతా మందిర్ సమీపంలో 1,006 మొక్కలు, భూపాలపల్లిలో ఓల్డ్ నర్సరీ వద్ద 600 మొక్కలు థౌసండ్ క్వార్టర్స్ ఎదురుగా 626 మొక్కలు, మణుగూరు ఓపెన్ కాస్ట్ కు సమీపంలో 440 మొక్కలు ఇలా ప్రతి ఏరియాలో మొక్కలు నాటి వనాలను సృష్టించారు. ఆయన నాడు నాటిన మొక్కలు నేడు చిన్నపాటి అడవులుగా పెరుగుతూ పశుపక్షాదులు ఆకర్షిస్తున్నాయి. తన స్వగ్రామమైన తిరుమలగిరిలో కూడా 416 మొక్కల్ని ఆయన నాటారు. ఆదిలాబాద్ దుర్గ కాలనీలో, న్యూఢిల్లీలోని ఒక పార్క్ లో, ఒడిశా రాష్ట్రంలోని నైనీ బొగ్గు బ్లాక్ వద్ద, ఆస్ట్రేలియాలో ఇంకా ఇతర ప్రాంతాల్లో కూడా ఆయన మొక్కలు నాటడం జరిగింది.




## జియో ట్యాగింగ్ ద్వారా మొక్కల పెరుగుదల పర్యవేక్షణ:-

సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్ తాను మొక్కలు నాటిన 40కి పైగా ప్రదేశాలకు జియో ట్యాగింగ్ చేయడం మరో గొప్ప విశేషం. కేవలం మొక్కలు నాటి వదిలివేయడం కాకుండా తాను మొక్కలు నాటిన ప్రదేశాలను జియో జియో ట్యాగింగ్ చేయడం ద్వారా నిత్యం ఆ మొక్కలు ఏ విధంగా పెరుగుతున్నాయి అనేది నేనావత్ బలరాం నాయక్ నిత్యం పర్యవేక్షిస్తుంటారు. చనిపోయిన మొక్కలు స్థానంలో కొత్త వాటిని నాటడం వల్ల ఆయన నాటిక మొక్కలు 90% పాదుకొని నేడు వృక్షాలుగా ఎదుగుతున్నాయి. తన మొక్కలు నాటే కార్యక్రమాన్ని 20వేల వద్ద ముగించడం లేదని ఇకపై కూడా మొక్కలు నాటే కార్యక్రమం కొనసాగిస్తూనే ఉంటానని, ప్రతి ఒక్కరూ ఇదే తరహాలో మొక్కలు నాటుతూ పర్యావరణ. పెంపుదలకు కృషి చేయాలని నేనావత్ బలరాం నాయక్ పిలుపునిచ్చారు.

## రాష్ట్ర మంత్రులు కోమటి రెడ్డి, కొండా సురేఖ, సీతక్క అభినందనలు:-

సింగరేణి సీఎండీ నేనావత్ బలరాం నాయక్ స్వయంగా 20 వేల మొక్కలు నాటి ప్రపంచ రికార్డును సృష్టించడంపై రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కొండా సురేఖ, సీతక్క సోషల్ మీడియా వేదికగా అభినందనలు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ నాయకత్వానికి గొప్ప ఉదాహరణ, అర్థవంతమైన కార్యాచరణ ద్వారా ప్రతి ఒక్కరిలో స్ఫూర్తి నింపే ప్రయత్నమని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవ ఉద్యమంలో ఉత్సాహంగా పాల్గొంటున్న సింగరేణిని ప్రశంసించారు. అలాగే సింగరేణిలోని గుర్తింపు, ప్రాతినిధ్య, అధికారుల సంఘ నాయకులు, ఉద్యోగులంతా దీనిపై తమ హర్షం వ్యక్తం చేశారు.



# గుర్తింపు సంఘం ప్రతినిధులతో స్ట్రక్చర్డ్ సమావేశం

## - సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని హామీ ఇచ్చిన జీఎం లలిత్ కుమార్

**సూర్య-గోదావరిఖని:**



సింగరేణి కాలరీస్ రామగుండం ఏరియా-1 అధికారులు మంగళవారం గుర్తింపు కార్మిక సంఘం ప్రతినిధులతో ఇక్కడి జీఎం కార్యాలయంలో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించారు. ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ స్ట్రక్చర్డ్ సమావేశంలో గుర్తింపు సంఘం ప్రతినిధులు వివిధ సమస్యల ను అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. మెడికల్ అన్ ఫిట్ అయిన కార్మికుల పిల్లలకు బేసిక్ ఇనిషియల్ ట్రైనింగ్ కోసం ఇక్కడి ఎం.వి.టి.సి కి 5 ఏరియాల నుండి పంపుతున్నారు. దీనివల్ల కార్మికుల పిల్లలతో పాటు కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ కార్మికులు కూడా బ్యాచీల వారిగా ట్రైనింగ్ ఇవ్వడం వల్ల ఐదు నుండి ఆరు నెలల సమయం పడుతుందని, ఎల్లందు, కొత్తగూడెం, మణుగూరు కార్మికుల పిల్లలకు ట్రైనింగును కొత్తగూడెం రీజియన్ లో ఇచ్చే విధంగా యాజమాన్యం తగు చర్యలు తీసుకోవాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ఆర్జీ-1 ఏరియాలో పనిచేస్తున్న కార్మికులు వారు పదవి విరమణ రోజున యాజమాన్యం గనులు, డిపార్ట్మెంట్ లపై సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేస్తుందని, కానీ ఇట్టి కార్యక్రమంలో పాల్గొనడానికి వారి కుటుంబ సభ్యులు, తోటి కార్మికులు వస్తే వారు కూర్చోవడానికి కుర్చీలు సరిపోక నిలుచుంటూ అసౌకర్యానికి గురువుతున్నారని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని సూచించారు. ఏరియా వర్క్ షాప్ లో పనిచేస్తున్న మహిళా కార్మికులకు మరుగుదొడ్లు సరిగా లేక ఇబ్బందులు పడుతున్నారని, వాటిని రిపేర్ చేయించి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. అదేవిధంగా స్క్రాప్ మెటీరియల్ వర్క్ షాప్ లో కుప్పలు కుప్పలుగా పడి ఉండడం వల్ల కార్మికులు అసౌకర్యానికి గురవుతున్నారని, స్క్రాప్ మెటీరియల్ ను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. పదవి విరమణ చేసిన కార్మికులు, ఇతర ప్రాంతాలకు బదిలీ అయిన కార్మికులకు యాజమాన్యం అలాట్మెంట్ చేసిన క్వార్టర్లను కంపెనీకి అప్పజెప్పడానికి క్వార్టర్ సెక్షన్ వస్తే క్వాటర్ల పక్కన ఉన్న షెడ్లను తొలగిస్తే క్వార్టర్ ను తీసుకుంటామని చెప్తూ నెలల తరబడి కార్మికులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదని చెప్పారు. క్వార్టర్ల పక్కన ఉన్న షెడ్లకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం పట్టాలు ఇవ్వడం జరిగిందని, ఇంటి పనులు సైతం వారు చెల్లిస్తున్న క్రమంలో ఆ షెడ్లతో సంబంధం లేకుండా వారి క్వార్టర్స్ వాపస్ తీసుకొని వారికి క్వార్టర్ వెకేషన్ సర్టిఫికెట్లు జారీ చేస్తే పదవీ విరమణ చేసిన వారికి టెర్మినల్ బెనిఫిట్స్ పొందే అవకాశం కల్పించాలని సూచించారు. బదిలీ అయిన కార్మికులకు ఇతర ఏరియాల్లో క్వార్టర్స్ పొందే అవకాశం ఉంటుంది వారి సమస్యలను కాలయాపన చేయకుండా పరిష్కరించాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ఆర్జీ-1 సర్ఫేస్ లో డిసిగ్నేషన్ల వారిగా ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, దీంతో డిప్యూటేషన్ లు తగ్గి సీనియర్ కార్మికులకు న్యాయం జరుగుతుందని చెప్పారు. జిడికె-1 ఇంక్లైన్ లో గిరిమిట్లు నాసిరకంగా వస్తున్నాయని అవి సరిగ్గా పనిచేయడం లేదని, వీటికి బదులుగా బోస్ కంపెనీకి చెందిన డ్రిల్ మిషన్స్ విత్ బ్యాటరీ, రోప్ కట్టర్ మిషన్ కొత్తవి తెప్పించాలని సూచించారు. శ్రీరాంపూర్ ఏరియాలో ఉన్న పాలిటెక్నిక్ కాలేజీకి గోదావరిఖని నుండి దాదాపు 30 మంది విద్యార్థులు రవణ సౌకర్యం సరిగ్గా లేక ఇబ్బందులు పడుతున్నారని, వారికి బస్సు సౌకర్యం కల్పించాలని గుర్తింపు సంఘం నాయకులు కోరారు. గోదావరిఖని పట్టణం పవర్ హౌజ్ కాలనీలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ క్రీడా మైదానంలో (శివాలయం ప్రక్కన) చెత్తాచెదారం తొలగించి, క్రీడాకారులకు, వాకర్స్ కు ఉపయోగపడే విధంగా క్రీడా మైదానాన్ని అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.జిడికె-11 ఇంక్లైన్ లో 2 డిప్ చైర్ లిఫ్ట్ సిస్టం పనులు 39 లెవెల్, 41 లెవెల్ కర్వ్ రావడం వలన, కర్వ్ స్టేషన్ మెటీరియల్ లేక ఎరెక్షన్ పనులు అగిపోయి ఆలస్యం అవుతున్న విషయాన్ని అధికారులు గుర్తించాలని కోరారు. పని స్థలాలు దూరంగా ఉండటం వల్ల కార్మికులు చాలా ఇబ్బంది పడుతున్నారని, వెంటనే కర్వ్ స్టేషన్ మెటీరియల్ తెప్పించి త్వరగా మ్యాన్ రైడింగ్ చైర్ లిఫ్ట్ సిస్టం నడిపించాలని, అదేవిధంగా జిడికె-11వ ఇంక్లైన్ లో రూఫ్ సపోర్ట్ చేసే బోల్టర్ మిషన్ల కాలపరిమితి ముగిసినందున, ఎన్నిసార్లు రిపేర్ చేసిన పని చేయడం లేదని, రూఫ్ బోల్టర్లు తెప్పించగలరని విజ్ఞప్తి చేశారు. ఓసిపి-5 లో 2 వీలర్, 4 వీలర్ వాహానాల పార్కింగ్ కోసం షెడ్ లేదని, కార్మికుల వాహానాలు ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ తరచు రిపేరు లకు గురికావడం వల్ల కార్మికులు పార్కింగ్ షెడ్ లేక ఇబ్బందులు పడుతున్నారని, వాహానాల కోసం పార్కింగ్ షెడ్ ఏర్పాటు చేయాలి, అదేవిధంగా స్టేజి ఎదురుగా ఓపెన్ షెడ్ నిర్మించాలని సూచించారు. వీటిపై జీఎం సానుకూలంగా స్పందిస్తూ గుర్తింపు సంఘం ప్రతినిధుల సూచనలు పరిగణలోకి తీసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, ఏఐటియుసి నాయకులు అరెల్లి పోషం, మహేష్, అశోక్, వెంకట రెడ్డి, సిద్దమల్ల రాజు, మల్లిఖార్జున్ మరియు పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, అధికారులు చిలక శ్రీనివాస్, డి.రమేష్, ఆంజనేయులు, రమేష్, జితేందర్ సింగ్, ధనలక్ష్మి బాయి, అంబిక, వసంత కుమార్, వేణు, హన్మంత రావు, ఫిరోజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా VIVO X FOLD 5 మొబైల్ ప్రారంభం

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ పట్టణంలోని టూ టౌన్ ఏరియాలోని ఎస్ మొబైల్ స్టోర్ లో భారతదేశపు నెంబర్ వన్ గా నిలిచిన వివో కంపెనీ లోని కొత్త మోడల్ అయిన సరికొత్త టెక్నాలజీతో X FOLD 5 మొబైల్ ను గురువారం ఘనంగా లాంచింగ్ చేశారు. ఈ లాంచింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వివో చైనీస్ జేరు, యార్క్ నిర్వాహకులు కే.భాస్కర్ ఎస్.వికాస్ రావు హాజరై వారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం ఎస్ మొబైల్ షాప్ యాజమాన్యం పులి ప్రవీణ్ గౌడ్, వివో విబిఎ షాబాజ్ ఖాన్ లు మాట్లాడుతూ లక్ష 50 వేల (150 కే) బడ్జెట్లో మొదటిసారి టెక్నాలజీతో భారతదేశపు అతిపెద్ద డిస్ప్లే సైజు ఉన్న ఫోల్డ్, 6000 ఎమ్ హెచ్ బ్యాటరీ, డ్యూయల్ సెల్, లాస్ట్ చార్జ్, జైస్ సోనీ ఐమాక్స్ 100 జూమ్ కెమెరా ఇలా ఎన్నో ఫ్యూచర్లు ఉన్నాయని వారు తెలిపారు. అలాగే తమ దగ్గర మొబైల్ కొన్న ప్రతి కస్టమర్ కి వన్ ప్లస్ వన్, రెండు సంవత్సరాల వారంటీ, 24 నెలల జీరో డౌన్ పేమెంట్, జీరో ఇంట్రెస్ట్ సువిధంగా కొనే అవకాశం,10 శాతం తక్షణ తగ్గింపు, క్రెడిట్ కార్డు ద్వారా వివో వీషీల్డ్ తో 70 శాతం తగ్గింపు ఇలా మరెన్నో అద్భుతమైన ప్రత్యేక ఆఫర్లు, గొప్ప బహుమతులు అందుబాటులో ఉన్నాయని, ఇలాంటి గొప్ప అవకాశాన్ని కస్టమర్లు సద్వినియం చేసుకోవాలని కోరారు.ఈ మొబైల్ లాంచింగ్ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూషన్ సయ్యద్ యాసిన్, ఎన్.నరేష్ కుమార్, కే మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## నవోదయ ప్రవేశ పరీక్ష దరఖాస్తు గడువు పొడిగింపు

**సూర్య, చొప్పదండి**




పీఎం శ్రీ స్కూల్ జవహర్ నవోదయ విద్యాలయం చొప్పదండి 6వ తరగతి ప్రవేశ పరీక్షకు దరఖాస్తు గడువు ఆగస్టు 13 వరకు పొడిగించినట్లు ప్రిన్సిపాల్ మంగతుయారు తెలిపారు.అప్లై చేసుకునే గడువు మొదట జులై 29 వరకు ఉండేది.అయితే దరఖాస్తు గడువు పొడిగిస్తూ తాజా గా కేంద్ర విద్యాలయ సమితి మంగళవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.ఈ పొడిగింపు అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని దరఖాస్తు చేసుకోని వారు అప్లై చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## ఆన్ లైన్ పత్రికా విలేఖరిపై కేసు నమోదు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల రూరల్ మండలం పొలాసకు చెందిన కుర్మ రమేష్ అనే ఆన్ లైన్ పత్రికా విలేఖరిపై జగిత్యాల జిల్లా రవాణా శాఖలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న నక్క సంపూర్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్టు జగిత్యాల రూరల్ ఎస్ఐ సదాకర్ తెలిపారు. నిందితుడు అతనికి తెలిసిన వారికి మోటర్ డ్రైవింగ్ స్కూల్ లైసెన్స్ ఇప్పించే విషయంలో ఎలాంటి డాక్యుమెంట్స్ లేకుండా డ్రైవింగ్ స్కూల్ లైసెన్సు ఇప్పియాలని బయభ్రాంతులకు గురిచేస్తూ, నెలకు లక్ష రూపాయలు నాకు ఇవ్వాలని, లేనిచో తప్పుడు వార్తలు రాస్తూ, మిమ్మల్ని ఇబ్బందులకు గురిచేస్తానని బెదిరించి, డిటివో, సీనియర్ అసిస్టెంట్ విధులకు ఆటంకం కలిగించి, భయభ్రాంతులకు గురిచేస్తు కులం పేరుతో దూషించినందుకు ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి తదుపరి విచారణ నిమిత్తం జగిత్యాల డిఎస్పి డి.రఘుచందర్ తాటిపల్లిలోని ఆర్టీవో ఆఫీసులో విచారణ చేశారన్నారు.

## గంజాయి ముఠా పట్టివేత

### - కరీంనగర్ రూరల్ సీఐ ఏ.నిరంజన్ రెడ్డి

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ రూరల్ పోలీసులు గంజాయి ప్యాకెట్లను అక్రమంగా తరలిస్తున్న నలుగురు సభ్యుల ముఠాను పట్టుకున్నారు.మంగళవారం ఇన్స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎస్ఐ లక్ష్మిరెడ్డి నేతృత్వంలో ఇరుకుల్ల వద్ద జరిగిన తనిఖీల్లో, మోటార్సైకిళ్లపై వేగంగా పరిగెత్తుతున్న నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వాహనాల్లోని కవర్లలో 2.30 కిలోల నిషేధిత గంజాయి బయటపడింది. అదనంగా 4 మొబైల్ ఫోన్లు, 2 మోటార్సైకిళ్లు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన వారిలో కరీంనగర్ రూరల్ మండలం ముగ్దంపూర్ గ్రామానికి చెందిన బుర్ర వంశీ (22),దుర్గం హరికృష్ణ (22), సుల్తానాబాద్ మం డలం పూసల గ్రామానికి చెందిన పూసలసాయి (21),ఓ జువెనైల్ బాలుడు ఉన్నారు.ఈ గంజాయిని భద్రాచలం సమీప అడవుల్లోని చింతూరు శివారులో కొనుగోలు చేసి, కరీంనగర్ పరిసర ప్రాంతాల్లో విక్రయించేందుకు తీసుకువస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. నిందితులపై కేసు నమోదు చేసి, కోర్టులో హాజరుపరిచారు.

## మైనర్ బాలిక పై అత్యాచారం. నిందితునికి 10 సంవత్సరాల జైలు శిక్ష, 5000 రూపాయల జరిమానా

### - నేరం చేసి ఎవరూ తప్పించుకోలేరు

### - జిల్లా ఎస్పి అశోక్ కుమార్



**సూర్య జగిత్యాల**

పెళ్లి చేసుకుంటానని వెంటపడి, మాయ మాటలు చెప్పి మైనర్ బాలికపై అత్యాచార%శీ% చేసిన ఘటనలో నిందితుడికి ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ అండ్ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి నారాయణ 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, 5000 రూపాయల జరిమాన విదిస్తూ తీర్పునిచ్చారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ధర్మపురి పోలీస్ స్టేషన్ పరిదిలోనికి చెందిన మైనర్ బాలికను నిందితుడు సంపంగి మహేష్ (27) అనే వ్యక్తి ప్రేమిస్తునను, పెళ్లి చేసుకుంటాను అని వెంటపడి, ఆమెకు మాయ మాటలు చెప్పి అత్యాచార%శీ% చేసిన ఘటనలో నిందితుడిపై ఫోక్సో చట్టం కింద సెప్టెంబర్ 14, 2022రోజున ధర్మపురి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగింది. ఈ యొక్క కేసును దర్యాప్తు చేసిన ఇన్స్పెక్టర్ కోటేశ్వర్ , ఎస్.ఐ కిరణ్ కుమార్ లు కోర్టు కి ఆధారాలు సమర్పించగా పిపి కోర్ట్ డ్యూటీ అధికారులు సాక్షలను ప్రవేశ పెట్టగా సాక్షులను విచారించిన న్యాయమూర్తి నారాయణ నిందితుడికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, 5000 రూపాయల జరిమాన విదిస్తూ తీర్పు నిచ్చారు.ఈ సందర్బంగా ఎస్పి మాట్లాడుతూ సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించు కోలేరని పోలీసులు ప్రాసిక్యూషన్, వ్యూహంతో న్యాయ విచారణ, న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు. పై కేస్ లో నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన పీ.పీ మల్లేశం గౌడ్ , ఇన్స్పెక్టర్ కోటేశ్వర్ , ఎస్.ఐ కిరణ్ కుమార్ ,%జమీా% ఎస్.ఐ శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ శ్రీధర్ , రాజు లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

## నవోదయలో రీజినల్ లెవెల్ ఖో ఖో పోటీలు ప్రారంభం

**సూర్య, చొప్పదండి**



33వ హైదరాబాద్ రీజియన్ ఖో ఖో పోటీలు జవహర్ విద్యాలయ చొప్పదండిలో మంగళవారం ప్రారంభమయ్యాయి.ఈ పోటీలకు దక్షిణ భారతదేశంలోని కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, కేరళ, తెలంగాణ రాష్ట్రాల నుంచి 77 జవహర్ నవోదయ విద్యాలయాల విద్యార్థులు 529 మంది ఈ పోటీలో పాల్గొంటున్నారు.ఈ పోటీలు ముఖ్యంగా అండర్ 14 అండర్ 17 అండర్ 19 బాలురు,బాలికలకు నిర్వహించబడతాయని, మూడు రోజులపాటు ఈ పోటీలు జరుగుతాయని ప్రిన్సిపాల్ పి. మంగతుయారు తెలిపారు.ఈ పోటీలను కోకో ఉమెన్స్ టీం వరల్డ్ కప్ కోచ్ నరేష్ ప్రారంభించి మాట్లాడుతూ విద్యార్థులకు ఆటలు చాలా ముఖ్యమని చదువుతోపాటు ఆటల్లో కూడా మంచి ప్రావీణ్యం పొంది భవిష్యత్తులో తమ ఆశయాలను నెరవేర్చుకోవచ్చని తెలిపారు.తాను కూడా రెసిడెన్షియల్ స్కూల్లో చదివి ప్రాథమిక స్థాయి నుంచి కోచ్ స్థాయి వరకు ఎదిగానని చెప్పారు.ఈ కార్యక్రమంలో రుక్మాపూర్ సైనిక్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీకాళహస్తి, హెూస్ట్ ప్రిన్సిపల్ పీ మంగతాయారు, కరీంనగర్ కోకో అసోసియేషన్ సభ్యులు, తెలంగాణ కోకో అసోసియేషన్ రిఫరిష్ బోర్డ్ కన్వీనర్ వంగపల్లి సూర్య ప్రకాష్,పీఎం శ్రీ స్కూల్ జవహర్ నవోదయ విద్యాలయ పి ఈ టి లు వేణుగోపాల్, రాధిక, తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్ కర్ణాటక, కేరళ రాష్ట్రాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాష్ట్రమంతా పండుగలా రేషన్ కార్డుల పంపిణీ

## - పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వకుండా గోస పెట్టింది బిఆర్ఎస్ ప్రభుత్వం

## - గంగాధర మండలంలో 5515 రేషన్ కార్డులు పంపిణీ - ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య గంగాధర**

దశాబ్ద కాలం తర్వాత కొత్త రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టి ప్రజల కళ్ళల్లో ఆనందం నింపి చొప్పదండి శాసనసభ్యుడు మేడిపల్లి సత్యం అన్నారు. గంగాధర మండలం లోని ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన కొత్త రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమానికి కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేల సత్పతి తో కలిసి హాజరై మాట్లాడుతూ గత 10 ఏళ్లలో ఇప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదని, బిఆర్ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వకపోవడంతో చాలామంది ప్రజలు పథకాలకు దూరమైనారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ%శీ% లో సామాన్య ప్రజలు కడుపునిండా భోజనం చేయాలన్న సదుద్దేశంతో ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టిందన్నారు. ఉచిత విద్యుత్ ను అందజేస్తూ ఒక్కో కుటుంబానికి రూ.వేయి నుండి రెండు వేలు వరకు లబ్ధి చేకూరేలా చేస్తోందన్నారు..గత పది ఏళ్లలో అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం పేదవారికి ఒక్క ఇంటిని కూడా ఇవ్వలేదు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడాదిన్నరలోనే చొప్పదండి నియోజకవర్గం లో 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చాము. రానున్న మూడున్నర ఏళ్లలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చేలా కృషి చేస్తాము.గత ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్



వరిస్తే ఉరి అని చెప్పాడు, ధాన్యం కొనుగోలు కేంద్రాలను బందు చేస్తామన్నాడు.నేడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామ గ్రామాన కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధరకే వడ్లు కొనుగోలు .చొఇస్తున్నామన్నారు. చొప్పదండి నియోజకవర్గం వరప్రదాయని నారాయణపూర్ రిజర్వాయర్ ను పూర్తి చేయడంతో పాటు, కుడికాలువ నిర్మాణాన్ని పూర్తిచేసి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తాం.చొప్పదండి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం.జిల్లా కలెక్టర్ పమేలసత్పత్తి పనితీరు గొప్పగా ఉందని,జిల్లాలో వినూత్న కార్యక్రమాలు చేపడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అభినందనలు అందుకున్నారన్నారు. ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేయించుకొని మధ్యతరగతి ప్రజలకు మనోధైర్యాన్ని కల్పించారన్నారు.

- జిల్లా కలెక్టర్ పమేల సత్పత్తి మాట్లాడుతూ గత కొంత కాలంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ నిలిచిపోయిందని అన్నారు.ప్రజలు రేషన్ కార్డులు కావాలని అడిగి అలసిపోయారని. అధికారుల దగ్గర కూడా చెప్పడానికి సమాధానం లేకపోయిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.జిల్లాలోని 15 మండలాల్లో 78,500 కొత్త కార్డులు, చేర్పులు రేషన్ కార్డులు వచ్చాయన్నారు జిల్లాలో అత్యధికంగా గంగాధర మండలంలో 5515 రేషన్ కార్డులు మంజూరు అయ్యాయని అన్నారు. రేషన్ కార్డులతో పాటు ప్రభుత్వం సన్న బియ్యం అందజేస్తుండడంతో పేద మధ్య తరగతి ప్రజలకు లాభం చేకూరుతుందని అన్నారు..గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అన్నారు..ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి , సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, ఎమ్మార్వో అనుపమ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దుబ్బాసి బుచ్చయ్య,రామిడి రాజిరెడ్డి,బుర్గ గంగన్న, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, అజయ్ రావు, తోట సంధ్య,రోమాల రమేష్, సత్తు కనుకయ్య,కర్ర విద్యా సాగర్ రెడ్డి, గుజ్జుల బాపు రెడ్డి గంగాధర సుదర్శన్,రాచమల్ల భాస్కర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ముచ్చ శంకర్, చందు, వంగల శ్రీనివాస్,మంత్రి మహేందర్, పానుగంటి సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిఅండ్ఎండి నేనావత్ బలరాం జన్మదిన వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ ఆర్జీ-3, ఏపిఎ డివిజన్ లలో సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఓసీపీ-1,2 ప్రాజెక్ట్ లలో, అడ్రియాల గని పై, ఇతర ఏరియాలలో ఉద్యోగులు కేక్ లు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. సింగరేణి ఎస్టీ,ఎస్సీ, బీసీ ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో గవర్నమెంట్ హాస్పిటల్ లో సీఎండీ బలరాం నాయక్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి బీసీ ఉద్యోగుల సంఘం నాయకులు ప్రకాష్, వెంకటేశ్వర్లు,అశోక్, శ్రీనివాసరాజు,ఎస్టీ అసోసియేషన్ నుంచి ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు గోళ్ల రమేష్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూక్యా కృష్ణమూర్తి,డిప్యూటీ జనరల్ సెక్రటరీ బొర్రా రాంబాబు,వర్కింగ్ ప్రెసిడెంట్ సాయి పవన్ నాయక్, మాలోత్ క్రిష్ణ,బాలు,రాజు మరియు ఎస్సీ అసోసియేషన్ నాయకులు కె.మధు బాబు, ఇడుపులపాటి సుధీర్, అల్లీ ప్రకాష్,మధు క్రిష్ణ, హరీష్ తదితరులు పాల్గొన్నారు. రామగిరి మండలం సెంటినరీ కాలనీ ప్రైమరీ స్కూల్ లో సింగరేణి రథసారథి నునావత్ బలరాం బర్త్ డే సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్స్ పంచి పిల్లలకు పెన్నులు నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో ఆర్జీ-3 ఉపాధ్యక్షుడు ఆకునూరి బాలంకూస్, శనగరపు పోచయ్య, తదితరులు పాల్గొన్నారు. సింగరేణి యువబలగం ఆధ్వర్యంలో సిఎండి బలరాం పుట్టినరోజు సందర్భంగా ఆర్జీ-3 డివిజన్ ఓసిపి-2 ప్రాజెక్ట్ డంప్ యార్డు గుట్టపైకి 500 అడవి చెట్ల జాతి విత్తనాలు,పండ్లు మరియు కూరగాయల విత్తనపు బంతులు విసిరివేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మేకల మారుతి యాదవ్, బుడిగే క్రాంతి,పాశం శ్రీనివాస్ రెడ్డి,సంధి శ్రీనివాస్ రెడ్డి, బోయినపల్లి శ్రీకాంత్ రావు, మండ సురేష్,గౌడ సత్తన్న,కోమకుల శ్రీనివాస్, తిరుమల్, పురుషోత్తం, రాంబాబు, రాజు, రమేష్, శివ, సదా లింగం, అజిజ్ తదితరులు పాల్గొన్నారు.






## కాంగ్రెస్ పార్టీపై మాట్లాడే నైతిక హక్కు బిఆర్ఎస్ కు లేదు

### - చొప్పదండి ప్రకాష్

**సూర్య సిరిసిల్ల టౌన్**

కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడే నైతిక హక్కు బిఆర్ఎస్ పార్టీ నాయకులకు లేదని,పదేళ్లుగా అవినీతికి పాల్పడ్డ వాళ్లు కాంగ్రెస్ పార్టీపై మాట్లాడడం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ ఆరోపించారు. సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భారత రాష్ట్ర సమితి జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.చొప్పదండి ప్రకాష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ ముందుకు సాగుతుంటే టిఆర్ఎస్ నాయకులు మాత్రం తప్పుడు మాటలు మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు.పదేళ్లలో జరిగిన అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి ప్రజలకు కల్లబొల్లి మాటలు చెబుతున్నారని అన్నారు.ఎంపీ రమేష్ తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడించాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు.ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ ఆంధ్ర నాయకులతో సత్సంబంధాలు పెంచుకొని కోట్ల రూపాయల టెండర్లను ఆంధ్ర నాయకులకు అప్పగించారని ఆరోపించారు.దీనిపై బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఇప్పటికైనా టిఆర్ఎస్ పార్టీ నాయకులు తప్పుడు కూతలు మానుకోవాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు,గోనె ఎల్లప్ప,కత్తెర దేవదాస్, కల్లూరి చందన,నల్ల శ్రావణ్,గడ్డం కిరణ్,నేరెళ్ల శ్రీకాంత్ గౌడ్,కుడిక్యాల రవి,వేముల రవి,గుండ్లపల్లి గౌతమ్,భీమవరం శ్రీనివాస్,వంతడుపుల రాము, చేన్నమనేని కమలాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్లలో ఘనంగా నాగుల పంచమి వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల పట్టణంలో నాగుల పంచ మి వేడుకలు ఘనంగా జరిగాయి. పలు పుట్టల వద్ద మహిళలు పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. నాగుల చవితిని పురస్కరి ంచుకొని పట్టణంలో మహిళలు పుట్టల వద్దకు తరలివెళ్లి నాగదేవ తకు పాలు పోసి ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు. సిరిసిల్ల పట్టణంలోని శివనగర్ శివాలయం, మల్లేశ్వర దేవాలయ,సాయిబాబా దేవాలయం ఆవరణలలో ఏర్పాటు చేసిన పాముల పుట్టల వద్దకు మహిళలు భారీగా తరలివచ్చి పుట్టలో పాలు పోసి ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు. తెల్లవారుజాము నుండి భక్తులు భారీగా తరలి ప్రత్యేక పూజలు నిర్వహించారు.శివనగర్ శివాలయంలో ప్రత్యేకించి ఏర్పాటుచేసిన పుట్టల వద్దకు భక్తులు భారీగా తరలి వెళ్లారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బార్కెట్లను ఏర్పాటు చేశారు.సిరిసిల్ల పట్టణంలోని సుమారు 50 శాతం మహిళలు శివాలయానికి తరలివచ్చి పుట్టలో పాలు పోసి ప్రత్యేక మొక్కులు చెల్లించుకు న్నారు.నాగుల పంచమి సందర్భంగా సిరిసిల్ల పట్టణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

## వృథా అవుతున్న చెరువు నీరు

### - తూములను పర్యవేక్షించని నీటిపారుదల శాఖ అధికారులు..?

**సూర్యముస్తాబాద్**



మండలంలోని పెద్ద చెరువులోకి ఇటీ వల కురిసిన వర్షానికి నీరు వచ్చాయి. అయితే వచ్చిన నీరు వచ్చినట్లుగానే తూము నుంచి బయటకు వృథాగా పోతున్నాయి.అ సలే బోర్లలో నీరు రాక ఇబ్బందులు పడుతున్న సమయంలో చెరువులోకి నీరు రావడం ఆనందంగా ఉందని,కాని అలా వచ్చిన నీరు వృథా అవుతుంటే బాధగా ఉందని కాంగ్రెస్ పార్టీ మాజీ వార్డ్ మెంబర్ దీటి నరసింహులు వాపోతున్నారు.మండలంలోని చెరువు తూము నుంచి నీరు వృథాగా పోతున్నా,నీటిపారుదల శాఖ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆయకట్టు రైతులు ఆరోపిస్తున్నారు.అధికారుల నిర్లక్ష్యంతో భవిష్యత్తులో నీటి గండం తప్పదని ఆయకట్టు రైతులు ఆరోపిస్తున్నారు.సమృద్ధిగా వర్షాలు కురియడంతో చెరువుకు జలకళ ఉట్టిపడుతున్నది.చెరువు నిండుగా ఉండడంతో ఆయకట్టు రైతులకు నీటి తిప్పలు తప్పాయి. అంతే కాకుండా పరిసర ప్రాంత బావుల్లో భూగర్భ జలాలకు సైతం లోటు లేదు. దాదాపు ఈ చెరువు ద్వారా వందల ఎకరాల ఆయకట్టుకు సాగునీరందుతున్నదని సమాచారం.అధికారులు స్పందించి చెరువు నీరు వృథా పోకుండా కాపాడుకోవాలని ఆయకట్ట రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.తూము నుంచి వృథా అవుతున్న నీరు

## మాదిగ ఆత్మీయ సమ్మేళన సభను వాయిదా

**సూర్య సిరిసిల్ల టౌన్**



ఈనెల 30న సిరిసిల్ల తల పెట్టిన మాదిగ ఆత్మీయ సమ్మేళన సభను వాయిదా వేసినట్లు నిర్వహణ కోర్ కమిటీ సభ్యులు ప్రకటించారు. సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అంబేద్కర్ సంఘాల జిల్లా అధ్యక్షుడు కత్తెర దేవదాస్,అంకని భాను మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్యేలు,మంత్రులుగా నియామకమై న మాదిగ ప్రజా ప్రతినిధులను సన్మానించుకునేం దుకు ఈ నెల 30న సిరిసిల్ల కేంద్రంలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఏర్పాటు చేయగా కొన్ని అనివార్య కారణాల వల్ల వాయిదా వేసినట్లు తెలిపారు. మంత్రి వడ్లూరి లక్ష్మణ్ కుమార్, కవ్వంపల్లి సత్యనారాయణ తదితరులు ఢిల్లీలో సమావేశం కారణంగా నేడు జరిగే ఆత్మీయ సమ్మేళన సభను వాయిదా వేసినట్లు తెలిపారు. తదుపరి తేదీలను ప్రకటిస్తామని అన్నారు. ఇట్టి విషయాన్ని జిల్లా వ్యాప్తంగా ఉన్న మాదిగ మాదిగ ఉపకులాలు గమనించి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వహణ కోర్ కమిటీ సభ్యులు కొట్టేపల్లి సుధాకర్,తాళ్లపల్లి ప్రభాకర్,బొడ్డు నారాయణ, ఆవునూరు ప్రభాకర్,తంగళ్ళపల్లి దేవయ్య,సిరిసిల్ల పరశురాములు, ఎనగ ందుల బిక్షపతి,గడ్డం కిరణ్,వంతడుపుల రాము తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్లో మిగులు సీట్లకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య కొడిమ్యాల**

కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాలలో ఆరో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు మిగులు సీట్లలో విద్యార్థులు చేరుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ బి. లావణ్య తెలిపారు. 6,7, 8, 9, 10 తరగతిలో చేరాలనుకునే విద్యార్థులు తమ సర్టిఫికెట్స్ లతో మోడల్ స్కూల్లో సంప్రదించాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

# విద్యార్థినులకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలి

## - కలెక్టర్ సందీప్ కుమార్ ఝా - అల్మాస్పూర్ కేజీబీవీలో ఆకస్మిక తనిఖీ

**సూర్య, ఎల్లారెడ్డిపేట**


కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో విద్యార్థినులకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని అధికారులను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. మండలంలోని అల్మాస్పూర్ లో నిర్వహిస్తున్న ఎల్లారెడ్డిపేట కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ) లో కలెక్టర్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంట గది, స్టోర్ రూమ్ లో నిలువ ఉంచిన ఆహార పదార్థాల సామాగ్రి, కూరగాయల నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు ఆర్బీఎస్కే టీం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాధారణ వైద్య పరీక్షల శిబిరాన్ని పరిశీలించారు. క్రమం తప్పకుండా



విద్యార్థినులకు వైద్య పరీక్షలు చేస్తున్నామని, బాలికల ఎత్తు బరువు ఏవైనా అనారోగ్య సమస్యలు ఉన్నాయా తెలుసుకొని దాని ప్రకారం వారికి అవసరమైన మందులు వైద్య సహాయం అందిస్తున్నామని డాక్టర్లు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.

అన్ అకాడమీ తరగతుల పై కలెక్టర్ ఆరా..

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో అన్ అకాడమీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఆన్లైన్ శిక్షణ తరగతులు వివరాల గురించి జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. అలాగే విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు వివరాలు, ఆర్వో ప్లాంట్ పని తీరు పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఆఫజలి బేగం, మండల విద్యాధికారి, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.



## సింగిరెడ్డి నారాయణరెడ్డి జయంతివేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**

రాజన్న సిరిసిల్ల జిల్లా రెడ్డి ముద్దుబిడ్డ,జ్ఞానపీఠ పురస్కార గ్రహీత,రాజ్యసభ సభ్యుడు సింగిరెడ్డి నారాయణరెడ్డి జయంతి కార్యక్రమాన్ని రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. సిరిసిల్ల రెడ్డి సంక్షేమ భవనంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో డాక్టర్ సినారె చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సినారె తెలుగు సాహిత్యానికి చేసిన సేవలు ఎనలేనివని,అతనికి జ్ఞానపీఠ పద్మభూషణ్ ,పద్మశ్రీ,నంది పురస్కారాలు వరించాయని అన్నారు.తెలుగు భాష సాహిత్యానికి సాంస్కృతిక అభ్యుదయానికి గొప్ప కవిగా ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మర్చిపోలేనివని సిరిసిల్ల జిల్లా రెడ్డి బిడ్డలుగా చాలా గర్వించదగ్గ విషయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్డి సంఘము కోర్ కమిటీ సభ్యులు న్యాలకొండ రాఘవరెడ్డి,ప్రధాన కార్యదర్శి నల్ల నాగిరెడ్డి, ఉపాధ్యక్షులు ఎగుమామిడి కృష్ణారెడ్డి,గుల్లపల్లి నరసింహారెడ్డి, కోశాధికారి ఏడమల హనుమంత రెడ్డి,ఎగ్జిక్యూటివ్ మెంబర్ కంకణాల శ్రీనివాస్ రెడ్డి, గడ్డం సత్యనారాయణ రెడ్డి,రెడ్డి యూత్ అధ్యక్షులు ఎడ్మల భూపాల్ రెడ్డి,తంగళపల్లి మండల రెడ్డి సంఘం అధ్యక్షులు-వేసి రెడ్డి రామిరెడ్డి,రెడ్డి సంఘం సీనియర్ నాయకులు వెలుముల తిరుపతి రెడ్డి, కుంభాల మల్లారెడ్డి, ఉమా రెడ్డి సత్యనారాయణ రెడ్డి,సింగిరెడ్డి రవీందర్ రెడ్డి, మిట్టపల్లి జవహర్ హార్ రెడ్డి,రాగి పెల్లి కిష్టారెడ్డి పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయంలో శ్రీ రుద్ర సహిత నవ చండీ హెూమం

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో తలపెట్టిన ముక్కోటి కుంకుమ పూజలు దిగ్విజయవంతంగా పూర్తయ్యాయి. వారం రోజులుగా మహిళలు భారీగా తరలివచ్చి ఇట్టి కుంకుమ పూజలో పాల్గొన్నారు.సిరిసిల్ల శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలోని శ్రీ వారాహి రాజేష్ శ్యామల సహిత త్రిపుర దేవి అష్టలక్ష్మి సహిత నారాయణస్వామి నాలుగో వార్షికోత్సవం సందర్భంగా ముక్కోటి కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు.ఈనెల 20వ తేదీన ప్రారంభమైన కుంకుమ పూజలు నేటికీ ముక్కోటి కుంకుమ పూజలు పూర్తయ్యాయి. ప్రతినిత్యం వందల సంఖ్యలో సుహాసినిల్లు తరలివచ్చి పూజలో పాల్గొన్నారు.మంగళవారం చివరి రోజు కావడంతో శ్రీ రుద్ర సహిత చండీ పారాయణము,శ్రీ రుద్ర సహిత నవ చండీ హెూమం ఉన్నికృష్ణన్ చేతుల మీదుగా నిర్వహించారు. భక్తులు భారీగా తరలిరాగా వారందరికీ అన్నప్రసాద వితరణ చేపట్టారు.



## కల్యాణ లక్ష్మీ షాధి ముభారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం మండలంలోని అమ్మక్కపేట, డబ్బా,వర్షకొండ, కోమటి కొండాపూర్, ఎర్దడి,కొజన్ కొత్తూర్, ములరాంపూర్, బర్తిపూర్, వేములకుర్తి, యమపూర్, తిమ్మాపూర్, గోధుర్,ఇబ్రహీంపట్నం గ్రామాలకు కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ వెళ్లి రూ 4,204,872 విలువగల 42 కళ్యాణ లక్ష్మీ షాధి ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కెసిఆర్ ఆడబిడ్డకు పెళ్లి చేస్తే తల్లిదండ్రులకు కష్టం కాకుండా ప్రారంభించిన కల్యాణ లక్ష్మి చెక్కులను అందించారు. వర్షం కారణంగా లబ్ధిదారులకు కష్టం కాకూడదని లబ్ధిదారుల ప్రతి గ్రామానికి వెళ్లి కల్యాణ లక్ష్మీ చెక్కులను అందించారు. కెసిఆర్ ఒక మేనమామ లాగా కళ్యాణ లక్ష్మి పథకాన్ని ప్రారంభించి ఇప్పటికీ అదే లక్ష రూపాయలు అందజేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇస్తానన్న తులం బంగారం ఇవ్వట్లేదని పేర్కొన్నారు.గ్రామాలకు వెళ్ళినప్పుడు రైతులు వచ్చి 10 సంవత్సరలలో రాని కష్టం ఈ 20 నెలలో వచ్చిందని ఆఖరికి యూరియా కూడా సరిగ్గా కాంగ్రెస్ ప్రభుత్వం అందజేయలేకపోతున్నారని తెలిపారు.పాసుబుక్ కు ఒక బస్తా యూరియా ఇస్తున్నారని యూరియా కొనాలంటే ముందు జింక్ కొనాలని కండిషన్ లు పెడుతున్నారన్నారు. సబ్సిడీ ఇచ్చి రైతులను ఆదుకోకుండా కష్టపేడుతున్నారని గడిచిన పది సంవత్సర కాలంలో కేసీఆర్ ప్రభుత్వంలో ఏ ఒక్క రైతు కూడా యూరియా కోసం క్యూ లైన్ లో వేచి ఉండలేదని తెలిపారు. ఒక యూరియా బస్తా కోసం పొద్దున నుండి సాయంత్రం వరకు వేచి చూస్తే అక్కడ పొలంలో ఎవరు పని చేయాలని ఇక్కడ సమయం వృధా చేసుకోని అక్కడ డబ్బులు చెల్లించి పొలంలో వేరే వాళ్లతో పని చేయించాల్సిన కాలం వచ్చిందని అన్నారు. పెన్షన్ ఇవ్వట్లేదని తులం బంగారం ఎక్కడని మహిళలు ప్రశ్నిస్తున్నారని దానికి ప్రభుత్వం సమాధానం తెలపాలని అన్నారు.



## ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి కరీంనగర్ విద్యుత్ కార్యాలయాల పరిశీలన

**సూర్య కరీంనగర్**

ఎన్పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి మంగళవారం కరీంనగర్ సర్కిల్‌లోని మానకొండూరు, అల్గునూరు, చెంజర్ల సెక్షన్ల విద్యుత్ కార్యాలయాలను సందర్శించారు.అనంతరం విద్యుత్ సిబ్బందితో సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జీరో ప్రమాదాల లక్ష్యంతో పనిచేయాలని సూచించారు. ఎల్సీ యాప్ ద్వారా లైన్ క్లియరెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని, ఎర్త్ రాడ్లు, హెల్మెట్లు, గ్లౌజులు వంటి భద్రతా పరికరాలు తప్పక వాడాలన్నారు.భద్రతకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా సెక్షన్లు పనిచేయాలన్నారు. సమస్యలుంటే వెంటనే పరిష్కరించేందుకు సంస్థ సిద్ధంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో SE మేక రమేష్ బాబు, డీఈ తిరుపతి, ADE గాజుల శ్రీనివాస్, AEలు సత్యనారాయణ, వీరాచారి, లక్ష్మీ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల కోసం నేరుగా సంప్రదించండి

### - సిబ్బంది లంచం అడిగితే చర్యలు తీసుకుంటాం

**సూర్య గంగాధర**



ప్రజలు తమ సమస్యలను నేరుగా తనను సంప్రదించి పరిష్కరించుకోవాలని గంగాధర మండల తహసిల్దార్ అనుపమ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయం పై ఫిర్యాదులు అందడంపై మీడియా తో మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగిగా తాను అందరికీ అందుబాటులో ఉంటున్నానని అన్నారు. భూభారతకి సంబంధించి సమస్యలు ఉంటే పై అధికారుల సూచనల మేరకు వెంటనే పరిష్కరి స్తున్నామని అన్నారు. వ్యక్తి కి సంబంధించిన భూములను పరిష్కరిం చుకోవాలంటే సరైన ఆధారాలు, డాక్యుమెంట్ లు ఉంటే పరిష్కరిసా మన్నారు. కింది స్థాయి ఉద్యోగులు ఎలాంటి ప్రలోభాలకు పాల్పడిన తగిన చర్యలు తప్పకుండా తీసుకుంటామని అన్నారు. అన్ని భూ సంబంధిత సమస్యలకు తగిన డాక్యుమెంట్ లు వివరణలు ఉండాలని అన్నారు.

## వన మహెూత్సవం లక్ష్యం పూర్తి చేయాలి

### - అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే

**సూర్య కరీంనగర్**



జిల్లాలో వనమహెూత్సవం కార్యక్రమం నిర్దిష్ట లక్ష్యాన్ని పూర్తిచేయాలని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వివిధ అంశాలపై జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా శాఖల వారీగా వన మహెూత్సవం లక్ష్యాన్ని, నాటిన మొక్కల సంఖ్యను సమీక్షించారు. ప్రతి శాఖకు ఇచ్చిన టార్గెట్ పూర్తి చేయాలని, నాటిన మొక్కలకు జియో టాకింగ్ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ నర్సరీలో మొక్కలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.అన్ని ప్రభుత్వ గురుకుల సంక్షేమ పాఠశాలలు, కళాశాలల్లో కామన్ డైట్ మెనూ అమలు చేసేందుకు కావలసిన వివిధ సరుకులకు సంబంధించి ఈ ఏడాది టెండర్ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. సరుకుల పరిమాణాన్ని వివిధ సంక్షేమ శాఖల అధికారులు జిల్లా స్థాయి కొనుగోలు కమిటీకి సమర్పించాలని ఆదేశించారు.జిల్లాలోని భవిత, కేజీబీవీలలో భవనాల మరమ్మతులు, మౌలిక సదుపాయాల పనులను గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే గ్రౌండింగ్ అయిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి చైతన్య జైనీ, డి ఆర్ డి ఓ అనిల్ ప్రకాష్, ఎస్సీ సంక్షేమ శాఖ డిడి నాగలేశ్వర్, బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## ఉద్యోగ విరమణ పొందిన ప్రధానోపాధ్యాయునికి సన్మానం

**సూర్య - పెద్దపల్లి రూరల్**

ఉద్యోగ విరమణ పొందిన ప్రధానోపాధ్యాయునికి పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. పెద్దపల్లి మండలం హనుమంతుని పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయుడుగా గతం 15 సంవత్సరాల నుంచి అనేక సేవలందించి ఎంతోమంది విద్యార్థులను విద్యార్థి బుద్ధులు నేర్పిన గురువు రాజు రెడ్డి పదవీ విరమణ పొందారు . ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టలో పాలు పోసి నాగ దేవతకు పూజలు

**సూర్య, చొప్పదండి**



నాగుల పంచమి పురస్కరించుకొని మంగళవారం చొప్పదండి మండల ప్రధాన ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.పట్టణంలోని దుర్గమ్మ గుడి వద్ద ఉన్న సంతాన నాగదేవతకు భక్తులు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం పుట్టలో పాలు పోశారు.అలాగే శివకేశవ ఆలయం, జ్ఞాన సరస్వతి, సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద మహిళలు,భక్తులు పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. దుర్గమ్మ సమ్మక్క సారలమ్మ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు.

# సమిష్టి కృషితో జిల్లాను అభివృద్ధిలో అగ్రభాగాన నిలుపుదాం

**- అధికారులతో సమీక్షలో జిల్లా ఇంచార్జి మంత్రి అనసూయ సీతక్క**
**- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, వన మహోత్సవం**
**- పాల్గొన్న ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

అందరూ కలిసికట్టుగా పనిచేస్తూ, సమిష్టి కృషితో నిజామాబాద్ జిల్లాను అభివృద్ధిలో అగ్రభాగాన నిలుపుదామని నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి,, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమం, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క పిలుపునిచ్చారు.
మంగళవారం నిజామాబాద్ జిల్లా అధికారులతో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ, పోచారం శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ఇంచార్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్క కీలక అంశాలపై సుదీర్ఘ సమీక్ష జరిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, వన మహోత్సవం, భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, ఎరువులు, మహిళా స్వయం సహాయక సంఘాల ఆర్థిక పరిపుష్టికి చేపడుతున్న కార్యక్రమాలు, గృహజ్యోతి, మిషన్ భగీరథ, పంచాయతీరాజ్ పనితీరు తదితర అంశాలతో పాటు తాగునీరు, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంపై మంత్రి సమీక్ష నిర్వహించారు. శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి, డాక్టర్ భూపతి రెడ్డి, ధన్పాల్ సూర్యనారాయణ, రాకేష్ రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ట్రైనీ కలెక్టర్ కరోలినా చింగ్తియాన్ మావీ, అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా అంశాల వారీగా వివరాలను కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి ఇంచార్జి మంత్రి దృష్టికి తెచ్చారు. భారీ వర్షాల నేపథ్యంలో ముందస్తుగానే అప్రమత్తతతో కూడిన అన్ని చర్యలు తీసుకున్నామని, కలెక్టరేట్ లో, ఇతర శాఖల కార్యాలయాలలో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేశామని, ఎస్.డీ.ఆర్.ఎఫ్ బృందాలు కూడా అందుబాటులో ఉన్నాయని, పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని అన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని, వ్యాధులు ప్రబలిన సందర్భాల్లో తక్షణమే స్పందించేలా రాపిడ్ యాక్షన్ టీంలను ఏర్పాటు చేశామని తెలిపారు. ామాన శిబిరాలు నిర్వహించాలని ఆదేశించారు. తాగునీరు కలుషితం కాకుండా, పైప్ లైన్ లీకేజీలు లేకుండా అనునిత్యం పర్యవేక్షణ జరపాలని అన్నారు. ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో పాము కాటు మందు, ఇతర అన్ని రకాల ఔషధాలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో తప్పనిసరిగా పర్యటించాలని, అప్పుడే వారి దృష్టికి సమస్యలు వస్తాయని, తద్వారా వాటిని పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. మహిళల సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, వడ్డీ లేని రుణాలు, ప్రమాద బీమా, లోన్ బీమా తదితర ప్రయోజనాల గురించి విస్తృత ప్రచారం నిర్వహిస్తూ మహిళలందరూ స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా చేరేలా ప్రోత్సహించాలని హితవు పలికారు. కాగా, సీఎంఆర్ ధాన్యం



అందించకుండా అవకతవకలకు పాల్పడిన రైస్ మిల్లర్లపై రెవెన్యూ రికవరీ యాక్టుతో పాటు నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. డిఫాల్ట్ మిల్లులపై ఇప్పటివరకు తీసుకున్న చర్యల గురించి సమగ్ర వివరాలతో నివేదిక అందించాలని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు పలు అంశాలను ప్రస్తావించగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఇంచార్జి మంత్రి అనసూయ సీతక్క సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీక్షా సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి, రాష్ట్ర రైతు, వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు సుదం లక్ష్మి, అన్ని శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

**- ఇంచార్జి మంత్రికి ఘన స్వాగతం**

నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క మంగళవారం నిజామాబాద్ జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించేందుకు ఐ.డీ.ఓ.సీకి చేరుకున్న సందర్భంగా మంత్రికి కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, ఇతర జిల్లా అధికారులు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. సమీక్ష అనంతరం టీఎన్జీఓ, టీజీఓ, ఇతర సంఘాల ప్రతినిధులు, మీడియా ప్రతినిధులు ఇంచార్జి మంత్రిని కలిసి వినతి పత్రాలు అందజేశారు.




# నేడు హరిహర వీరమల్లు సినిమా ప్రదర్శన

**- బీజేపీ పట్టణ కార్యదర్శి బచ్చు వంశి కృష్ణ**

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణంలో జులై 30 బుధవారం రోజున శివరామకృష్ణ సినీ టాకీస్ లో బీజేపీ ఆధ్వర్యంలో ఉచితంగా ప్రదర్శించనున్న హరి హర వీర మల్లు సినిమా టికెట్లను నిర్వాహకుడు, బీజేపీ పట్టణ కార్యదర్శి బచ్చు వంశి కృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం పలువురికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలా ంటి సినిమాలు దేశ చరిత్ర కారుల, హిందూ సనాతన ధర్మాన్ని చాటి చెబు తాయన్నారు. హరిహర వీర మల్లు సినిమాను ఆదర్శంగా తీసుకొని దేశం కోసం పాటు పడాలని, భావి తరాలకు, ప్రపంచ దేశాలకు చరిత్ర కారుల దేశ భక్తిని చాటి చెప్పాలన్నారు. ప్రతీ ఒక్కరూ సినిమా వీక్షించాలని కోరా రు. నాలుగు ప్రదర్శనలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రేగుల శ్రీకాంత్, మారం ప్రవీణ్ కుమార్, లక్ష్మి రాజం తదితరులు ఉన్నారు.

# పోలీస్ స్టేషన్ ముందు కూలిన చెట్టు

**- తప్పిన పెను ప్రమాదం**

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ముందు ఉన్న ఓ పెద్ద చెట్టు మంగళవారం ఆక స్మాత్తుగా కూలిపోయింది. సంఘటన జరిగిన సమ యంలో ఆ ప్రాంతంలో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది.విషయం తెలుసుకున్న ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి వెంటనే స్పందించి సంబంధిత సిబ్బందితో చెట్టును తొలగింపజేశారు. ఈ ఘటన స్థానికుల్లో ఆందోళన కలిగించింది.

# ప్రభుత్వ ఆసుపత్రిలో బాలింత మృతి

**- వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ కుటుంబ సభ్యుల ఆందోళన**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**





పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ మాతా శిశు ఆసుపత్రిలో ఆడబిడ్డకు జన్మనిచ్చిన ఓ బాలింత మృతి చెందడం తీవ్ర కలకలం రేపింది. ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యమే ఈ మృతికి కారణమని ఆరోపిస్తూ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి మృతురాలి బంధువులు ఆసుపత్రి ఎదుట ధర్నాకు దిగారు. వివరాలలోకి వెళితే పెద్దపల్లి పట్టణం, తెనుగు వాడకు చెందిన ఢిల్లీ హరీష్ సతీమణి ఢిల్లీ ఉమాదేవి (28) ఈ నెల 22న పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చగా 23న ఆడబిడ్డకు జన్మనిచ్చింది.మంగళవారం ఉదయం ఉమాదేవికి దురద రావడంతో వైద్యులు ఒక ఇంజెక్షన్ ఇచ్చారని, ఈ ఇంజెక్షన్ వికటించడంతోనే ఆమె శరీరం మొత్తం వాపులతో నిండిపోయి స్పృహ కోల్పోయిందని మృతురాలి భర్త హరీష్ ఆరోపించారు. దీనిపై వైద్యులను వివరణ కోరగా, కొన్ని రకాల కూరగాయలు, మాంసాహారం తినడం వల్ల ఇన్ఫెక్షన్ అయిందని సమాధానం చెప్పినట్లు వాపోయారు. ఆసుపత్రిలోనే ఉమాదేవి మరణించినప్పటికీ, చనిపోయిన ఉమాదేవిని కరీంనగర్కు తరలించడం వెనుక కుట్ర ఉందని మృతురాలి కుటుంబ సభ్యులు ఆరోపించారు.ఘటనపై మృతురాలి కుటుంబ సభ్యులు, బంధువులు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళనకు దిగారు.తమకు జరిగిన నష్టం మరెవరికీ జరగకుండా చూడాలని మృతురాలి భర్త హరీష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై పెద్దపల్లి జిల్లా కలెక్టర్ స్పందించి న్యాయం చేయాలని మృతురాలి భర్త, కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు. తన భార్య మృతికి కారకులైన డాక్టర్ మోహన్, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ సౌరయ్య లను తక్షణమే సస్పెండ్ చేయాలని,వైద్యుల నిర్లక్ష్యంపై సరైన విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని మృతురాలి బంధువులు,అంబులెన్స్లో ఉన్న మృతదేహంతో జామా మసీద్ చౌరస్తా వద్ద బైటాయించి ధర్నా చేపట్టారు.మృతురాలి భర్త హరీష్ ఫిర్యాదు మేరకు ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# సేవా కార్యక్రమాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం అభినందనీయం

**- జిల్లా విద్యాశాఖాధికారి పార్శి అశోక్**


**సూర్య ఇందూర్**




ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖాధికారి పార్శి అశోక్, ట్రస్మా కార్యవర్గం కలిసి ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా విద్యార్థులకు సేవా కార్యక్రమాలపై అవగాహన సోషల్ సర్వీస్ ఫీల్డ్ వర్క్ ప్రాజెక్టు కి సంబంధి ంచిన పోస్టర్లను ఆవిష్కరించారు అనంతరం జిల్లా విద్యాశాఖాధికారి పార్శి అశోక్ మాట్లాడతు ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ చేసే కార్యక్ర మాలు అందరికి స్ఫూర్తివంతమైనవని అన్నారు అలాగే విద్యార్థులకు చిన్నప్ప టినుండే సేవా మార్గం వైపుగా నడిపించే దిశగా పాఠశాలల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు కల్పించటం గోప్ప విషయం అన్నారు ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు చైతన్యవంతులౌతరన్నా రు అనంతరం ట్రస్మా కార్యవర్గం జయసింహ గౌడ్ మాట్లాడుతూ తమ వంతు సహకారం ప్రోత్సాహం ఉంటుందని తెలిపారు అలాగే ట్రస్మా జిల్లా అధ్యక్షుడు నిత్యాన ందం మాట్లాడుతూ విద్యార్థులకు ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించటం ద్వారా మంచి ఆలోచన సన్మార్గం వైపుగా సామా జిక బాధ్యతతో విద్యార్థులు సమాజంలో మంచి పౌరులుగా ఎదుగుతా రన్నారు ఈ కార్యక్రమంలో ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మద్దుకూరి సాయిబాబు ఈ.సి మెంబెర్స్ మద్ది గంగాధర్, ఐలేని సంతోష్ మరియు ట్రస్మా కార్యవర్గం నర్సింగరావు, అరుణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల ఇండ్ల స్థలాలపై సీతక్క,షబ్బీర్ అలీ భరోసాబీ

**.సూర్య ఇందూర్**



నిజామాబాద్ నగర జర్న లిస్టులకు నగ రంలో అందు బాటు లో ఉన్న రెండు ప్రభుత్వ స్థలాలను ఇచ్చి తీరుతామని జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క ,ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ భరోసా ఇచ్చారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి కి వారు ఆదేశాలు జారీ చేశారు. నగరం లోని గంగా స్తాన్ లోని ప్రభుత్వ భూమి రూరల్ నియోజకవర్గంలో ఉన్నం దున ఎమ్మెల్యే భూపతిరెడ్డి తో మాట్లాడి జర్నలిస్టులకు కేటాయిస్తామని సీతక్క,షబ్బీర్ అలీ మాటిచ్చారు.. నగరంలో ప్రత్యామ్నాయంగా ఎక్కడా ప్రభుత్వ భూమి అందుబాటులో లేని కారణంగా గంగా స్థాన్ లోని ప్రభుత్వ భూమిని జర్నలిస్టులకు ఇచ్చేందుకు ప్రక్రియ ప్రారంభించాలని సీతక్క,షబ్బీర్ అలీ కలెక్టర్ కు సూచించారు. ఉర్దూ జర్నలిస్టుల కోసం అర్సపల్లి శివారు లోని నిజాంసాగర్ డిఫంక్ట్ సబ్ కెనాల్ భూమిని కేటాయించాలని వారు కలెక్టర్ ను ఆదేశించారు.గతంలో ఈ డిఫంక్ట్ సబ్ కెనాల్ భూమిను కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన విష యాన్ని షబ్బీర్ అలీ గుర్తు చేశారు. మిగిలిన స్థలాన్ని ఉర్దూ జర్నలిస్టులకు ఇచ్చేందుకు వీలుగా ప్రక్రియ మొదలు పెట్టాలని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డికి స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు సీతక్క,షబ్బీర్ అలీ. ఈ సందర్భంగా జర్నలిస్టు నాయకులు జమాల్పూర్ గణేష్, పాకాల నర్సింలు,పంచరెడ్డి శ్రీకాంత్,వాగ్మరే శుభాష్, ప్రమోద్ గౌడ్,కత్తుల రాజేష్, ఇంజమూరి మధు,మండే మోహన్,భూపతి, పప్పా ఖాన్,గౌస్ ,నాయీమ్ ఖమర్,ఆనంద్ పాల్, మాజిద్, అసద్, అఫ్జల్, ఖలీద్ తదితరులు సీతక్క,షబ్బీర్ ఆలీకి వినతి పత్రం అందజేశారు.